

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 84, పేజీలు : 10+6 వెల : 6.50


మణిపూర్‌లో ముదురుతున్న సంక్షోభం

రాయల తెలంగాణ మళ్లీ తెరపైకి

## 'యంత్రసేవ' పరిధిలో కిసాన్ డ్రోన్లు



మే 20లోగా రైతులకు వ్యవసాయ పరికరాలు

తిరుపతి, మార్టేరు, కడప, విజయనగరంలో డ్రోన్ల శిక్షణ కేంద్రాలు

సహకార, మార్కెటింగ్, పౌరసరఫరాలపై సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతులకు వ్య వసాయ అవసరాల కోసం యంత్రసేవా పథకం పరిధిలో కిసాన్‌డ్రోన్లు అందిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలి పారు. ఇందులో భాగంగా ఈ యేడాది జూలైనాటికి 500ల డ్రోనులు, డిసెంబరు నాటికి 1500ల డ్రోనులు అందిస్తామన్నారు. వ్యవసాయ, సహకార,మార్కెటింగ్.పౌరసరఫరాలశాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షించారు.3952 రైతు భరోసా కేంద్రాల పరిధిలో కమ్యూనిటిహైరింగ్ సెం టర్లు(సీహెచ్‌సీ)కు,194 క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలకు మే 20లోగా వైఎస్సార్ యంత్రాసేవ పథకం పరిధిలోనే వ్యవసాయ ఉపక రణాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే 6500ల ఆర్బీకెల పరిధిలోని సీహెచ్‌సీలకు వ్యవసాయ ఉపకరణాలు అందిం చామ న్నారు.రైతులకు కిసాన్ డ్రోనుల వినియోగంపై తిరుపతి, కడప, మార్టేరు, విజయనగరంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రబీలో ఇ-క్రాప్ బుకింగ్ 48.02 లక్షల ఎకరాల్లో బుకింగ్ అయి నట్లు అధికారుల నివేదిక వెల్లడిస్తుందన్నారు.97.5శాతం ఇ-క్రాపింగ్ చేసుకున్న రైతులకు డిజిటల్,మాన్యులు రశీదులు అందా య న్నారు.ఖరీఫ్ సీజను ప్రారంభానికి ముందే మే నెల్లో రైతు భరోసా ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధం కావాలన్నారు.ఇందుకు సం బంధించి అర్హులైన రైతుల జాబితాను మే 10 నాటికి గ్రామ సచివా లయాల్లో ప్రదర్శించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 467 వీఏఏ,1644 వీహెచ్‌ఏ 23 వీఎస్‌ఏ, 64వీఎఫ్‌ఏ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ తెలిపారు.వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ఖరీఫ్ సీజనులో రైతుల దగ్గర నుంచి సేకరించిన ధాన్యానికి చెల్లించాల్సిన రూ.7233 కోట్లుగాను 7200కోట్లు చెల్లిం చినట్లు సీఎం జగన్ వెల్లడించారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృ తంగా సిద్ధంకావాలన్నారు. గోదాములకు,శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆమేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధంచేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మ కమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,

≫2

# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు రద్దు





## సుప్రీం కోర్టులో అవినాష్‌కు షాక్

అరెస్టును నిలువరించాలని సిబిఐని ఆదేశించలేమన్న సుప్రీం

వివేకా హత్యకేసు విచారణ గడువు జూన్ 30 దాకా పొడిగింపు

ముందస్తు బెయిలు వెనక్కి తీసుకోవాలని ఆదేశం

బెయిలుపై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తనను సిబిఐ అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టు నుంచి ఊరట పొందేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అరెస్టు చేయకుండా తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో పాటు బెయిలు విషయంలో కూడా అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో పాటు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ గడువును ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే జూన్ నెల 30వ తేదీ వరకు సుప్రీం ధర్మాసనం పొడిగించింది.
మరోవైపు ఈ కేసులో వివేకానంద రెడ్డి హత్య జరిగిన సమయంలో కడప ఎస్‌పిగా వున్న రాహుల్ దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండుగంటలపాటు ప్రశ్నించి నాటిఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. మరో వైపు అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సోమవారం నాడు సుప్రీం కోర్టు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో

≫2

## సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట

స్టే ఇచ్చిన పట్నా హైకోర్టు

2లో



## 'టిటిడి దేవస్థానమ్స్' యాప్‌తో భక్తుల చేతిలో సమస్త సమాచారం





జేసీ ప్రభాకర్‌రెడ్డి ఎత్తుకెళుతున్న పోలీసులు

## జెసి ప్రభాకర్‌రెడ్డి గృహ నిర్బంధం

**తాడిపత్రి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** ఒకప్పుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డాగా ఉన్న తాడిపత్రిలో..అదీ ఆయన స్వగృహం వద్దే సోమవారం తీవ్ర పరాభవం ఎదురైంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇటీవల అక్రమ ఇసుక, మట్టి తరలింపు వాహనాల విషయంలో చేసిన హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు తీసుకున్న చర్యలు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పెద్దపప్పూరు సమీపంలోని పెన్నానదిలో అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోవాలని హైకోర్టు ఉత్తర్వులున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, దీంతో తామే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని జేసీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంలేపాయి. సోమవారం ఆయన పెద్దపప్పూరు ఎస్సైకి ఫోన్‌చేసి అక్కడికి వస్తున్నట్లు చెప్పడంతో తాము అప్రమత్తమవ్వాల్సి వచ్చిందని డీఎస్పీ మీడియాతో చెప్పారు. జేసీ తన ఇంటి సమీపంలో మీడియాతో మాట్లాడుతుండగా డీఎస్పీ చైతన్య సిబ్బందితో వచ్చి జేసీని

≫13

# రగులుతున్న రాయలసీమ!

సీమ అభివృద్ధిపై నాయకుల భిన్నస్వరాలు

అభివృద్ధికై త్వరలో చలో ఢిల్లీ: బైరెడ్డి

రాయల తెలంగాణకు మద్దతుగా కార్యాచరణ: జెసి

గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం: గంగుల

భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు: శైలజానాథ్

రాయలసీమ స్టీరింగ్ కమిటీ కర్తవ్య దీక్ష సక్సెస్



కర్నూలులో సోమవారం రాయలసీమ కర్తవ్య దీక్షలో పాల్గొనే నేతలు

**కర్నూలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రాయలసీమ అభివృద్ధి కోసం చావో..రేవో తేల్చుకునే సమయం ఆసన్నమైందని రాయలసీమ ప్రాంతనాయకులు ప్రకటించారు. రాయలసీమ అభివృద్ధి కోసం డూ ఆర్ డై అనే విధంగా ముందుకు కదలాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అయితే సీమ అభివృద్ధి విషయంలో నాయకులు భిన్న స్వరాలు విన్పించడం గమనార్హం. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై రాయలసీమ స్టీరింగ్‌కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో కర్తవ్యం దీక్షను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులతో పాటు తెలంగాణకు చెందిన గద్దర్, మందకృష్ణ మాదిగ తదితరులు కర్తవదీక్ష కార్యక్రమంలో పాల్గొని సీమ అభివృద్ధికి చేయి కలుపుతామని హామీ ఇచ్చారు. రాయలసీమ నలుమూలల నుంచి హాజరైన భారీ జనసందోహంతో సభా ప్రాంగణం కిటకిటలాడింది. నాయకులు జెసి దివాకర్ రెడ్డి, శైలజనాథ్, గంగుల ప్రతాపరెడ్డి, గద్దర్, మందకృష్ణ మాదిగ తదితరులు ప్రసంగించారు, ఇందులో స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి సీమ అభివృద్ధి కోసం త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామన్నారు. అయితే మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి రాయల తెలంగాణకు మద్దతుగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మరోనేత గంగుల ప్రతాపరెడ్డి గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కావాలంటూ నినదించారు. కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు ఇచ్చి సీమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వారి వారి కోణంలో రాయలసీమ అభివృద్ధికి కావలసిన కార్యాచరణను వివరించారు.
స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ చాలా కాలంగా వెనుకబాటు తనంతో అల్లాడిపోతుందన్నారు ఎంతమంది నాయకులు వచ్చిన సీమకు న్యాయం జరగలేదన్నారు. సీమ అభివృద్ధిపై ప్రధాని మోడీకి ఎన్నో లేఖలు రాశాను అన్నారు. ఎలాంటి స్పందనలేదని పేర్కొన్నారు. కర్ణాటక తరహాలో రాయలసీమను అభివృద్ధిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో నిర్మించనున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు చాలా అన్యాయం జరుగుతుందని ఆయనఅన్నారు. అదేక్రమంలో

≫2

ఎపి, ఒడిశా ఆర్టీసీ మధ్య

## సహకార ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ఆర్టీసీల మధ్య మొదటి అనుబంధ పరస్పర అంగీకార ఒప్పందం కుదిరింది.గతంలో ఆ రెండు రాష్ట్రాల రవాణా సంస్థల నడుమ ఉన్న అవగాహనకు అనుగుణంగా ఈ పరస్పర రవాణా అంగీకారానికి వచ్చాయి.ఈ మేరకు ఏపీలో 24,383కిలోమీటర్లు మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఒడిశాకు, ఆ రాష్ట్రంలో 25,644 మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఆంధ్రప్రదేశ్‌కు వీలు కలుగుతుంది. పరస్పర ఖరారైన రూట్లలోనే ఇరు రాష్ట్రాల వాహనాలుతిరుగునున్నాయి.బస్సులు వారీగా రూట్ పర్మిట్లు జారీ చేసుకోవాలని ఇరు పక్షాల అధికారులు నిర్ణయించారు. రెండురాష్ట్రాల్లో తిరిగే బస్సులకు తెలుగు- ఒడియా-ఆంగ్లంలో బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.ప్రభుత్వం ఆధ్వర్యంలోని బస్సులకు తాత్కాలిక స్టేజ్ క్యారియర్ అనుమతి కల్పించారు.ఒప్పందం ప్రకారం ఒడిశాలో 20 రూట్లులో ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులు నడపుతుంది. ఏపీలోని 24 రూట్లలో ఒడిశా ఆర్టీసీ బస్సులు ఇకపై తిరుగనున్నాయి.

## స్వల్పంగా తగ్గిన వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత్‌లోకరోనా కొత్త కేసులు గడచిన రెండురోజులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. గత 24 గంటల్లో 7178మందికి వైరస్ నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. 69రోజుల తర్వాత తొలిసారిగా గణనీయమైన సంఖ్యలో కరోనా కేసులు తగ్గాయి. మరణాలు కూడా 16 సంభవించాయని కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. క్రియాశీలకేసులు 65,683కు చేరుకున్నాయి. దేశంలో ఇపుడు మొత్తం కేసులు 4.48 కోట్లకుపైబడితే మరణాలు కూడా 5,3,345కి చేరాయి. కరోనా రికవరీలు 4,43,01,865కి పెరిగాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.67శాతంగా ఉంటే మరణాలు 1.18 శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటి విటీ రేటు 9.16 శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 5.41శాతంగా

≫2

# వడివడిగా 'సాగు' ప్రాజెక్టులు

రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష



సోమవారం విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి అంబటి

**విజయనగరం, ఏప్రిల్24 ప్రభాత వార్త:** జలయజ్ఞంలో భాగంగా జిల్లాలో చేపట్టిన తోటపల్లి, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని, రాష్ట్ర నీటి పారుదలశాఖామంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం కలెక్టరేట్‌లో మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి మంత్రి రాంబాబు సమీక్షించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జలవనరులశాఖ ఎస్ఈ ఎస్.సుగుణాకరరావు ముందుగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తారకరామ తీర్థసాగర్, తోటపల్లి ప్రాజెక్టులు జిల్లా పురోభివృద్ధికి ఎంతో కీలకమని చెప్పారు. తారకరామ ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాలకు సాగునీరుతో పాటు, విజయనగరం పట్టణానికి 0.48 టిఎంసిల త్రాగునీరు కూడా అందుతుందన్నారు. అలాగే ఈ ప్రాజెక్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రోజుకు 500 ఎంఎల్‌డిల నీటిని సరఫరా చేయనున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి సుమారు రూ.330 కోట్లు అవసరమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా పడకేశాయన్నారు. అప్పట్లో కొంతమంది టిడిపి పెద్దలు ఈప్రాజెక్టును అడ్డుకోడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు. అలాగే తోటపల్లి ప్రాజెక్టు పూర్తి అయితే విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలో వేలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని చెప్పారు. లక్షా, 31వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టు వల్ల మూడు జిల్లాల్లో ప్రస్తుతం 83,000 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని చెప్పారు. సుమారు రూ.267 కోట్లతో పెండింగ్ పనులను పూర్తి చేస్తే, మిగిలిన 48 వేలఎకరాలకు, ముఖ్యంగా శివారు భూ ములకు కూడా సాగునీరు అందుతుందని వివరించారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూఈ ప్రాజెక్టులు పూర్తి అయితే కలిగే ప్రయోజనాలను వివరించారు. తోటపల్లి ప్రాజెక్టు రాష్ట్రంలోనే అతితక్కువఖర్చుతో, అత్యంత గరిష్ట ప్రయోజనాన్ని చేకూర్చే ప్రాజెక్టుగా పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పనుల ద్వారా, సాగునీటి కాలువ పనులను పెద్ద ఎత్తున

≫2

## భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల విచారణపూర్తి

చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారులు అరెస్టు చేసిన కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిల ఆరురోజుల కస్టడీ సోమవారంతో ముగిసింది. వీరిద్దరిని తెలంగాణ హైకోర్టు అనుమతితో సిబిఐ అధికారులు గడచిన ఆరు రోజులుగా నిత్యం చంచల్‌గూడ జైలు నుంచి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి ఆరు గంటల పాటు విచారిస్తూ వచ్చారు. చివరి రోజైన సోమవారంనాడు ఉదయం పది గంటల సమయంలో చంచల్‌గూడ జైలుకు వెళ్లిన సిబిఐ అధికారులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సిబిఐ కార్యాలయానికి తరలించారు. మధ్యాహ్నాం మూడు గంటల వరకు విచారించి ఆ తరువాత ఇద్దరిని నాంపల్లిలోని సిబి ఐ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు ఇద్దరికి రిమాండు విధించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇందులో భాస్కర్ రెడ్డికి ఈ నెల 29వ తేదీ వరకు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఈ నెల 26వ తేదీ వరకు కోర్టు రిమాండు విధించింది. కాగా ఆరు రోజుల విచారణలో వీరి నుంచి సిబిఐ అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ఇందులో ముఖ్యంగా వివేకానం ద రెడ్డి హత్య సమయంలో వున్న వారు ఎవరు?హత్యకు వాడిన ఆయుధం ఎక్కడ వుంది?హత్యకు 40కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ డబ్బులు ఎవరు సమకూర్చారు? హత్యకు ముందు, ఆ తరువాత నిందితులంతా బస చేసింది ఎక్కడ?అనే వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. కాగా బాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ విచారణ సమయంలోనే కడప ఎంపి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు మూడు రోజుల పాటు విచారించి కీలక వివరాలు సేకరించారు.

25-04Pg2exHMNWJQE:Layout 1 4/25/23 12:56 AM Page 1



# ఉత్తర్వులు రద్దు

ఇప్పటికే కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిలను అరెస్టు చేసిన సిబిఐ విచారణ అవినాష్ రెడ్డిని సైతం అరెస్టు చేసేందుకు సిద్ధమైన వేళ ఈ ఆదేశం వెలువడింది. అయితే దీనిపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన అవినాష్ రెడ్డి ఈ నెల 25వ తేదీ వరకు సిబిఐ అరెస్టు చేయకుండా ఈ మధ్యంతర బెయిలు పొందడం విదితమే. అయితే అప్పటి వరకు సిబిఐ విచారణకు ఆయన సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత రెడ్డి తప్పుపడుతూ దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సునీత రెడ్డి పిటిషన్‌ను వారం రోజుల క్రితం విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు దీనిపై అవినాష్ రెడ్డితో పాటు సిబిఐకి కూడా నోటీసులు జారీ చేసింది. దీనిపై సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదుల వాదనలు విన్నది. అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపించారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం మినహాయించి ఇంకా ఎలాంటి ఆధారాలు లేకుండానే అవినాష్ రెడ్డిని ఇందులో దోషిగా చూపించడం యత్నిస్తున్నారని వారు వాదించారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలును మరిన్ని రోజులు పొడిగించాలని వారు కోరారు. అయితే సునీత రెడ్డి తరపు న్యాయవాదులు దీంతో విభేదించారు. ఒక కేసు విచారణను సిబిఐ ఎలా చేయాలనేది దానిపై అవినాష్ రెడ్డి లేదా వారి తరపు న్యాయవాదులు ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది కూడా తన వాదనలు వినిపించారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో సిబిఐ విచారణ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఇందులో ఒకరిపై ప్రేమ, మరొకరిపై ద్వేషం వుండదని అపవాదు మాత్రమేనని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. దీని తరువాత సుప్రీం కోర్టు దీనిపై కీలక ఆదేశాలు వెల్లడించింది.
వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలును కొట్టివేసింది. ఇదే సమయంలో అవినాష్‌రెడ్డిని విచారించే విషయంలో ఆయనకు సిబిఐ అధికారులు ప్రశ్నావళిని అందించాలని హైకోర్టు ఎలా ఆదేశాలు ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించడంతో పాటు ఈ సూచనలను సైతం కొట్టివేసింది. ఒక హత్యకేసులో సహ నిందితుడుగా వున్న వ్యక్తికి హైకోర్టు ఇలాంటి వెసులుబాటు ఎలా ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి సాంప్రదాయం ఎంతమాత్రం మంచిది కాదని సుప్రీం కోర్టు అభిప్రాయం పేర్కొంది. ఇక అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయంలో తాము ఎంతమాత్రం జోక్యం చేసుకోబోమని, ఈ విషయమై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులకు సుప్రీం కోర్టు సూచించింది. ఈ కేసులో సిబిఐ విచారణ పారదర్శకంగానే జరుగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయాలనుకుంటే ఈ పాటికే చేసివుండేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ విషయంలో తమ నిర్ణయం తెలంగాణ హైకోర్టుపై ఎలాంటి ప్రభావం చూపదని సుప్రీం కోర్టు పేర్కొంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇవ్వాలా? వద్దా? అనేది తెలంగాణ హైకోర్టు నిర్ణయిస్తుందని, ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలు రద్దు ఆదేశాలతో తొలగిపోతున్నట్లయ్యింది. ఇక వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ గడువును కూడా సుప్రీం కోర్టు పొడిగించింది. ఇంతకు ముందు విధించిన గడువు ప్రకారం ఈ నెల 30వ తేదీలోగా ఈ కేసు విచారణ పూర్తి చేయాల్సి వుండగా దర్యాప్తు ఇంకా కొలిక్కిరాలేదని సిబిఐ వినతి మేరకు ఈ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. ఈ కేసులో వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో కడప ఎస్పీగా వున్న రాహుల్‌దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండు గంటల పాటు ప్రశ్నించి నాటి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఆయన అప్పట్లో ఏర్పాటు చేసిన సిట్‌లో శర్మ సభ్యుడుగా వుండడంతో ఆయనను ఢిల్లీ సిబిఐ అధికారులు విచారించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**నేడు తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనున్నది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇంతకు ముందు ఈ నెల 25వ తేదీ వరకు మధ్యంతర బెయిలు ఇవ్వడం తెలిసిందే. అయితే ఈ మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టి వేయడంతో మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో జరగనున్న విచారణ కీలకం కానుంది. అవినాష్ రెడ్డికి బెయిల్ ఇచ్చే విషయంలో తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంగమనార్హం. ఒకవేళ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వివేకా హత్య కేసులో ముందస్తు బెయిలు ఇస్తే సిబిఐ అరెస్టు నుంచి ఆయన తప్పించుకునే వీలుంది.

# 'యంత్రసేవ' పరిధిలో కిసాన్ డ్రోన్లు

మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు వంటి సదుపాయాలు అందు బాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధి కేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధర వరులపై సమగ్రం సమాచారం లభిస్తుందన్నారు. రైతులకు సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు. ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు, సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సాఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి, ఆ వివరాలను సీఎం జగన్ తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలద్రొక్కు నేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసా యాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్ప త్తులకు మంచిగిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు, రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు. రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు, జనతా బజార్ల ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు. మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషిచేయాలన్నారు. రైతులఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు. దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు, అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుం దన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాలన్నారు. మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. జేసిన ఆదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకుయంత్ర పరికరాలు, జూలైలో టార్పాలిన్లు, జూలై నుంచి డిసెంబరు వరకు మూడు విడుతలటగగా స్ప్రేయర్లు పంపిణీ చేసా _మన్నారు.. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక గిడ్డంగిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఇప్పటికి 1005 గిడ్డంగులు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఇందులో 206 పూర్తయ్యాయన్నారు. 96 గిడ్డంగులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయన్నారు. జూలై కల్లా వీటిని పూర్తి చేస్తామన్నారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఏపీవ్యవసాయశాఖ సలహాదారులు ఐ. తిరుపాల్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, అగ్రికల్చర్ మార్కెటిం గ్‌శాఖ కమిషనర్‌రాహుల్‌పాండే, హార్టికల్చర్‌కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్, అరుణ్‌కుమార్, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీఅండ్ వీసీ జి,శేఖ రరెడ్డి బాబు, ఏపీస్టేట్ సివిల్ సప్లయిస్‌కార్పొరేషన్ లిమిటెడ్, వీసీ అండ్ఎండీ వీరపాండియ్యన్ పాల్గొన్నారు.

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:24/04/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:184 | DAY - KUIL SERIES Dr No:184 |
| 1st Prize Rs.100000/- 455742 | 1st Prize Rs.100000/- 935954 |
| 2nd Prize Rs.7000/- 82142 | 2nd Prize Rs.7000/- 98597 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20501 25665 34853 35972 37089 | 23357 24107 25690 37980 46416 |
| 44292 83213 90030 94445 95281 | 55670 67983 71711 97846 99050 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0189 0916 1296 1440 2159 3435 5918 | 0848 1715 2855 3139 4239 4965 5804 |
| 7182 7432 7858 | 6523 7453 9241 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0979 1235 3366 4296 6332 6976 7240 | 2190 2236 3448 3777 6097 6690 8813 |
| 8288 8664 9750 | 9268 9547 9799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0225 1557 2920 4548 5847 7245 8920 | 0318 1655 3007 3681 4861 7525 8932 |
| 0285 1955 2985 4630 5889 7325 9175 | 0423 1773 3041 3738 5037 7650 8957 |
| 0370 1993 3000 4773 6009 7365 9275 | 0525 1895 3212 3753 5087 7736 9105 |
| 0415 2052 3225 4865 6139 7488 9308 | 0719 1944 3239 3888 5630 7870 9186 |
| 0503 2071 3289 4981 6181 7679 9439 | 0828 1977 3276 3931 5713 7963 9572 |
| 0647 2134 3290 5007 6400 7686 9565 | 0901 1979 3296 3961 5720 8119 9737 |
| 0807 2248 3398 5010 6488 7857 9633 | 0991 2065 3487 3977 6269 8151 9744 |
| 1008 2261 3482 5019 6489 7961 9754 | 1023 2298 3488 4018 6505 8172 9776 |
| 1066 2264 3499 5131 6622 7979 9894 | 1127 2320 3512 4055 6530 8269 9940 |
| 1123 2305 3505 5285 6884 8113 9914 | 1217 2326 3556 4130 6576 8379 9963 |
| 1276 2350 3683 5356 7032 8230 | 1237 2344 3605 4215 6847 8554 |
| 1287 2411 3924 5389 7068 8231 | 1397 2357 3635 4263 7128 8715 |
| 1446 2489 4108 5445 7078 8503 | 1454 2371 3642 4379 7373 8803 |
| 1457 2790 4274 5464 7164 8524 | 1503 2627 3657 4509 7480 8892 |
| 1507 2871 4289 5531 7210 8602 | 1622 2708 3665 4743 7510 8893 |

| ROSA DEAR ROYAL MONDAY DrawDate on:24/04/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:184 | DAY - DEAR SERIES Dr No:184 |
| 1st Prize Rs.100000/- 792539 | 1st Prize Rs.100000/- 392485 |
| 2nd Prize Rs.7000/- 13636 | 2nd Prize Rs.7000/- 68631 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06231 15165 16476 21088 28311 | 00202 00254 05419 28503 36754 |
| 43752 54159 58384 84611 93428 | 50184 55265 62078 91732 96757 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0613 0698 3299 5460 6724 8155 8646 | 0955 1051 2498 5722 6412 6540 6832 |
| 8790 8863 9465 | 7477 7825 8336 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0146 1665 2846 3619 4803 5904 6535 | 0400 0736 3789 3907 4632 5216 5528 |
| 7597 8226 9630 | 5804 7536 8800 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1502 2722 4715 5681 7945 9330 | 0009 1086 2551 4021 5909 8128 8943 |
| 0050 1558 3004 4737 5731 8025 9510 | 0120 1291 2603 4189 6017 8253 8944 |
| 0180 1609 3206 4872 5798 8081 9572 | 0123 1304 2783 4234 6104 8310 8950 |
| 0365 1660 3265 4951 5938 8247 9595 | 0144 1496 3028 4240 6157 8452 9023 |
| 0431 1696 3267 5002 6000 8381 9653 | 0160 1609 3056 4289 6492 8465 9105 |
| 0716 1768 3324 5073 6607 8468 9688 | 0265 1800 3088 4431 6564 8466 9250 |
| 0789 1914 3439 5187 6642 8665 9753 | 0292 1803 3125 4456 6811 8501 9699 |
| 0790 1938 3568 5236 7031 8667 9791 | 0355 1904 3126 4501 6985 8574 9789 |
| 0824 1973 3586 5265 7140 8739 9870 | 0434 1978 3492 4518 7041 8698 9842 |
| 0829 2023 3648 5300 7435 8753 9960 | 0451 2147 3547 5051 7362 8735 9909 |
| 0896 2070 3701 5322 7480 8819 | 0502 2151 3574 5104 7580 8740 |
| 1360 2198 3972 5333 7607 8843 | 0700 2171 3616 5186 7637 8771 |
| 1369 2311 3981 5385 7652 9105 | 0850 2180 3648 5239 7949 8822 |
| 1383 2338 4022 5504 7674 9185 | 0906 2285 3756 5365 8021 8859 |
| 1484 2552 4550 5585 7897 9213 | 0944 2416 3951 5411 8056 8894 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:24/04/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:184 | DAY - VAIRAM SERIES Dr No:43 |
| 1st Prize Rs.100000/- 456576 | 1st Prize Rs.50000/- 625318 |
| 2nd Prize Rs.7000/- 90967 | 2nd Prize Rs.7000/- 96854 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26044 45536 53449 56464 58715 | 05472 09985 10467 44296 49323 |
| 65658 79952 81955 82777 84811 | 56554 63296 68085 71107 85926 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0753 1892 3371 4862 6030 6595 8039 | 0565 1806 3148 3324 5465 6234 7128 |
| 8225 9182 9285 | 7188 7441 8250 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1567 2249 2286 4614 4679 5378 7426 | 0452 1542 2242 2954 3775 5273 6301 |
| 7586 8731 9052 | 7066 8660 9917 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1205 3249 4656 5969 6761 8895 | 0004 1400 2706 4563 6437 8022 9145 |
| 0105 1245 3288 4662 6088 6830 8933 | 0016 1503 2757 4661 6455 8101 9178 |
| 0399 1351 3299 4773 6204 7273 9033 | 0190 1511 2874 4776 6506 8306 9279 |
| 0412 1608 3306 4806 6267 7329 9318 | 0379 1557 2899 4819 6680 8412 9529 |
| 0485 1651 3322 4895 6298 7544 9396 | 0464 1688 2914 5000 6754 8436 9543 |
| 0536 1791 3354 5065 6320 7695 9606 | 0492 1726 2919 5024 7161 8474 9608 |
| 0748 1917 3406 5087 6401 7742 9672 | 0503 1866 3073 5050 7254 8574 9628 |
| 0771 2182 3435 5117 6448 8192 9777 | 0523 2073 3114 5313 7350 8743 9758 |
| 0817 2300 3541 5120 6452 8412 9799 | 0682 2105 3456 5325 7428 8770 9762 |
| 0902 2317 3586 5279 6467 8529 9908 | 0746 2161 3490 5353 7440 8887 9940 |
| 0939 2469 3704 5400 6662 8562 | 0801 2278 3534 5747 7455 8942 |
| 0969 2662 3907 5460 6669 8594 | 0878 2296 3540 5801 7479 8950 |
| 1075 2753 3940 5714 6681 8658 | 0996 2481 3658 6057 7644 9031 |
| 1139 3088 4301 5841 6687 8783 | 1215 2681 4153 6099 7711 9034 |
| 1162 3194 4487 5956 6690 8819 | 1272 2698 4383 6266 7796 9123 |

| NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:24/04/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:184 | DAY - MANI SERIES Dr No:43 |
| 1st Prize Rs.50000/- 673756 | 1st Prize Rs.50000/- 354955 |
| 2nd Prize Rs.7000/- 33739 | 2nd Prize Rs.7000/- 17202 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24866 30398 30666 33298 51287 | 04390 05345 05967 37283 66964 |
| 57706 78156 88880 90696 98505 | 71583 74648 93958 95930 99907 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0221 0605 1898 5252 5272 5349 6817 | 0875 2095 2818 2966 5192 5270 7230 |
| 7623 9666 9994 | 7926 8065 8166 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3729 3912 4534 4664 4839 5771 6527 | 0861 0877 3550 6891 8405 8718 8747 |
| 6871 7812 8615 | 9608 9848 9914 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1276 2484 3791 5514 7523 9340 | 0070 1839 3133 3951 5729 7265 9251 |
| 0111 1344 2598 3868 5550 7541 9350 | 0096 1941 3178 4015 5760 7296 9327 |
| 0134 1375 2651 3916 5869 7547 9365 | 0287 2000 3247 4127 5786 7303 9391 |
| 0165 1395 2762 3926 5958 7681 9610 | 0319 2021 3290 4248 5850 7324 9447 |
| 0239 1410 2780 3959 6034 7769 9645 | 0390 2137 3324 4254 6034 7345 9450 |
| 0292 1527 2808 4177 6066 7922 9842 | 0418 2246 3340 4277 6143 7425 9697 |
| 0373 1538 2870 4286 6083 8028 9846 | 0465 2380 3520 4317 6153 7727 9702 |
| 0381 1567 2903 4372 6457 8110 9943 | 0565 2435 3575 4559 6256 7906 9738 |
| 0599 1582 2942 4565 6503 8122 9973 | 0577 2464 3629 4795 6301 8108 9800 |
| 0874 2027 3085 4588 6773 8282 9996 | 0864 2466 3757 4957 6342 8427 9971 |
| 0899 2052 3236 4812 6791 8626 | 0973 2588 3803 5035 6780 8666 |
| 0908 2154 3287 4974 7150 8810 | 1254 2658 3841 5373 6800 8736 |
| 1040 2219 3336 5067 7183 9016 | 1280 2838 3911 5441 6977 8767 |
| 1140 2371 3548 5075 7390 9100 | 1594 2886 3945 5615 7063 8879 |
| 1235 2388 3700 5408 7394 9221 | 1607 2994 3949 5683 7116 9038 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:24/04/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:184 | DAY - VISHNU SERIES Dr No:184 |
| 1st Prize Rs.50000/- 437125 | 1st Prize Rs.50000/- 943207 |
| 2nd Prize Rs.7000/- 26885 | 2nd Prize Rs.7000/- 35337 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08167 12811 13736 25943 30225 | 08545 10537 25164 29761 30250 |
| 61424 73887 73986 86549 89400 | 47909 84635 86359 91471 96926 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0572 0675 0997 1568 2276 2688 3393 | 2103 2192 4089 4153 5684 6026 6076 |
| 4757 6817 7295 | 6531 7399 9175 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0483 0780 1737 2592 3696 3710 4361 | 0111 0563 0845 2277 2811 3030 4109 |
| 4375 8267 8996 | 6788 7615 8599 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 2229 3833 4699 6474 7788 9091 | 0048 2183 3931 5795 7100 8589 9620 |
| 0128 2460 3919 4785 6481 7814 9116 | 0110 2203 3945 5987 7153 8605 9644 |
| 0274 2581 4080 4858 6509 7871 9222 | 0255 2673 4022 6021 7226 8655 9736 |
| 0331 2622 4158 4916 6538 8013 9233 | 0342 2703 4410 6429 7334 8778 9739 |
| 0575 2692 4218 5217 6550 8054 9253 | 0484 2726 4584 6526 7388 8801 9781 |
| 0608 2794 4303 5463 6755 8104 9707 | 0801 2848 4660 6536 7600 8821 9864 |
| 0685 2898 4325 5525 6986 8210 9757 | 1079 2867 4696 6571 7622 8841 9875 |
| 0708 3072 4373 5615 7183 8221 9842 | 1153 2943 4788 6643 7662 8969 9890 |
| 0742 3142 4380 5623 7200 8231 9908 | 1369 3008 4840 6727 7817 8983 9940 |
| 0904 3392 4396 5656 7244 8243 9923 | 1418 3164 4883 6805 7961 9042 9994 |
| 1576 3513 4446 5811 7301 8388 | 1545 3323 5266 6859 8013 9083 |
| 1579 3574 4465 6011 7522 8518 | 1696 3332 5288 6865 8247 9137 |
| 1622 3659 4581 6080 7663 8591 | 1983 3362 5314 6966 8268 9164 |
| 1697 3769 4634 6301 7673 8684 | 2012 3524 5547 7027 8324 9338 |
| 1834 3829 4646 6343 7703 8851 | 2032 3916 5676 7094 8403 9450 |

| SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:24/04/23 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:184 | DAY - LION SERIES Dr No:43 |
| 1st Prize Rs.50000/- 728876 | 1st Prize Rs.50000/- 262292 |
| 2nd Prize Rs.7000/- 41907 | 2nd Prize Rs.7000/- 38967 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17308 28102 39319 41434 52629 | 16639 27472 38212 49544 51854 |
| 63138 63507 74135 85202 96709 | 62424 73269 84556 95281 95610 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0890 3761 3815 4893 5589 5830 6477 | 0499 0745 0787 1882 2474 3266 5273 |
| 6860 7757 7804 | 5650 9059 9233 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0395 5522 6229 6577 8216 8328 8433 | 1242 2923 4462 4583 4630 5037 5781 |
| 8891 9927 9936 | 6702 7363 7496 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0276 1787 2814 3589 5283 7299 9083 | 0049 1484 3041 4092 5569 7406 8625 |
| 0884 1879 2867 3632 5369 7640 9115 | 0123 1532 3190 4193 5575 7456 8738 |
| 0889 2002 2875 3780 5376 7738 9533 | 0210 1557 3225 4237 5636 7468 8900 |
| 1096 2021 2893 3828 5412 7791 9536 | 0278 1639 3284 4248 5668 7530 8957 |
| 1161 2115 2957 3872 5658 7993 9633 | 0718 1767 3419 4272 6080 7549 9337 |
| 1166 2216 3048 4110 5671 8133 9643 | 0728 1779 3518 4296 6299 7637 9441 |
| 1199 2217 3101 4297 6001 8362 9791 | 0758 1928 3536 4328 6383 7650 9495 |
| 1209 2218 3129 4608 6017 8518 9802 | 0783 2174 3545 4361 6561 7661 9576 |
| 1336 2283 3283 4626 6029 8551 9840 | 0798 2461 3582 4402 6572 7675 9826 |
| 1410 2294 3286 4635 6127 8641 9998 | 0833 2520 3683 4482 6809 7893 9930 |
| 1439 2368 3298 4771 6162 8690 | 1134 2710 3698 4666 6822 7973 |
| 1490 2372 3314 5007 6258 8719 | 1163 2790 3834 5059 6825 8359 |
| 1633 2602 3416 5057 6843 8815 | 1175 2794 3840 5140 7117 8387 |
| 1638 2669 3428 5158 7099 8884 | 1226 2803 3949 5363 7137 8496 |
| 1656 2672 3457 5184 7121 9040 | 1425 2934 3989 5379 7386 8519 |



సోమవారం మధ్యప్రదేశ్‌లోని రేవాలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట

## స్టే ఇచ్చిన పట్నా హైకోర్టు

**పట్నా, ఏప్రిల్24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పట్నా హైకోర్టులో ఊరట లభించింది. మోడీ ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు.. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. మోడీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాహుల్‌పై బీహార్ మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ 2019లో పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరిపిన పట్నాలోని ట్రయల్ కోర్టు రాహుల్‌ను ఏప్రిల్ 12నకోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. అయితే, తాను సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే పనిలో ఉన్నానని, కోర్టుకు హాజరుకాలేనని రాహుల్ తెలిపారు. దాంతో, న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఏప్రిల్25న హాజరుకావాలని తెలిపింది. అయితే, మోడీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో ఇప్పటికే సూరత్ కోర్టు తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. దాంతో, ఒకే కేసుకు సంబంధించి రెండు కోర్టుల్లో విచారణ జరపడం చట్టవిరుద్ధమని, సుశీల్‌మోడీ పిటిషన్‌ను కొట్టివేయాలని రాహుల్ పట్నా హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు కింది కోర్టు ఆదేశాలపై మే 15 వరకూ స్టే విధించింది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఆసియా పసిఫిక్ లీడర్ల మహాసభలో నీతిఆయోగ్ సభ్యుడు డా.కె.వినోద్ పాల్గొన్న దృశ్యం

# స్వల్పంగా తగ్గిన వైరస్ కేసులు

ఉంది. క్రియాశీలకేసులు మొత్తం కరోనా బాధితుల్లో 0.15శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ కథనం ప్రకారంచూస్తే 220.66 కోట్ల వరకూ టీకాడోసులు వేసినట్లు వెల్లడి అయింది.

## తెలంగాణ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్24:** తెలంగాణ ప్రజలకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. చేవెళ్లసభ సాక్షిగా అమిత్ షా అసత్యాలు చెప్పారని విమర్శించారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో బిఆర్ఎస్ నేతలు రాజారాం యాదవ్, గొట్టిముక్కుల వెంకటేశ్వర్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు.

# వడివడిగా 'సాగు' ప్రాజెక్టులు

జిల్లాలో చేపట్టడం జరిగిందన్నారు. కాలువల్లో తుప్పలు, పిచ్చిమొక్కలు, పూడికను తొలగించే పనులు భారీ ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, గజపతినగరం బ్రాంచ్ కెనాల్, పెద్దగెడ్డ, ఒట్టిగెడ్డ, వెంగళరాయ సాగర్ పనులను కూడా చేపట్టాల్సి ఉందని చెప్పారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జల యజ్ఞంలో భాగంగా ప్రారంభించిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. తోటపల్లి, తారకరామ తీర్థసాగర్ పనుల నిర్వహణకు నిధులను కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, సమగ్ర ప్రణాళికను రూపొందిం, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్యేలుశంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, నీటిపారుదలశాఖ ఇఎన్‌సి నారాయ ణరెడ్డి, జెసిమయూర్ అశోక్, డిఆర్ఓ ఎం. గణపతిరావు, ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రగులుతున్న రాయలసీమ!

తీగల వంతెన కాక నీటి ప్రాజెక్టు కావాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే సీమవాసుల చీకటి బ్రతుకుల్లో వెలుగు నిండుతుంది అన్నారు. రాయల తెలంగాణను ఖండిస్తున్నానని ఆయన కర్తవ్య దీక్ష స్టేజిపై ప్రకటించడం నాయకుల మధ్య సఖ్యతను ఎత్తి చూపించింది. రాయలసీమ గడ్డను విడదీసే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని మళ్లీ జన్మంటూ ఉంటే రాయలసీమలోని పుట్టాలని కోరుకుంటానని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాయలసీమకు నీళ్ల లేవు నిధులు లేవు అభివృద్ధి లేవని అన్నారు. తెలంగాణ కంటే కోటి రెట్లు దరిద్రంలో సీమ ఉందన్నారు. ఏది ఏమైనా సీమ అభివృద్ధి కోసం త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామని ఆయన ప్రకటించారు.
మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి రాయల తెలంగాణ అంశంను మరోసారి తెరపైకి తెచ్చారు. కర్తవ్య దీక్షలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాయలసీమను తెలంగాణలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే రాయలసీమ నీటి సమస్య తీరుతుందన్నారు. రాష్ట్రాలు విడగొట్టడం సులువుకానీ కలపడం చాల కష్టం అన్నారు. రాయలసీమను కలుపుకోవాల్సిన అవసరం కేసీఆర్‌కు ఉందన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడమా? హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడమా? లేక రాయల సీమలోని జిల్లాలను తెలంగాణలో కలిపి రాయల తెలంగాణగా ఏర్పాటు చేయడమా?అనే అంశంపై చర్చ జరిగింది. అనేక చర్చలు సంప్రదింపుల అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని తెలంగాణగా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్‌గా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. ఈ ప్రక్రియ ముగిసిన తొమ్మిదేళ్ల తర్వాత త్వరలో ఎన్నికలు జరగాల్సిన వేళ రాయలసీమను తెలంగాణలో కలపాలని జేసీ దివాకర్ రెడ్డి డిమాండ్ చేయడం సంచలనంగా మారింది.
మరోవైపు, రాయలసీమ కర్తవ్య దీక్షలో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి.. గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కావాలని డిమాండ్‌చేశారు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో కలిపి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని అన్నారు. గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం వస్తే నిధులు, నియామకాలు వస్తాయని చెప్పారు. రాయలసీమలో కష్టపడి కాలువలు సాధించామని.. కానీ, కెనాల్స్ లో పారాల్సిన నీటి పరిస్థితి ఎంటి ? అని నిలదీశారు. రాయలసీమకు ఇప్పటి వరకు సరైన నికర జలాల పంపిణీ జరగలేదని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మీద ఆరు జిల్లాలు అధారపడి ఉన్నాయని చెప్పారు. అందులో గ్రేటర్ రాయలసీమకు విభజన ఆంధ్రప్రదేశ్ 512 టీఎంసీలు కేటాయించగా, అందులో దామాషా ప్రకారం సీమకు 300 టీఎంసీలు కేటాయించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా సీమలోని నేతలందరూ ఏకం కావలసిన అవసరం వచ్చిందని చెప్పారు. సిద్ధేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణానికి కేంద్ర ప్రబుత్వం సిద్ధంగా ఉన్నా తెలుగు రాష్ట్ర ప్రబుత్వాలు మాత్రం పట్టించుకోవట్లేదని అన్నారు. రాయలసీమ హక్కులు సాధించుకోవాలంటే ప్రత్యేక రాష్ట్రం ఒకటే మార్గమని చెప్పారు. దేశంలో 30వ రాష్ట్రంగా రాయలసీమను ప్రకటించాలని డిమాండ్ చేశారు. 98 వేల చదరపు కిలో మీటర్ల వైశాల్యంతో దేశంలో 12వ రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ ఉండాలని చెప్పారు. జనాభా పరంగా 2 కోట్ల 15 లక్షల మందితో దేశంలో 17వ రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ నిలుస్తుందన్నారు. సీమకు నీళ్లు ఇస్తే బంగారం పండించి దేశానికి అన్న సీమగా రాయలసీమ మారుతుందని చెప్పుకొచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు రాయలసీమ అని తెలిపారు. సీమ విడిపోయి ప్రత్యేక రాష్ట్రం వైపు అడుగులు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.
తరాలుగా సీమకు అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి శైలజానాథ్ అన్నారు. రాయలసీమకు అన్యాయం జరుగుతుంది సిఎంలు మనవాళ్ళే అన్న పేరుతో తప్ప ఉపయోగం లేదన్నారు. ఒకప్రణాళిక రూపొందిస్తే మా వంతు పనిచేస్తాం భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు ఇవ్వాలి కానీ అలా జరగడం లేదు. నీళ్లు, నిధులు, కావాలి. శ్రీశైలంలో మొత్తం నీరు మాకే ఇవ్వొచ్చు కదా..? రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతునే ఉంటాం, అన్ని రాజకీయ పక్షాలు ఒక తాటిపైకి రావాలి... బ్యారెజ్ డ్యాం నిర్మించాలి... గుండ్రేవుల సిద్దేశ్వరం కేవలం మాటలకే పరిమితం అయిందన్నారు. జగన్‌కి రాయలసీమ గుర్తుకు వస్తుందా... కనీసం అప్పర్ భద్ర పూర్తయితే రాయలసీమ ఎడారే అన్న విషయం తెలుసా అని ప్రశ్నించారు. మీరు అమరావతిలో కుర్చోని బటన్ నొక్కితే అప్పర్ భద్ర ఆగిపోదన్నారు. ప్రభుత్వం అప్పర్ భద్రపైన న్యాయస్థానం ఆశ్రయించాలని డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

**25-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
పంచమి ఉ.09-32; ఆరుద్ర తె.04-07
వర్జ్యం ఉ.11-16 ల 12-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**మిథునం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు పరీక్షల్లో అపూర్వ విజయం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారం.

**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** ప్రతికూలతలు వున్నా పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** మానసిక అశాంతి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

25-04Pg3exHMNWJQER:Layout 1 4/25/23 12:58 AM Page 1



# జనసేన స్ఫూర్తిని దెబ్బతీసే యత్నం

## పార్టీ అధినేత పవన్



**అమరావతి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** కొన్ని శక్తులు జనసేన స్ఫూర్తిని దెబ్బ తీసే కుట్రలు పన్నుతున్నారని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసం జనసేన పార్టీ శ్రమిస్తున్న తరుణంలో. జనసేన సైనికుల దృష్టిని మరల్చడానికి, భావజాలాన్ని కలుషితం చేయడానికి నిరంతరం కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ పవన్‌కల్యాణ్ బహిరంగ లేఖరాశారు. జనసేన సైనికులు ప్రధానంగా నాలుగు అంశాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఆయన సూచించారు. మొదటిగా సరైన ఆధారాలు, అందుకు తగిన ధృవ పత్రాలు లేకుండా ఎవరిపైనా ఆర్థిక నేరారోపణలు చేయవద్దని చెప్పారు. మీడియాలో వచ్చిందనో, మరెవరో మాట్లాడారనో నిర్ధారణ కాని అంశాల గురించి మాట్లాడవద్దని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారం ఆధారంగా పొత్తుల గురించి మాట్లాడవద్దని, పొత్తుల విష యంలో మేలు చేసే విధంగా తానే స్వయంగా నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు. మనతో మంచిగా ఉండే పార్టీలలోని చిన్న చితకా నేతలు ఎవరైనా జనసేన గురించి విమర్శలు చేస్తే అవివారి వ్యక్తిగత విమర్శగానే భావించాలని, ఆ వ్యాఖ్యలను ఆయా పార్టీలకు ఆపాదించవద్దని అన్నారు. జనసేన తో కొన్ని పార్టీలు సానుకూలంగా ఉన్నాయని, జనసేన పట్ల ఆయా పార్టీలకు ఉన్న సానుకూల దృక్పదాన్ని దెబ్బతీసే కల్పిత సమాచారాన్ని జనసేన శ్రేణు లకు చేర్చే కుట్రలకు పాల్పడుతున్నారని పవన్ అన్నారు.ఇలాంటి కుట్రలను ఎదు ర్కొనేందుకుపార్టీలోని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.మాట్లాడేముందు వాస్తవాలునిర్ధారించుకోవాలని పవన్ సూచించారు.

# మీడియా అకాడెమీగా ప్రెస్ అకాడెమీ పేరు మార్పు



**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రెస్ అకాడమీ పేరులో రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పుచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ప్రెస్ అకాడమీ 'సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' పేరుతో వ్యవహారంలో ఉంది.ఇక ఈపేరులో స్వల్పమార్పులు అమలులోకి వస్తాయి. 'సి.రాఘవాచారి మీడియాఅకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' గా వ్యవహారంలోకి వస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి సోమవారంమీడియాకు తెలిపారు.గతంలో మీడియా అంటే ప్రచురణ మాధ్యమాలు మాత్రమే పరిగణించడం జరిగేదన్నారు. మారిన పరిస్థితుల్లో ప్రింట్, ఎలక్ట్రా నిక్ మీడియాల నడుమ సమానత్వం ప్రతిబించేలా ప్రెస్ అకాడమీ పేరును మార్పు చేసినట్లు తెలిపారు. 2019లో ప్రముఖపాత్రికేయుడు సి.రాఘవాచారి మరణానంతరం ఆయన పేరును గౌరవార్ధంగా ప్రెస్ అకాడ మికి పెట్టిన విషయాన్ని గుర్తు చేసారు.ఆయన పేరుతోనే మీడియా అకాడమీ కొనసాగుతుందన్నారు. మీడియా అకాడమీ ద్వారా పాత్రికేయులకు పలుఅంశాల్లో ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. వారికి పునఃశ్చరణ తరగతులు, సర్టిఫికేట్ కోర్సు తో వృతిని పుణతలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# గడపగడపలో ఎమ్మెల్యే బాలినేనికి నీరాజనం

## స్థానిక మస్యల పరిష్కారాలకు ఆదేశాలు జారీ

**ఒంగోలు కార్పొరేషన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ గోపాలనగరం పరిసర ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. గడపగడపకు వెళ్ళి ప్రజలను పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపలో స్థానిక మహిళలు మంగళహారతులు పట్టి బాలినేనికి స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విధానంపై ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొన్న బాలినేని, గ్రామస్తులు తన ముందు ఉంచిన సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశించడంజరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. 5వ డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీహెచ్ సత్యనారాయణరెడ్డి, కొల్లూరు శ్రీనివాసరావు, బొట్ల సుబ్బారావు,ఎందేటి వెంకటరావు, జమ్ము శ్రీకాంత్, కటారి సురేష్, తంబి సాయి, పటాపంజులా శ్రీనివాసులు, మోహన్‌రావు, నాగరాజు, వెంకట్, సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేంద్ర యాదవ్, గొల్లపోలు కృష్ణయాదవ్, వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు కుప్పం ప్రసాద్, గోలి తిరుపతిరావు, క్రాంతి కుమార్, గంట రామానాయుడు, పుచ్చకాయల గోవర్ధన్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాజుల కృష్ణ, ఈదుపల్లి గురునాథం, కుర్రా ప్రసాదబాబు, బొమ్మినేని మురళి, వల్లెపు మురళి, దాసరి కరుణాకర్, జడ వెంకటేష్, విక్టర్ పాల్, ఎం.మాల్యాద్రి, తోటపల్లి సోమశేఖర్, అద్దేపల్లి సురేష్, తూము వెంకటరావు, జై.పున్నయ్య, మరియమ్మ, తూము పద్మ,మాతా శిశు వైద్యశాల డైరక్టర్ సాదం విజయలక్ష్మీలీల, చిట్టి



బోయిన రమణ, జ్యోతి కోటేశ్వరమ్మ, బైరెడ్డి అరుణ, దాసరి శ్రీదేవి, కోటేశ్వరమ్మ, చింటూ మురళి, నిరూపంకుమార్, రామాంజి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, అభిమానులు, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఏసీపీ వెంకటరావు, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బాబ్జి, హౌసింగ్ ఏఈ మస్తాన్, మెప్మా సిబ్బంది, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం:** ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 33/11 కేవీ సెమి ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం గుంటూరు రోడ్డు ఒంగోలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మద్దువలస కాలువ నిర్మాణపనులకు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులు, తదితరులు

# మద్దువలస రిజర్వాయర్ ఫేజ్2 కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో మద్దువలస రిజర్వాయర్ ఫేజ్ 2 కాలువ నిర్మాణం పనుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 26 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ, రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాంలు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. ప్రతినీటి బొట్టు రైతుకు చెందాలని అందుకే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులను వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నిర్మిస్తున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు అభివృద్ధి కాదా అని స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీ చైర్మన్ విజయమ్మ, ఎమ్మెల్యేలు కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీటిసి, ఎంపిపి, ఎంపీటీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవం నిలిపే దిశలో జగన్ పాలన

## మంత్రులు నారాయణస్వామి, నాగార్జున, ఆదిమూలపు



ఎస్సీమంత్రుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున,వేదికపై ఆదిమూలపు,నారాయణస్వామి,విశ్వరూప్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:**దళితుల ఆత్మగౌరవాన్ని నిలిపే దిశలో సీఎం జగన్ సంక్షేమ పాలన కొనసాగుతుందని పలువురు ఏపీ మంత్రులు వ్యాఖ్యానించారు.వైఎస్సార్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి నారాయస్వామి.మంత్రులు మేరుగు నాగార్జున,విశ్వరూప్, ఆదిమూలపు సురేష్ రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమం గురించి చర్చించారు. వారితో పాటుగా ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరరెడ్డి,గురుమూర్తిలు పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవన్నారు.టీడీపీ ప్రభుత్వ హయంలో దళితులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు.సంక్షేమంటే టీడీపీ మసిపూసి మారేడు కాయచేసిందన్నారు. ఎస్సీలకు కొన్ని పథకాలు పెట్టి అవి కేవలం టీడీపీ కార్యకర్తలకు అందేలా చేసి అవినీతికి పాల్పడిన పరిస్థితి ఉందన్నారు.వాటిన్నింటిని సీఎం జగన్ ప్రభుత్వం సరిదిద్దిందన్నారు.దళితుల ఆత్మగౌరవాన్ని నిలిపేదశలో ఉపముఖ్యమంత్రి పదవితో పాటు ప్రభుత్వంలో కీలకబాధ్యతలు అప్పగించిందన్నారు.ఈ రోజు ఎస్సీ కుటుంబాలకు గతంలో ఎన్నడులేని విధంగా మేలు సీఎం జగన్ కలిగిస్తున్నారన్నారు.సంస్థాగత మార్పులు, సంస్కరణలు చేస్తూ ప్రధానంగా విద్య.వైద్యం వంటి అంశాల్లో గత నాలుగు సంవత్సరాలుగా సీఎం జగన్ అందించిన పరిపాలనపై తామంతా చర్చించినట్లు తెలిపారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సంక్షేమ పథకాల మీద ప్రతిపక్షాలు వక్రభాష్యతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.వాటిని తిప్పికొట్టి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని తీర్మానం చేసామన్నారు.తమ ప్రభుత్వం ప్రధానంగా జవాబుదారీతనం,పారదర్శకత,అవినీతి రహిత పాలనను మూల సూత్రాలుగా అడుగులు ముందుకు వేస్తోందన్నారు.దళితులు అత్యంత విశ్వాసంతో ధైర్యంగా అన్నిరంగాల్లో రాణించేందుకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు.దళిత వర్గాల పిల్లలు పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యాస్థాయి వరకు విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.విదేశీవిద్యావకాశాలను కల్పించిందన్నారు. విద్యా,వైద్య,ఉపాధి అవకాశాలను పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. విపక్షనేత చంద్రబాబు దళితులపై కపట ప్రేమను చూపించే దిశలో పలు నాటకాలు ఆడుతున్నాడన్నారు.ఆయన ప్రయత్నాలను తిప్పిగొట్టడంతో పాటుగా, నిజస్వరూపాన్ని ప్రజల ముందుకు ఉంచుతామన్నారు.దళిత వర్గాలపైకి చంద్రబాబు దాడులు చేయించే నీచస్థితికి దిగజారాడన్నారు. దళిత సోదరులకు సీఎం జగన్ నిరంతరం అండగా నిలిచి ఉంటారన్నారు.

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సిఎం

## లక్కిరెడ్డిపల్లెలో రూ.7కోట్ల నిధులతో 30 పడకల ఆసుపత్రి భవనాలు ప్రారంభం



ఆసుపత్రి భవనాలను ప్రారంభిస్తున్న దృశ్యం. చిత్రంలో ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తదితరులు

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను సీఎం జగన్ తీసుకొచ్చారని ఎంపీ మిథున్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాయ చోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. లక్కిరెడ్డిపల్లెలో రూ.7కోట్ల నిధులతో నిర్మాణాలు పూర్తయిన 30 పడకల ఆసుపత్రి భవనాలను సోమవారం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లా డుతూ విద్య, వైద్య రంగాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేద వారికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. కళ్ల ముందు అభివృద్ధి పన లు సాకారం అవుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే శ్రీకాం త్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మా ర్పులు తీసుకువస్తోందన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలను నిర్మించడం జరుగుతోందన్నారు. రాయలసీమలోనే తొలిగ 30 పడకల ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మారు తున్నాయన్నారు. త్వరలో రాయచోటి పట్టణంలో వందపడకల ఆసుపత్రి కూడా అందుబాటులోకి తీసుకువ స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్‌చైర్మన్ షాజహాన్, గం గమ్మ ఆలయ చైర్మన్ నరసిం హారెడ్డి, మండల ఉపాధ్య క్షుడు సమరసింహారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, ఆసుపత్రి సూప రింటెండెంట్ నీలోఫర్ బేగం, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమికురాలిపై నూనెపోసిన ఘనుడు అరెస్ట్



ఏలూరులోని దిశ పిఎస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ సత్యనారాయణ తదితరులు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఒక యువతిని గదిలో నిర్బంధించి లైంగిక వేధింపులకు పాల్పడి పైశాచిత్వానికి పాల్పడిన యువకుడిని 24 గంటలు గడవక ముందే ఏలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆ యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి సోమవారం ఏలూరులోని దిశ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు త్రీ టౌన్ సిఐ వరప్రసాద్‌తో కలిసి దిశ డిఎస్పీ కెవి. సత్యనారాయణ వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలోని జోసెఫ్‌నగర్‌కు చెందిన కంచర్ల ప్రియాంక అదే గ్రామానికి చెందిన సదర్ల అనుదీప్‌లు గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఈ తరుణంలో ప్రియాంక కోనసీమ అంబేద్కర్ జిల్లాలోని కాకినాడ నగరంలో గల జెఎన్‌టియు కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. ఈ నేపధ్యంలో కాకినాడలో విద్యనభ్యసిస్తున్న ప్రియాంక వద్దకు అనుదీప్ ఈ నెల 5వ తేదీన వెళ్ళాడు. అక్కడ నుండి ప్రియాంకను తీసుకుని పాండిచ్చేరి రాష్ట్రంలో వున్న వేళంగిణి మాత దేవాలయానికి వెళ్ళి 9వ తేదీన ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని అనుదీప్ యేసుక్రీస్తు మాల తీసివేశాడు. అనంతరం 10వ తేదీ తిరిగి తన స్వగ్రామమైన దుగ్గిరాల చేరుకుని ప్రియాంకతో శారీరకంగా కలవాలని లైంగికంగా వేధించాడు. దీంతో ప్రియాంక అందుకు అంగీకరించకపోవడంతో 11వ తేదీన ప్రియాంకపై మరిగించిన వేడినూనె కాళ్ళు చేతులపై పోసి తీవ్రంగా గాయపరిచి అప్పటి నుండి పలుమార్లు ప్రియాంకను శారీరకంగా అనుభవించాడు. ఆ విధంగా 12 రోజుల పాటు ప్రియాంకను నిందితుడు అనుదీప్ ఇంట్లో బంధించి శారీరకంగా, లైంగికంగా తీవ్ర వేధింపులకు గురిచేయడంతో ఈ నెల 22వ తేదీ రాత్రి ప్రియాంక అక్కడనుండి తప్పించుకుని వచ్చి తల్లిదండ్రులకు ఫోన్‌చేయడంతో వెంటనే వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రియాంకను చికిత్సనిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాలపై త్రీ టౌన్ సిఐ వరప్రసాద్ కేసునమోదు చేయగా నిందితుడిని ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలో సోమవారంఅరెస్ట్ చేసినట్లుచెప్పారు. ఈ కేసులో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత సమయంలో ఛార్జిషీటు దాఖలు చేయడంతో పాటు నిందితుడికి కఠినంగా శిక్ష పడి బాధితురాలికి న్యాయం చేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని డిఎస్పీ సత్యనారాయణ వెల్లడించారు.మహిళలపైఎవరైనా అఘాయిత్యాలకు పాల్ప డినా, వేధింపులకుగురిచేసినా కఠినచర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.

# పులివెందులలో టెన్షన్..టెన్షన్..

**పులివెందుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి హైకోర్టుకు ఇచ్చిన మధ్యంతర బెయిల్, అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో పులివెందులలో టెన్షన్ వాతావరణం మొదలైంది. సోమవారం సీబీఐ అధికారులు పులివెందులలోని పలు ప్రాంతాలను పరిశీలించారు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో దానిపై సీబీఐ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మరోమారు పులివెందులలో సీబీఐ అధికారులు ఎవరిని విచారించకపోవడంతో నిఘా పెట్టిందని తెలుస్తోంది. సుప్రీంకోర్టు తీర్పుతో సీబీఐకి అవినాష్‌ను అరెస్టు చేయడానికి ఉన్న అడ్డంకులు తొలగిపోవడం వల్ల ఏ సమయంలోనైనా అవినాష్‌రెడ్డితో పాటు మరికొంత మందిని సీబీఐ అరెస్టు చేస్తుందన్న టెన్షన్ పులివెందులలో కనిపిస్తోంది. వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు పట్టణంలోఅదనపుబలగాలు ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.



పులివెందులలో సీబీఐ అధికారుల వాహనం

# రెండు ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ సాహసం

## ప్రేమ జంటకు కౌన్సెలింగ్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నదిలో దూకి ఆత్మహత్యకుపాల్పడిన ఓ ప్రేమ జంటను తన సాహసంతో, మానవతా ధృకృథంతో కాపాడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కానిస్టేబుల్ కన్నయ్యను పలువురు అభినందించారు.కానిస్టేబుల్ నది మురుగునీటిలో పడి మునిగిపోతున్న జంటను కన్నయ్య అర్ధరాత్రి అయినా ఖాతరు చేయక ఇద్దరి ప్రాణాలే ముఖ్యమని భావించి తన ప్రాణాల్ని సైతం లెక్కచేయక నదిలో దూకి కాపాడారు. రాత్రి బీట్‌లో ఉన్న కన్నయ్యకు నది పరిసరాల్లోని కొందరు ఫోన్ చేసారు.అలాగే 100 ఫోన్‌కు కాల్ చేసి చెప్పారు. ఇద్దరు మునిగి పోతున్నారని గుర్తించిన కానిస్టేబుల్ కన్నయ్య చిమ్మచీకటిలో కూడా నదిలోకి దూకేసారు.

**వేర్వేరుగా జీవించలేక:** శ్రీకాళహస్తి ముత్యాలమ్మగుడి వీధికి చెందిన టి.బిందుశ్రీ (22),శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగల్లు గ్రామానికిచెందిన టి.వేణు(26) ప్రేమించుకున్నారు.అయితే విధివశాత్తు ఇద్దరువేరు వివాహాలు చేసుకున్నారు. ఈనేపధ్యంలో బిందుశ్రీకి వివాహమై భర్త వదలి పెట్టగా మరొకరిని పెళ్ళిచేసుకుంది. వేణుకు ఇటీవలే (నెల క్రితం) సూళూరుపేటకు చెందిన యువతితో వివాహమైనట్లు తెలిసింది. వేణు పట్టణంలోని ఓ బుక్‌స్టాల్‌లో గుమాస్తాగా పనిచేస్తున్నారు. వేణు కుంటుంబం నిరుపేదలు కావటంతో ఆవులు మేపుకుంటూ ఇంటి వద్దనే ఉదయం పూట అల్పాహార దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతున్నారని తెలిసింది. అయితే ఇద్దరు ప్రేమించుకోగా వివాహం చేసుకోలేక పోయారు. దీంతో ఇద్దరు చావులోనైనా ఒకటి కావాలని భావించారు.ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఇద్దరు శ్రీకాళహస్తి పట్టణంలోని సన్నిధివీధిలోని జలవినాయక వంతెనపై నుంచి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు.అయితే ఈ సంఘటనను చూసిన జనం పోలీసులకు సమాచారం అందించారు. బీట్‌లో ఉన్న కానిస్టేబుల్, యువకుడు కన్నయ్య వారి మిత్రబృందం హెడ్ కానిస్టేబుల్ రవిచంద్ర, కానిస్టేబళ్ళు గిరిబాబు,మునీంద్రలు సమాచారం అందుకోగానే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే చిమ్మచీకటి నదిలోతు తెలియదు. దాంతో కన్నయ్య సాహసించి నదిలో దూకాడు. ఇద్దరిని పట్టుకున్నాడు తాడు సహాయంతో ఇద్దరిని బయటకు లాగాడు. వన్‌స్టేషన్‌కు తరలిం చారు.వారిబంధువులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించారు. కానిస్టేబుల్ కన్నయ్య సాహసాన్ని పలువురు అభినందించారు. ఆయన చొరవతో రెండు ప్రాణాలను కాపాడగలిగారని సిఐ అంజూయాదవ్ అభినందించారు. ఈ సంఘటన కానిస్టేబుల్ కన్నయ్య చొరవను వివరిస్తూ జిల్లాఎస్‌పికి నివేదిక పంపారు.



నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన జంటకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసుఅధికారి



సోమవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

# ప్రజల గుండెల్లో నిలిచిన సిఎం జగన్

## గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**సంబేపల్లె, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో 2వ రోజు సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రరెడ్డి, జడ్పీటీసీ గొర్ల కవిత, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రమణ నాయక్, ఎంపీటీసీ రామరాజు, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వాయల్పాటి ఆనందకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డిలతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాలెంగడ్డ పాపన్నగారిపల్లె, హరిజనవాడ, శ్రీహరికాలనీ, అడవికమ్మపల్లెలో శ్రీకాంత్‌రెడ్డి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధిఅందుతోందన్నారు. తహసీల్దారు మహేశ్వరిబాయి, ఎంపీడీవో నరసింహులు, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాధవయ్య, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి, శంకరయ్య నాయుడు, డీలర్ వెంకటేశ్వర నాయుడు, జనార్ధన్‌నాయుడు, నరేంద్రనాయుడు,ఉమా మహేశ్వర నాయుడు, మహేశ్వర,నాగరాజు, రాళ్లపల్లె ఆంజనేయులునాయుడు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం వంద రోజుల్లో పడిపోవడం ఖాయం

## కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఎంపీ చింతామోహాన్



**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వం ఇంకా వంద రోజుల్లో పడిపోవడం ఖాయమని కాంగ్రెస్‌నేత, ఎంపీ చింతా మోహన్ జోస్యం చెప్పారు. విజయవాడ ప్రెస్‌క్లబ్బులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. ఇందుకు సీఎం జగన్ అసమర్ధ పాలనా విధానాలు కారణమన్నారు. మన మిత్రుడీ కొడుకు సీఎం అయ్యాడనుకున్నానన్నారు.ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసారని విమర్శించారు.జగన్మోహనరెడ్డి రోజుకు ఐదారు గంటలు కూడా నిద్రపోవడం లేదన్నారు.కాంగ్రెస్ నుంచి వైకాంగ్రెస్ పార్టీకి వెళ్ళిన నాయకులంతా కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.కేంద్ర బడ్జెట్ అంటేనే పెద్ద అంకెల గారడీ అన్నారు.దేశ సంపదను సంపన్నుల చేతిలో పెట్టేస్తున్నారన్నారు.ఇది అడిగిన రాహుల్‌గాంధీని ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందిరాగాంధీ మనవడు,రాజీవ్‌గాంధీ కుమారుడిపై కక్ష సాధింపా అని ప్రశ్నించారు.ఆస్తులు త్యాగం చేసిన కుటుంబాలను మోడీ, అమిత్‌షాలు అవమానించారని మండిపడ్డారు. న్యాయస్థానాల పనితీరు కూడా చాలా బాధాకరంగా ఉందన్నారు.రాజకీయ నాయకుల తరహాలో కొంతమంది న్యాయస్థానాల్లో పని చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో ఏమైతే రాసిచ్చారో.సూరత్ కోర్టులో చదివారన్నారు.రాహుల్‌గాంధీ చేసిన తప్పేంటి,నీరవ్‌మోడీ, లలిత్‌మోడీ మోసం చేయలేదా అని నిలదీసారు.రాహుల్‌గాంధీ ఆ ఇంట్లో ఉంటే మీకేంటీ ఇబ్బందన్నారు.వెంకయ్యనాయుడికి రూ.వేలకోట్లు ఆస్తులు లేవా అని అడిగారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని చింతా మోహన్ ధీమా వ్యక్తం చేసారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. మూడు పూటల్లో రెండు పూటలు కూడా గడవని పరిస్థితి నెలకొందని తెలిపారు.పేదల పరిస్థితి మరింత ఘోరంగా ఉందన్నారు.వేలమందిని కలిశాకే ఈ మాట చెబుతున్నానన్నారు.పేదల చేతిలో కనీసం రూ.10లు కూడా లేవన్నారు.విశాఖలో ఒక స్లమ్‌లో పేదలను కలిసానన్నారు.ఎంఎ సోషలాజీ చేసిన లక్ష్మి అనే మహిళ కుటుంబభారాన్ని మోస్తుందన్నారు.చదువుకున్న నిరుపేద మహిళ పరిస్థితి ఇది అని చెప్పుకొచ్చారన్నారు.వారికి కనీసం మరుగుదొడ్లు కూడా లేని దుస్థితి ఉందన్నారు.సబ్బం హరి మున్సిపల్ చైర్మన్‌గా ప్రారంభించిన పబ్లిక్ టాయిలెట్లును వాడుతున్నారన్నారు.ఏపీలో పేదల పరిస్థితి దీనాతిదీనంగా ఉందని చెప్పారు. పెన్షన్లు, స్కాలర్‌షిప్‌లు ఆపేశారన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో పతనం అవుతుందన్నారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధనరెడ్డి, పార్టీ కార్యకర్తలు

# నాలుగు గోడలు కట్టేస్తే అవి టిడ్కో ఇళ్లా?

## వాటికి చెల్లింపులు జగనన్న చేసారు

## లోకేష్‌కు పాదయాత్రతో ఉన్న మతి పోయింది

## శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** నాలుగువైపులా గోడలు కట్టేసి అవి టిడ్కో ఇళ్ళంటే ఎలా? తరువాతే కదా పనులున్నది? ఆ నాలుగుగోడలకు కూడా చెల్లింపులు ఎవరు చేసారు? ప్రస్తుత ముఖ్యమంత్రి జగనన్న అని శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్‌సిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పీపుల్స్ సర్వేలో కోటి కుటుంబాలు తమ అభిప్రాయాన్ని నమోదుచేసుకున్న సందర్భంగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూధనరెడ్డి ఉద్వేగపూర్వకంగా మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగనన్న చేసిన మంచిని ధైర్యంగా ప్రతి గడపకు వెళ్ళి వివరిస్తున్నామని అదే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రజలకు చేసిన సంక్షేమాన్ని బుక్‌లెట్ రూపంలో గడప గడపకు పంపే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. నేడు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న నారాలోకేష్‌కు ఉన్న మతిపోయినట్లు సవాళ్ళు విసురుతున్నారని నాలుగేళ్లలో జగనన్న చేసిన ప్రగతిని బుక్‌లెట్ రూపంలో ప్రజల వద్దకు తీసుకెళుతున్నాము.మీరుచేసిన అభివృద్ధి ఏమిటో ధైర్యం ఉంటే ప్రజలకు చెప్పండని సవాలు విసిరారు.

పీపుల్స్ సర్వేలో కోటి కుటుంబాలు తమ అభిప్రాయాల్ని నమోదు చేసుకొని జగనన్నకు అండగా ఉంటామనే భరోసా ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాలరాజు, వడ్లతాంగళ్ బాలాజిప్రసాద్‌రెడ్డి, జయశ్యాం, గుమ్మడి బాలకృష్ణయ్య, కోళ్ళూరుహరినాయుడు, ఢిల్లిబాబు, సుమతి, రేష్మేంద్రమణి, కోళ్ళూరుజయ, ధనలక్ష్మి, సుబ్బరాయులు, నాగభూషణం, గంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.

-వివేకానంద

# మాటలు కాదు.. చేతలు కావాలి!

'ఇందుగలడందులేడని సందేహం వలదు చక్రి... సర్వోపగతుండెందెందు వెతికి చూసినా అందెందే గలడు'..అన్నట్టు సర్వాంతరయామి ఉన్నాడో లేడో కానీ అవినీతి మాత్రం సర్వత్రా వ్యాపించింది, వ్యాపిస్తున్నది. దేశ వ్యాప్తంగా తెలుగురాష్ట్రాలతోసహా అనేకరాష్ట్రాలు పోటీపడి అభివృద్ధి కార్యక్రమాలవైపు నడుస్తూ లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ అభివృద్ధివైపు ముందుకు అడుగులు వేస్తున్న తరుణంలో అవినీతి కూడా అంతకు రెట్టింపుస్థాయిలో పెరుగుతున్నదేమోననే అనుమానం కలుగుతున్నది. దేశవ్యాప్తంగా పురోగాభివృద్ధికి పేద, బలహీనవర్గాల అభ్యున్నతికి ఇప్పటివరకు ప్రభుత్వాలు వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో దళారులు, అవినీతిపరులైన కొందరు అధికారులు, మరికొందరు రాజకీయనేతల ఖాతాల్లోకి చేరుకున్నాయో తెలియందికాదు. అవినీతి భరతం పడతాం, ఉక్కుపాదంతో అణచివేస్తాం, కూకటివేళ్లతో పెకిలివేస్తామని పాలకులు ఎంతఅరుస్తున్నా మాటలు తప్ప చేతలు లేవని, చేతకానితనాన్ని చాటి చెబుతూ అవినీతి ప్రబలిపోతున్నది. అప్పు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలతోపాటు ప్రజల నుండి పన్నుల రూపేణ వసూలు చేస్తున్న ధనరాశులు సైతం ఏమేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయోనన్నది భేతాళప్రశ్నగా మిగిలిపోతున్నది. అవినీతి విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని నాయకులు పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. మాటలైతే కోటలు దాటుతున్నాయి. పరిస్థితుల్లో అంతగా మార్పులు కన్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో అయితే అవినీతి ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నది.అసలు కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఇటీవల విపరీతంగా పెరిగిపోవడం కూడా ఇందుకు కారణమవుతున్నది. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకుల్లోనూ, మరికొందరు అధికారుల్లోనూ ఇది మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగి కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు, మరికొందరు రాజకీయ నాయకులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవ మర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల కోసం రాజకీయ నాయకులు తపన పడుతుంటే వచ్చే ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారో, తమకు అనుకూలమైన లాభదాయకంగా ఉండే పోస్టింగులు వస్తాయోలేదోననే ఆలోచనలో కొందరు అధికారులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సిద్ధాంతంతో రెండు చేతుల ఆర్జనకు ఎగబడుతున్నారు. ఇలాంటి ఆలోచనలే వారికి అడ్డమైన గడ్డి తినేందుకు ప్రోత్సహిస్తున్నాయి.దిగజారుతున్న మానవతా విలువలు, పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. నిఘా విభాగాలతోపాటు అవినీతిని నిరోధించేందుకు ఎన్ని శాఖలను ఏర్పాటు చేసినా అక్కడ కూడా నిజాయితీ, సమర్థత, అంకిత భావంతో పనిచేయగలిగిన అధికారులు కరవైపోతున్నారే మోననిపిస్తున్నది. అధికార పార్టీ నేతల పెదవుల కదలికలను బట్టే వారు పనిచేస్తున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. కీలకపదవుల్లో ఉన్న కొందరు అధికారుల అక్రమార్జనపై ప్రాథమిక దర్యాప్తు జరిపి ఆధారాలు లభించినా మరింత ముందుకు వెళ్లేందుకు అనుమతులు అంత సులభంగా రావడం లేదు. ఇలాంటి ప్రభుత్వ చర్యలు అవినీతిపరుల మనోధైర్యాన్ని మరింతగా పెంచుతున్నాయి. ఇందుకు రాజకీయాలు కూడా కొంత కారణం కావొచ్చు. తమ ఉనికిని కాపాడుకునేందుకు రాబోయే ఎన్నికల్లో అవసరమైన ఖర్చుల కోసం అవినీతిపరులైన కొందరు అధికారులను కొందరు రాజకీయ నాయకులు లాభసాటిగా ఉండే పదవుల్లో నియమించుకొని కాపాడు కుంటున్నారు. ఇటీవల రాజకీయ నాయకుల మధ్య కూడా అవినీతి ఆరోపణలు పరాకాష్ఠకు చేరుకున్నాయని చెప్పొచ్చు.అయినా రాజకీయ నాయకుల అండచూసుకొని ఈ అవినీతి అధికారులు బరితెగించిపోతున్నారు. రాజకీయ నాయకులపై ఆరోపణలు వస్తే రుజువు చేయండి, ఉన్న పదవులకు రాజీనామా చేస్తాం, రాజకీయ సన్యాసం చేస్తామంటున్నారు. కానీ అవినీతి రకరకాలుగా ఉంది. అందులో ఒక రకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఈ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత,ప్రస్తుత స్థితిగతులను బట్టి వనరుల తాహతులను బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, సాక్ష్యాలతోనో రుజువు చేయడం సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు ఇచ్చిన వారు తాము ఇచ్చినట్లు, తీసు కున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి అధికారులు కొంత కష్టపడాల్సి వస్తుంది. కానీ మరొక రకం అవినీతి ప్రజలందరి ముందు వికృత రూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఏదిఏమైనా అప్పులతోపాటు అవినీతి కూడా పెరిగిపోతున్నది. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి అప్పులు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు, ప్రజల ముక్కుపిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు దుర్వినియోగం అయితే భావితరాలు క్షమించరనే విషయం గుర్తుంచుకోవాలి.

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతవల్ల సంభవించలేదు. నోటి మాట ద్వారానే అవి సాధ్యం.



హిట్లర్

ఎల్లప్పుడూ ప్రశాంతత లభించాలంటే అన్నివేళలా మనస్సును అదుపులో పెట్టుకో.



బార్టడోస్ అడ్వకేట్

# ప్రజావాక్కు



## పార్కులు ఏర్పాటు చేయాలి

గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించ డానికి నలుమూలల పచ్చదనం నింపుతూ ఎన్నో పార్కులు నిర్మించడం శుభపరిణామం. మరోవైపు హరితహారం ద్వారా కాలనీలు, బస్తీలలో పార్కులు అభివృద్ధి చేస్తున్నారు. పిల్లలకు కాలక్షేపానికైనా, ఉపశమానికైనా పార్కులే శరణ్యం. పిల్లలతో కలిసి పార్కులకు వెళ్లడం పెద్దలకు సరదానే. వృద్ధులు సేద తీరడానికి, ప్రశాంతమైన వాతావరణంలో గడపడానికి వీలవుతుంది.హైదరాబాద్ మహానగరంలో పార్కులను వివిధ పేర్లతో ఏర్పాటు చేసి, అన్నిరకాల సౌకర్యాలు, వసతులు కల్పించినట్లే మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని అన్నరాయిని చెరువు గట్టును ఆధునీకరించి, చుట్టూ పచ్చదనం నింపితే నాగారం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినట్లు అవుతుంది. ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-కాయల నాగేంద్ర, నాగారం

## ప్రజాధనం దుర్వినియోగం

**అధికారంలోకి** వచ్చిన నాటినుంచి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేనంతమంది సలహాదారులను నియమించి వారికి కేబినెట్ హోదా, భారీ పారితోషికాలు చెల్లించడం జరుగుతున్నది. ఈ నియామకాలను న్యాయస్థానం తప్పుపట్టినా, ఇంకా నియమిస్తూనేఉన్నారు. అసలు ఎంతమంది సలహాదారులను నియమించారో వారి విధులేమిటో పాలకులకే తెలియని పరిస్థితి! వారు సలహాలు ఇచ్చింది లేదు. పాలకులు పాటించిందీ లేదు. ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడం పాలకులకు తగదు. కొంతమంది సలహాదారులు రాజ్యాంగేతర శక్తులుగా ప్రతి విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నారు. ఇది చాలా ప్రమాదకరం. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం వారి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఉల్లంఘనగానే భావించాలి. ఇప్పటికైనా ఆర్థిక భారం దృష్ట్యా ఈ సలహాదారులందరినీ తక్షణం తొలగించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పోంజీలపై ఉక్కు పాదం

**ఎంతో** మంది మదుపర్ల సొమ్మును దోచుకున్న పోంజీ యాప్‌లపై రిజర్వుబ్యాంకు, ఆర్థిక శాఖలతో కలిసి ఉక్కుపాదం మోపనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించడం హర్షణీయం. మదుపుదారులు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేముందు అధిక రాబడులు ఇస్తామంటూ చేసే ప్రకటనలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

-డిజె మోహన్ రావు, శ్రీకాకుళం జిల్లా

## పరిహారం ఏది?

**రాష్ట్రంలో** పిడుగుపాట్లకు అనేకమంది గ్రామీణ పేదలు ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రతి ఒక్కరికి ఏయే ప్రాంతాల్లో పిడుగులు పడవచ్చో ముందుగానే సంక్షిప్త సందేశాల ద్వారా తెలియపరిచేవారు. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జీవాలు కూడా మృత్యువాత పడుతున్న వార్తలువస్తున్నాయి. ప్రాణాలు పోగొట్టుకున్న, నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం లేకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పెన్షన్ కోత సరికాదు

**సామాజికపెన్షన్లలో** పెద్దఎత్తున కోతపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు పింఛనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయి. ప్రస్తుతం రెవెన్యూ అధికారుల నుండి అనర్హతా నోటీసులు అందుకున్నవారిలో అత్యధికులు పోషణ కోసం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడినవారే. ప్రభుత్వం ప్రతి నెలాఇస్తున్న కొద్దిపాటి మొత్తంతోవారి జీవనమంతా సాగిపోదు. కానీ వేన్నీళ్లకు చన్నీళ్లలా కొంత మేర ఊరట కలిగిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దానికి అనుగుణంగా లేవు.అనర్హతా నోటీసులు అందుకుంటున్నవారిలో అత్యధికులు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధకళాకారులు. తప్పుల తడికలుగా చేసిన అనేక సర్వేలే తాజాఅనర్హుల జాబితాకు ఆధారమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. అదేనిజమైతే సామాజిక పెన్షన్లు ఇవ్వడంలోని అసలు లక్ష్యమే దెబ్బతింటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

## దరఖాస్తుల నిర్లక్ష్యం

**తెలంగాణ** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వకార్యాలయాలలో అధికారులు ప్రజలనుండి తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారు. దరఖాస్తులోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.ప్రతిదరఖాస్తుకు రసీదులుఇవ్వాలి. ఫిర్యాదులను రిజిష్టర్‌లో నమోదుచేయాలి. పరిష్కరించాలి. పేదల మహిళలకు, వికలాంగులకు తగిన న్యాయం చేయాలి. మహిళ, వికలాంగుల చట్టాలను అమలుచేయాలి. వీరిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

# అమెరికా, చైనా మధ్య నలిగిపోతున్న పేద దేశాలు!

**నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోనీ కేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడంవల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతిచేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్‌చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

ప్రపంచ దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఒకవైపు ఏకైక అగ్రరాజ్యం, మరోపక్క ఐక్యరాజ్య సమితి, ఇంకొకపక్క రష్యా,చైనాలు, తృతీయ పేద దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా ప్రపంచ దేశాలను అదుపు చేయలేకపోతుంది. దానితో ప్రపంచ దేశాలను ముఖ్యంగా పేద దేశాలను ఆదుకొనే వారులేకుండా పోయారు. దీంతో కొన్ని దేశాలు తమ ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ఆర్థిక, ప్రాజెక్టుల రూపంలో సహాయాన్ని అందించేందుకు ముందుకొస్తున్నాయి. అదే సమయంలో మొత్తం ప్రపంచ దేశాలను కొవిడ్-19 ఆవహించడంతో కోట్లాది మంది జనం 2020 నుంచి2022 వరకు ప్రాణాలుకోల్పోయారు. అనంతరం ఆయా దేశాలు పలు కొరతలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో చైనా దాదాపు 15 ఆఫ్రికా,ఆసియా దేశాలకు ఆర్థిక సహాయం అందించింది. ప్రస్తుతం కూడా అందిస్తున్నది.ఐదు సంవత్సరాల తర్వాత చైనా తన అప్పులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తుంది. పేద దేశాలు తీసుకొన్న అప్పులు చెల్లించలేని నిస్సహాయక స్థితిలో ఉన్న దేశంలో భూమిని, ఆయా ప్రాంతాలను చైనా సహాయానికి బదులుగా ఆక్రమించుకొంటుంది. అలాంటి దేశాలలో ఆఫ్రికాలో కెన్యా, రువాండ, ఇతియోపియా లాంటి దేశాలు, ఆసియాలో శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, బర్మా లాంటి దేశాలలో చైనా తిష్టవేసి తమ యుద్ధ స్థావరాలను ఏర్పచటం, శిక్షణ పేరుతో చైనా శిబిరాలను నెలకొల్పడం చేస్తూ పేద దేశాలను పట్టిపీడిస్తుంది. గతంలో వలసవాదం, ప్రచ్ఛన్న యుద్ధాలు, ఆర్థికదోపిడీకి పాల్పడిన దేశాలు ఇప్పుడు చైనా క్రోనికేపిటలిజం విస్తరణ వాదానికి బలవుతున్నాయి.అమెరికా కూడా తన ఆధీనంలో ఉన్న దేశాలను పెంచి పోషించవలసింది పోయి ఆయా దేశాలను మధ్యలో వదిలేసి తనపని తాను చేసుకొంటూపోతున్నది. ఏకైక అగ్రరాజ్యం తృతీయ ప్రపంచ దేశాలను పోషించే స్థితిలో లేదు. అందుకే అఫ్ఘానిస్థాన్ నుండి అమెరికా వైదొలగింది. హాంకాంగ్ నుండి మధ్య ఆఫ్రికా దేశాల నుండి వైదొలగి ఆదేశాలను కష్టాలకడలిలో వదలి వేసింది.దానితో నియో-రిచ్ దేశాలు చేసే ఉగ్రవాదాన్ని, స్మగ్లింగ్‌ను, ఆయుధాల అమ్మకాలను ఆపలేకపోతూ వాటి మానాన వాటిని వదలివేయడంతో ఉగ్రవాద సంస్థల పరిపాలనలోకి అఫ్ఘానిస్థాన్ జారుకుంది. పాకిస్థాన్ దేశం డెన్ ఆఫ్ టెర్రరిజమ్‌గా మారి అన్నీ ఉగ్రవాద సంస్థలకుకేంద్రంగా మారింది. ఆఫ్రికా దేశాలలో ఉగ్రవాద వ్యవస్థలు ఐఎస్ఐఎస్‌ఐలు రాజ్యమేలుతూ పీడించి వేస్తున్నాయి. మయన్మార్ వంటి దేశంలో చైనా మిలటరీ నియంత పాలన సాగిస్తూ సూకీని ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాన్ని స్థాపించకుండా గత దశాబ్దకాలం పాటు నిరోధిస్తుంది. మారిషస్ లాంటి బలహీన దేశాలలోను, వియత్నాం లాంటి అమెరికా దెబ్బతిన్న దేశాలలో చైనా పెట్టుబడులు పెట్టి ప్రాబల్యాన్ని పెంచుకొంటుంది. చివరకు చైనా, రష్యాలు సౌదీ అరేబియా, ఇరాన్ లాంటి దేశాలకు ఆర్థిక, ఆయుధాల తయారీకి పెట్టుబడులు పెట్టి అదుపు చేస్తున్నాయి. అదే రీతిలో రష్యా తన ఆయుధ ఆధిక్య ప్రాబల్యంతో ఆయిల్ ఉత్పత్తిచేసే రష్యా ఫెడరేషన్ దేశాలను అదుపు చేయడానికి యుద్ధాలు చేసింది, చేస్తుంది. మరోవైపు అమెరికా బహుళత్వం పేరుతో ఉత్తర అట్లాంటిక్ దేశాలను కూడగట్టి తన ఆధిక్యతను చూపిస్తుంది. మరోవైపు ఇజ్రాయిలు అమెరికా మద్దతుతో సిరియా, లెబనాన్, ఈజిప్టుల మీద దాడులు చేస్తూ ఇజ్రాయిల్ తన సాంకేతికను చాటుకొంటూ ఇజ్రా



యిల్ క్రైస్తవ, ఇస్లాంమత కేంద్రంగా నున్న జెరూసలేమ్ ఆధిపత్యం కొరకు ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలో అమెరికా ఏకైక రాజ్యాంగా కొనసాగుతున్న మరో దేశాన్ని రెండో అగ్రరాజ్యంగా ఎదగనీయడం లేదు. అమెరికా ఆధిపత్యాన్ని చైనా అదుపు చేస్తూ రెండో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచ దేశాల మధ్యశక్తి సమతౌల్యం ఏ ఒకవర్గ దేశాల చేతుల్లో లేకుండా బహుళత్వంతో నడుస్తుంది. ఈస్థితి వలన పేద తృతీయ ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందులు, ఇరుకులను ఎదుర్కొంటున్నాయి. వాటిలో అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఆయిల్ సరఫరా కొరత, ఆహారపదార్థాల కొరత, నిరుద్యోగిత, తలసరి ఆదాయం తరుగుదల, క్రోనికేపిటలిస్టు టెండెన్సీ, ఆయుధ పరికరాలు, స్మగ్లింగ్, సాంకేతికతలోపాలను ఎదుర్కొంటున్నాయి. ఇవి అన్నీ కూడా రష్యా, ఉక్రెయిన్‌పై గత సంవత్సర కాల యుద్ధం సాగించుట, అమెరికా, రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించి అష్ట దిగ్బంధనం చేయడంతో తృతీయ ప్రపంచ దేశాలు కష్టాలను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, రష్యాతో ఉక్రెయిన్ పేరుతో యుద్ధం చేయడం వలన ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా ఆపగలిగింది. ఎప్పుడైతే ఐక్యరాజ్యసమితి అమెరికా ఆధీనం నుండి సడలిపోయిందో 31 దేశాల కూటమిని బలపరిచి అమెరికా తనకు రక్షణకవచంగా చేసుకొంటుంది. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం వలన ఆయుధపరంగా న్యూక్లియర్ ఆయుధాలు వాడుతానని పుతిన్ బెదిరిస్తున్నాడు.రష్యా చివరకు చైనాపై ఆయుధ దిగుమతుల కోసం ఆధారపడవలసి వచ్చింది. మరోవైపు ఉత్తర కొరియా న్యూక్లియర్ బాంబును ఉపయోగిస్తానని బెదిరిస్తుంది. తైవాన్ అమెరికా రక్షణలో కొనసాగుతుంటే తైవాన్‌ను ఆక్రమించుకోవాలని సైనిక విన్యాసాలు చేస్తుంది చైనా. తృతీయ ప్రపంచ దేశాలలో నిరుద్యోగం రోజురోజుకు అధికమవుతుంది. మైగ్రేషన్‌లు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా ఆహార కొరతతో అధిక జనాభా ఆకలి చావులను ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో ఆకలి చావులు అధికంగా ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు తృతీయ ప్రపంచ దేశాలలోని వనరులను కొల్లగొట్టి వాటిని వదిలివేయడంతో ఆదేశాలను ఆదుకొనేవారు కరవైనారు. దానితో తృతీయ ప్రపంచ దేశాలలో ప్రజలు పాలకులపై తిరుగుబాటు చేస్తూ తమ కడుపు మంటను చల్లార్చుకుంటున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా పేద దేశాల నుండి వనరులు వాడుకొని సహాయం అందించేది కానీ అధ్యక్షుడు ట్రంప్ కాలంలో చాలా దేశాల నుండి తన సైన్యాన్ని ఉపసంహరించుకోవడంతో అక్కడ పాలనాపరమైన సమస్యలు తీర్చేవారు లేరు. రష్యా అగ్రరాజ్యహోదా కోల్పోయిన అనంతరం ఇతర తృతీయ ప్రపంచదేశాలకు సహాయాన్ని అందించడం లేదు. దానితో పేద దేశాలు ఆయిల్ కొరతను ఎదుర్కొంటూ దిగుమతులకు తగిన విదేశీ మారకద్రవ్యం లేక ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నాయి. అగ్రరాజ్య సేనలను భరించలేక వాటిని ఆశ్రయించడం వదలుకున్నాయి. ఇలాంటి గడ్డు స్థితి డబ్ల్యూహెచ్‌ఓ, ఎఫ్‌ఎఒలు సహాయానికి ముందుకు వచ్చినా వాటికి నిధులు కొరత ఏర్పడడంతో ఏమీ చేయలేకపోతున్నాయి. నేడు పెద్ద రాజ్యాల మధ్య పోటీతత్వం కొరవడి ఆ దేశాలు పేద దేశాలకు సహాయాన్ని అందించడానికి వెనుకాడుతున్నాయి. ఇలాంటి బహుళత్వం గల ప్రపంచంలో తృతీయ ప్రపంచదేశాల స్థితి అగమ్యగోచరంగాఉంది. నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోనికేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడం వల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతి చేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్ చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరంఉంది.ఏదిఏమైనా తృతీయ పేదల దేశాలను సంక్షోభం నుండి బయటపడవేయాలి. ●

# జనావాసాల్లో సెల్‌టవర్లు అత్యంత ప్రమాదకరమా?

బి. మధుసూదన్‌రెడ్డి

శాస్త్ర సాంకేతిక ప్రగతి రథయాత్రలో నవ్య మానవుడు డిజిటల్ వలలో చిక్కి ఆధునిక జీవనశైలిలో మునిగి తేలుగుతున్నాడు. చరవాణి శరీరంలో మరో భాగమైంది. మొబైల్ లేకుండా క్షణమైనా గడవని దుస్థితికి చేరుకున్నాడు ఆధునిక నరుడు. సెల్‌ఫోన్ల వాడకం గ్రామీణ భారతావనికి కూడా పాకడంతో జనావాసాల నడుమ సెల్ టవర్లు వెలవడం సర్వ సాధారణమైంది. ఇండియాలో వాడబడే 1.2 బిలియన్ మొబైల్ వాడే వారు (ప్రపంచవ్యాప్తంగా 7.26 బిలియన్) 7.73 లక్షల మొబైల్ టవర్స్, 23.7 లక్షల బేస్ స్టేషన్లు ఉన్నట్లు అంచనా వేశారు. మొబైల్ వాడకం విపరీతంగా పెరగడంతో మరో లక్ష టవర్లు రాబోయే రోజుల్లో రానున్నాయని తేల్చారు. రేడియేషన్‌లలో ఎక్స్-రే లాంటి అయొనైజింగ్ వికిరణాలే కాకుండా సెల్‌టవర్స్ విడుదల చేసే రేడియో తరంగాలు లాంటి నాన్-అయొనైజింగ్ వికిరణాలు కూడా ఉంటాయి. సమీపాల్లో నివసించే ప్రజలకు సెల్ టవర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. పిల్లలు, పెద్దల శరీరాలకు సెల్‌టవర్ వికిరణాలు ప్రమాదమని, కణజాలంపై దుష్ప్రభావ కారణం అవుతున్నాయని తేలింది. సెల్‌టవర్ విడుదల చేసే రేడియేషన్ అధికంగా సోకిన ప్రజలకు పలు అనారోగ్యాలతోపాటు గ్లియోమా (నాళపు జీవకణాల కంతి) వ్యాధితో మెదడు కేన్సర్ కూడా వచ్చే అవకాశం అధికమని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిశోధనా విభాగం నిర్ధారించింది. టవర్‌కు 50 మీటర్లలోపు ఆవాసాలు కలిగిన వారి ఆరోగ్యం అతి ప్రమాదంలో పడుతున్నదని అంటున్నారు. సెల్ టవర్‌కు 50 మీటర్ల దూరంలో నివసించే ప్రజలు మైక్రోవేవ్ ఓవెన్‌లో 24 గంటలు ఉన్న దానితో సమానంగా రేడియేషన్ దుష్ప్రభావానికి లోనవుతారని నిర్ధారించారు. సెల్‌టవర్ల స్థాపనకు సంబంధించిన విషయాల్లో అభివృద్ధి



చెందిన దేశాలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ జనావాసాలకు దూరంగా నెలకొల్పుటకు అనుమతులు ఇస్తున్నారు. సెల్‌టవర్లు విడుదల చేసే రేడియో తరంగాల తీవ్రతతో సమీప ప్రజల మెదడుతోపాటు ఇతర సున్నిత కణజాలం దెబ్బతింటుందని వివరించారు. మెదడు, కేన్సర్‌తోపాటుగా నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చికాకు, చెవుల్లో శబ్దాలు, మతిమరుపు, తలనొప్పి, అజీర్ణం, తీవ్రమైన దురద, వేగంగా గుండె కొట్టుకోవడం, మైకం కమ్మడం, అలసట, తలపై జలదరింపు, శరీర ప్రతిచర్య మందగించడం, శారీరక బలహీనత, స్పెర్మ్‌కౌంట్, చలనశీలతలు పడిపోవడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. సెల్‌ఫోన్ వాడకం పెరిగినా మెదడువాపు, తలనొప్పి, వినికిడి సమస్య అనవసర ఆందోళన రుగ్మతలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బాలల్లో చిన్న సైజులో పుర్రె(స్కల్), మృదుకణజాలం ఉండడంతో రేడియేషన్ దుష్ప్రభావం అధికమని తెలుపుతున్నారు. టవర్ల రేడియేషన్ల కారణంగా చర్మ సమస్యలు కూడా వస్తాయి. విద్యాలయాలు, ఆస్పత్రులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు, క్రీడా మైదానాలకు అతి సమీపంగా సెల్‌టవర్లు ఉండడం శాశ్వతంగా అనారోగ్యకరం, అతిప్రమాదకరం, అతి ప్రమాదకర రసాయనాలైన సీసం, డిడిటీ, క్లోరోఫామ్, పెట్రోల్ వాయువాసనలతో కలిగి అనారోగ్యాలకు సమానంగా సెల్‌టవర్ రేడియేషన్ హానిని కలిగిస్తుందన్న విషయాలు భయాన్ని కలిగిస్తున్నాయి. సెల్‌టవర్లను జనావాసాలకు దూరంగా నెలకొల్పడం, సెల్‌ఫోన్ మాట్లాడే సమయంలో బ్లూటూత్ లేదా ఇయర్‌ఫోన్లు వాడాలని సూచిస్తున్నారు. నిద్రించే సమయంలో సెల్‌ఫోన్లను దూరంగా ఉంచడం సదా ఆరోగ్యదాయకం. సెల్‌ఫోన్‌ను మాట్లాడడం కంటే కూడా ఎక్కువగా ఛానళ్లలో వచ్చే కార్యక్రమాలను చూడడానికి వినియోగిస్తున్నారు. మాట్లాడడం తక్కువ, చూడడం ఎక్కువైపోయింది. మన జీవనశైలి సరళతకు దోహదపడుతున్న చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవాలి. జనావాసాల మధ్య టవర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదు. ఆవాసాలు దూరంగా టవర్లను ఏర్పర్చుకోవడం కనీస అవసరం అవుతున్నదని గుర్తుంచుకుందాం.●

# వారసత్వ కట్టడాల పరిరక్షణపై శ్రద్ధ ఏదీ?

డాక్టర్ గోవిందు సురేంద్ర

భారతదేశంలో వారసత్వ చారిత్రక కట్టడాలకు, ప్రాముఖ్యమైన స్థలాలకు కొదవలేదు. ప్రాచీన కాలంలోని చైనా, బౌద్ధ, హిందూ మతాలకు చెందిన వారసత్వ కట్టడాలు మధ్యయుగంలోని హిందూ ముస్లిం క్రైస్తవ మత కట్టాలను వైజ్ఞానిక, సాంస్కృతిక కోణంలో వారసత్వ సంపదగా గుర్తిస్తూ విశ్వ మానవీయతను చాటిన ఈ ప్రదేశాలను, వీటిలోని చారిత్రక విలువలను భావితరాలకు అందేలా చూడాలి. ప్రాచీన కాలానికి చెందిన ఎన్నో జైన, బౌద్ధ నిర్మాణాలు తమ ఉనికి కోల్పోయి అస్తవ్యస్తమైన చారిత్రక ఆనవాళ్లుగా ఇతర మతాలకు చెందిన నిర్మాణాలుగా గుర్తింపు పొందిన విధానం చరిత్ర సంస్కృతి పట్ల అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే.ఎన్నో చారిత్రక నిర్మాణాలు వివిధ కారణాలతో వివిధ రూపాలలో నేలమట్టం అయ్యాయని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రాచీన చరిత్ర పట్ల అవగాహన లేక ఎంతో ప్రాధాన్యం పొందిన కట్టడాలు, కళాఖండాలు కూడా కాల గర్భంలో కలిసిపోయాయి. విదేశీ దాడులలోని కొన్ని అన్యమతస్తుల పైశాచిక ఆనందంతో కొన్ని,వలస పాలనలో మన సంస్కృతి పట్ల గల నిర్లక్ష్యం వలన అనేక చారిత్రక కళాఖండాల రూపురేఖలు అస్తవ్యస్తమైనాయి. లార్డ్‌కర్జన్, విలియం బెంటింక్, చార్లెస్ విల్కిన్స్, విలియం జోన్స్, జేమ్స్ ప్రిన్సిప్, సి.పి.బ్రౌన్ మొదలగు ఐరోపా వారు కొంతవరకు భారత చారిత్రక సంపదను కాపాడుటకు కృషి చేశారు.అయితే మధ్యయుగంలో భారతదేశంలో ఇస్లాం మతం ప్రవేశించి వ్యాప్తి చెందిన ఫలితంగా ముస్లిం చక్రవర్తులు, అధికారులు నిర్మించిన అనేక కట్టడాలు నేడు మనకు కనబడుతున్నాయి. అయితే ఈ నిర్మాణాల్లో కొంత హైందవ సాంప్రదాయం ప్రభావం కూడా కనిపిస్తున్నది. అందుకే ఈ శైలిని ఇండో-ఇస్లామిక్ వాస్తుకళ అని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలను మతపరమైన కట్టడాలుగానే కాకుండా మౌలిక నిర్మాణాల దృష్టితో కూడా చూడాలి. మధ్యయుగ భారతదేశంలో వాస్తుశిల్ప కళలు ప్రాచీన భారతదేశ వాస్తుశిల్ప కళలను అనుసరించి నిర్మించినవి. అయితే 12వ శతాబ్దంలో మనదేశంలోకి వచ్చిన టర్కీలు నూతన పంథాలో నిర్మాణాలను మొదలు పెట్టారు. వీరు పర్షియా, అరేబియా, మధ్య ఆసియా శైలులను అనుకరించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీరి ముఖ్య నిర్మాణాలైన భవనాలలో, మసీదులలో, సమాధులలో డోమ్‌లు, కమానులు, మీనార్‌లను ఒక ప్రత్యేకతతో నిర్మించారు. ఈ నిర్మాణాలకు భారతీయత కూడా తోడుఅవడంతో నిర్మాణరంగ నిపుణులు, శిల్పుల, లేఖకుల మధ్య సాంస్కృతిక మార్పిడి జరిగి గొప్ప నిర్మాణాలకు అంకురార్పణ జరిగింది. ఢిల్లీ పాలకులు ఇక్కడ లభించే భారతీయ కళాకారులను, కూలీలను కట్టడాలకు విరివిగా ఉపయోగించుకొని ముస్లిం నిర్మాణాలలో వారి



సొంత శైలిని ప్రతిబింబింప చేశారు. ప్రాచీన భారతీయ జైన, బౌద్ధ, హిందూ కట్టడాల శిథిలాలను కూడా ఈ నిర్మాణాల కొరకు వాడుకొని ఉండవచ్చు. వీరితొలి నిర్మాణాల్లో ఢిల్లీలోని కువ్వత్, ఉల్ ఇస్లాం, కుతుబ్‌మీనార్ ముఖ్యమైనవి. అలాగే అజ్మీర్‌లోని అర్హై -దిన్-కా-జోన్ ప్రా మసీదు ముఖ్యమైనది. కుతుబ్‌మీనార్ సుమారు 72.5 మీటర్ల పొడవుతో ప్రారంభంలో 14 మీటర్ల వెడల్పుతో ఐదు అంతస్తుల ఎత్తైన భారీ నిర్మాణం. కుతుబ్ మీనార్ నిర్మాణానికి కుతుబుద్దీన్ 1200 సంవత్సరంలో ప్రారంభించి మొదటి అంతస్తును మాత్రం పూర్తి చేశాడు. ఈనిర్మాణాన్ని ఇల్ టుట్‌మిష్ 1230లో పూర్తి చేశాడు. ప్రపంచ వారసత్వ కట్టడాలలో చోటు సంపాదించుకొని భారతీయ కీర్తిని ప్రపంచం నలుదిశలా చాటుతున్న మన వారసత్వ సంపదను కాపాడుకోవడం మన ముందున్న పెద్ద సవాలు. భారతీయ వాస్తుకళా రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారసత్వసంపద పరిరక్షకులు, చరిత్రకారులు, సాంప్రదాయ నిర్మాణరంగ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో చారిత్రక ప్రసిద్ధి, విశిష్టత కలిగిన మనదేశ నిర్మాణాలు యునెస్కోద్వారా ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు కొరకు, గుర్తింపు కొరకు కృషి చేయడం ప్రభుత్వాల నైతిక విధి. వారసత్వ చారిత్రక కట్టడాలను కూడా వివాదాస్పదం చేయడం దేశ సమగ్రతకు ఐక్యతకు చాలా ప్రమాదకరం. పాఠశాల, కళాశాల స్థాయిల నుంచే భారతదేశం వారసత్వం దాని విశిష్టత గురించి, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కొరకు ఏర్పడిన సంస్థల గురించి, వాటి చట్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రభుత్వాల నైతిక బాధ్యతను విస్మరించకూడదు. విశ్వవిద్యాలయాల స్థాయిలో పరిశోధనలకు నిధులు మంజూరు చేసి సామాజిక శాస్త్రాల అధ్యయన ప్రాధాన్యతను గుర్తించి, కళాశాల స్థాయిలో వివిధ చారిత్రక కట్టడాలను, స్థలాలను సందర్శించే విధంగా సిలబస్ కరిక్యులంలో పొందుపర్చి అమలు చేయగలిగితే నేటి విద్యార్థులకు మన వారసత్వం మీద అవగాహనను కలిగించి వారిలో మానసిక వైజ్ఞానిక ఆలోచనలను పెంపొందించగలం. చరిత్రను ఊహాజనితమైన శాస్త్రంగా భావించి ఖచ్చితమైన సమగ్రమైన భారత దేశచరిత్రను అభ్యసించకపోవడం వలన మన మూలాలను మనం మరచి మత మౌఢ్యం తలకెక్కించుకొని దేశ సమగ్రతకు ఆటంకం కలిగించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఎంతో ప్రకృతి సహజ వైవిధ్యభరితమైన మనదేశ వారసత్వ స్థలాలను, పార్కులను, జంతుసంరక్షణ ప్రదేశాలను, పర్వతశ్రేణులను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలి. దేశంలోని కొన్ని వారసత్వ నగరాలు, కాలుష్య కోరలలో చిక్కుకొని జనజీవనం ఆరోగ్యంపై దుష్ప్రభావం కలిగి ఆరోగ్యకరమైన జాతి నశించిపోయే ప్రమాదం ఉన్నది. భారతదేశంలోని చారిత్రక కట్టడాలు, సందర్శన స్థలాలను, వాటి ప్రాముఖ్యతను వివిధ రూపాలలో ప్రజలకు చేరవేసే స్వచ్ఛంద సంస్థలకు, చరిత్ర సాంస్కృతిక ప్రేమికులకు వారసత్వ కళాకారులకు మరింత ప్రోత్సాహం కలిగించేలా ప్రభుత్వాలు నిధులు మంజూరుచేయాలి. అలాగే వారికి వివిధ మార్గాల ద్వారా ఉపాధి మార్గాలను కల్పించాలి. మన పూర్వీకులు మనకు ఎంతో ఘనమైన చారిత్రక, సహజ వారసత్వ సంపదను మనకు అందించారు. మనం కూడా మన భావితరాలకు వాటిని అందించాల్సిన అవసరం ఉన్నది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఈఓగా శిరీష నియామకం



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

బురుజుపేటలోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా విశాఖపట్నం జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష నియమితుల య్యారు ఇంతవరకు ఈవోగా పనిచేస్తున్న కె.రమేష్ నాయుడు కృష్ణా జిల్లా తిరుపతమ్మ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా బదిలీ అయ్యారు. సహాయ కమిషనర్ బాధ్యతలను శిరీష నిర్వహిస్తారు గత ఏడాది జూలై 1 నుంచి ఈ ఏడాది మార్చి 29 వరకు ఆమె కనకమహాలక్ష్మి ఆలయ ఈఓగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆలయ ఆదాయం పెంపు, భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు శ్రీ అమ్మవారి మిగతా 7లో


## పెదగదిలిలో నూతన బస్‌షెల్టర్‌కు
# స్థల పరిశీలన చేసిన నగర మేయర్ గొలగాని



7లో

## 2030 నాటికి ప్రపంచ మూడో
# అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఈ దశాబ్దం చివరికల్లా (2029-30) ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరిస్తుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయానికి సంబంధించి అనేక అంశాలు వివరించారు. దేశంలోని కార్మికులు, కర్షకులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీష్ ధంఖడ్ ఓ సమావేశంలో అన్న మాటలు నిజమవుతాయని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థలు సైతం ధ్రువీకరిస్తున్నాయన్నారు. సాంకేతికపరిజ్ఞానం ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలను వారి ముంగిట్లోనే మిగతా 7లో

# సంక్షేమానికి స్ఫూర్తిదాయకం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్





7లో

# దేశాన్ని కాపాడుకుందా... గిరిజన చట్టాలు, హక్కులను రక్షించుకుందాం..

## బహిరంగ సభలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు






అరకులోయ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం అని, అలాగే గిరిజన హక్కులను చట్టాలను రక్షించుకుందామని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. మంగళవారం అరకులోయలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో బివి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసులకు రాజ్యాంగంలో కల్పించిన అనేక చట్టాలను హక్కులకు భంగం మిగతా 7లో

## మీ హయాంలో ప్రజలకు చేసిన సంక్షేమాన్ని బుక్లెట్ రూపంలో
# గడప గడపకు పంపగలరా : ఆడారి ఆనంద్‌కుమార్



6లో

## రైతన్నకు సంపూర్ణ మద్దతు : ఎంపీ విజయసాయిరెడ్డి 7లో

## 33 లక్షలతో పలు అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేసిన నగర మేయర్ గొలగాని



7లో

# మానవతా విలువలకు పట్టం కట్టే పరిపాలన అందిస్తున్న జగన్

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





7లో

# జాతీయ స్థాయిలో రినైల్‌కు మరో కీర్తి పురస్కారం

## -రినైల్‌కు ఇస్పాత రాజ్‌భాషా సమ్మాన్-1వ బహుమతి ప్రదానం




విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

రినైల్ ఉక్కు మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నుంచి 2021-22 సంవత్సరానికి గాను ఇస్పాత్ రాజ్‌భాషా సమ్మాన్ మొదటి బహుమతిని పొందింది. అతుల్ భట్ సిఎండి రినైల్ నిన్న శ్రీనగర్‌లో జరిగిన హిందీ సలాహ్కార్ సమితి సమావేశంలో ఉక్కు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులసేత నుంచి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంరతి ఫగ్గన్ సింగ్ కులస్తే రినైల్ హిందీ ఇన్-హౌస్ మ్యాగజైన్ రాష్ట్రీయ ఇస్పాత్ సుగంధ్ మొక్క మార్చి సంచికను కూడా విడుదల చేశారు. ఆర్ఐఎన్ఎల్ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని జిఎం (రాజభాష) అడ్మిన్ ఇంచార్జి లలన్ కుమార్ రినైల్ సంస్థలో హిందీని సమర్థవంతంగా అమలుచేయడంలో చేసిన విశేష కృషిని ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఇ-టూల్స్ ఇ-ఆఫీస్ శిక్షణ, ప్రచురణలు మొదలైన వాటి ఉపయోగం కోసం రినైల్ చేపడుతున్న వివిధ కార్యకలాపాలను హిందీ సలాహ్కార్ సమితి సభ్యులు అభినందించారు. జాతీయస్థాయిలో మిగతా 7లో

## పేదలకు అందుబాటులో
# విద్య, వైద్యం ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం : మంత్రి విడదల రజని

కోటి 22 లక్షలతో నిర్మించిన యూపిహెచ్‌సీని ప్రారంభించిన మంత్రి
-రాష్ట్రంలోరూ. 399 కోట్లతో 525 యూపీహెచ్‌సీల నిర్మాణం



6లో

# జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మను కలిసిన కె కె రాజు





విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఇటీవల జీవీఎంసీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన సిఎం సాయికాంత్ వర్మను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి వెళ్ళి కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలి, కార్పొరేటర్లు సాడి పద్మరెడ్డి, ఆళ్ళ లీలావతిశ్రీనివాస్, పి ఉషశ్రీ, కంటిపాముకామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజని కె వియన్ శశికళ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు ఇంచార్జి నీలి రవి, పీలా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి





7లో

## పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



పాడేరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం హుండీ కార్యక్రమం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో మంగళవారం ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి ఏప్రిల్ నెల వరకూ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వివిద ప్రాంతాల నుంచి వచ్చినభక్తులు హుండీలో వేసిన కానుకలు,బంగారం,వెండి తదితర వాటిని ఆలయ కమిటీ లెక్కించింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో సభ్యులు కొట్టగుల్లి రామారావు,బాబురావు, ఉప్పల వెంకటరత్నం, ధర్మారావు, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, సత్యమోహన్,కొట్టగుల్లి రమేష్‌నాయుడు, ముకుందరావు, సూరిబాబు, రాజబాబు,కొట్టగుల్లి పోతురాజు,బాలన్నమాస్టార్,బొడ్డేటి వరలక్ష్మి,జవ్వాది త్రినాధ్,లకే శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన చింతలవీధి శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు

పాడేరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



పాడేరు మండలం చింతలవీధి శ్రీమోద కొండమ్మ అమ్మవారి మూడు రోజుల ఉత్స వాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. చింతలవీధి జంక్షన్‌లో సతకంపట్టు వద్ద కొలువుదీరిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, ఘటాలకు, అమ్మవారి పాదాలకు ఉత్సవ కమిటీ అధ్యక్ష,ప్రధాన కారక్యదర్శులు, స్థానిక సర్పంచ్,ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి సతకంపట్టు నుంచి బయటకు తీసి ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,ఘటాలను బయటకు తీసి శిరస్సుపై పెట్టుకొని ఊరేగింపుగా నిర్వహించారు. సతకం పట్టు నుంచి అడారిమెట్ట జంక్షన్ వరకూ అక్కడ నుంచి చింతలవీధి జంక్షన్ మీదుగా భక్తులతో భారీ ఊరేగింపుగా మందుగుండు సామాగ్రి కాల్చుతూ నేల వేషాలు, ధింసా నృత్యాలతో అమ్మవారి ఆలయం వరకూ తీసుకువచ్చి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను, ఘటాలను ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో ప్రతిష్టించారు.ఉత్సవాలు మూడు రోజులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ కమిటీ నిర్వహించింది.దీంతో మూడు రోజుల చింతలవీధి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.అమ్మవారి ఘటాలు,ఉత్సవ విగ్రహం,పాదాలు శిరస్సుపైపెట్టుకొని ఊరేగించిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీలకంఠం,చింతలవీధి సర్పంచ్ వంతల సీత,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు నాగు, ప్రధాన కార్యదర్శి సతకశివ,కార్యదర్శి గోవింద్,ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్.కృష్ణ,కులాయప్ప,ఉల్లి సింహాచలం, డి.అప్పారావు,కాంతారావు,డి.శ్రీను,అల్లాడ నాగేష్,బ్రహ్మాజీ,డి.చిట్టిబాబు,కిముడు సుబ్బారావు,శోభ నూకన్నదొర, ఎం.శ్రీను,చింతలవీధి 16 ఫ్రెండ్స్,ఎంఎం యూత్ అమ్మవారి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## 67వ వార్డు జోగవానిపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు

గాజువాక, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



జగనన్నే మన భవిష్యత్తు ఆఖరి రోజు కార్యక్రమం 67వ వార్డు జోగవాని పాలెం సచివాలయం ఏరియాలో పూర్తి చేయడం జరిగింది. కార్యక్రమం లో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందుతున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అచ్చంనాయుడు, చిత్రాడ అప్పారావు, అన్నపూర్ణ, జోసఫ్, వెంకటేష్, పల్లా పెంటారావు, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో విద్య, వైద్యం ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం : మంత్రి విడదల రజని

### కోటి 22 లక్షలతో నిర్మించిన యూపిహెచ్‌సీని ప్రారంభించిన మంత్రి
### -రాష్ట్రంలోరూ. 399 కోట్లతో 525 యూపీహెచ్‌సీల నిర్మాణం



లంకెలపాలెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదలందరికీ కార్పొరేటర్ విద్యా వైద్యాలు అందుబాటులో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. మంగళవారం జీవీఎంసీ పరిధిలోని లంకెలపాలెంలో కోటి 22లక్షల 97వేలతో నిర్మించిన అర్బన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. నాడు-నేడు పథకంలో రూ.399 కోట్లతో రాష్ట్రంలో 525 యూపీహెచ్‌సీలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రంలో ఏడుగురు సిబ్బంది ఉంటారని 38వేల మందికి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. చికిత్సకు 172 రకాల ఔషధాలు సరఫరా చేస్తారని ఎక్స్పైరేటెడ్ అయినవాటి స్థానంలో వెంటనే కొత్త వాటితో భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అందరికీ నాణ్యమైన, మెరుగైన వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రాముఖ్యతనిస్తూ ముఖ్యమంత్రి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అందరి సంక్షేమానికి నవరత్నాల ద్వారా చేయూతనిస్తున్నట్లు చెప్పారు. పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ, డీఎంఅండ్‌హెచ్‌ఓ. డాక్టర్ హేమంత్, స్థానిక కార్పొరేటర్ బల్లపు వరలక్ష్మీప్రసాద్, 79వ వార్డు ఇంచార్జి ఆళ్ళదొండ మహాలక్ష్మీనాయుడు, సుందరపు అప్పారావు, సాలాపు సంతోష్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు చోడవరం క్రీడాకారుడు

చోడవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



స్టేట్ సీనియర్ ఉమా చాంపియన్‌షిప్ పోటీలలో వరుసగా మూడోసారి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న పుల్లేటి గణేష్ ఈ నెల 22, 23 తేదీలలో గుంటూరు నల్లపాడులో జరిగిన తొమ్మిదవ స్టేట్ సీనియర్ ఉమా చాంపియన్‌షిప్ పోటీలలో విశాఖ చోడవరం మండలానికి చెందిన పుల్లేటి గణేష్ 60కేజీల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. వరుసగా మూడు సంవత్సరాలు పాటు విజేతగా నిలిచాడు. మే 13 నుంచి 20వ తేదీ వరకు పూణే మహారాష్ట్రలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఏపీ ఉమా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మోహన్ ముత్యాలరావు తెలిపారు. విజేతను ఏపీ ఉమాఅసోసియేషన్ అధ్యక్షుడు బాపిరాజు ఉపాధ్యక్షుడు నరసింహారావు ట్రెజరర్ అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు నేషనల్ టెక్నికల్ రిఫరీ వెంకటేష్ తదితరులు అభినందించారు.

## స్వయంభూ విఘ్నేశ్వర ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ



చోడవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 19వ రోజు మజ్జిగ పంపిణీ లో భాగంగా తోట కృష్ణారావు ఆర్థిక ప్రోత్సాహంతో మానవసేవయే మాధవ సేవ అను శుభసంకల్పంతో బాటసారులకు విద్యార్థులకు వృద్ధులకు మజ్జిగ వితరణ చేశారు. కార్యక్రమంలో వద్దాది నరసింహమూర్తి పంతులు, వర్షుల ప్రకాశరావు, ఆలయ ప్రధాన అర్చకులు దలపతి తదితరులు పాల్గొన్నారు.

## కాలువను మూసేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

చోడవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



పూర్ణ థియేటర్ పక్కనే వున్న కాలువను అక్కడ వున్న డిస్పోజల్ షాప్ యజమాని దౌర్జన్యంగా మూసివేయడంతో మురికినీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. వెంటనే అధికారులు చర్యలు చేపట్టి డిస్పోజల్ షాపు యజమానిపై చర్యలు చేపట్టాలని రోడ్డుపై నడుస్తున్న పాఠశాలకు వెళ్తున్న స్కూలు విద్యార్థులకు మరియు పాదచారులు మరియు అక్కడ నివాసమున్నటువంటి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. వెంటనే సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఎం మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాద కనకమహాలక్ష్మి మరియు అక్కడ నివాసమున్నటువంటి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పంచాయితీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయమై పంచాయితీ కార్యనిర్వాహణాధికారి నారాయణరావును వివరణ కోరగా సమస్యను చూసి పరిశీలించి ఎవరికి ఇబ్బంది లేకుండా పని మొదలు పెట్టాలని కాంట్రాక్టరుకు సూచించినట్లు చెప్పారు.

## మీ హయాంలో ప్రజలకు చేసిన సంక్షేమాన్ని బుక్లెట్ రూపంలో గడప గడపకు పంపగలరా: ఆడారి ఆనంద్‌కుమార్

గాజువాక, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగనన్న చేసిన మంచిని ధైర్యంగా ప్రతీ గడపగడపకు వెళ్లి వివరిస్తున్నాము అదే నువ్వు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు చేసిన సంక్షేమాన్ని బుక్లెట్ రూపంలో గడపగడపకు పంపే ధైర్యం ఉందా చంద్రబాబు నాయుడు అంటూ ఎంఎస్ ఎంఇ డీసీ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సవాల్ విసిరారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ప్రతీ గడపలో హారతులు పడుతూ పూల వర్షంతో స్వాగతం పలుకుతున్నారని ఆయన అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయం పై శ్రీహరిపురంలో గల్లా ఫంక్షన్‌హాల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పీపుల్ సర్వేలో కోటి కుటుంభాలు తమ అభిప్రాయాన్ని నమోదు చేసుకున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగనన్న చేసిన మంచిని బుక్లెట్ రూపంలో ప్రజలకే వివరించామన్న ఘనత జగనన్నకి సొంతం అన్నారు. చంద్రబాబునాయుడు ఈ మద్య కాలంలో జగనన్న పని అయిపోయిందని తెగ సంబరపడిపోతున్నాడు అని రానున్న 2024ఎన్నికల్లో అఖండ మెజార్టీతో జగనన్న మళ్లీ సీఎం కుర్చీలో కూర్చోపెట్టడానికి ప్రజలందరూ సిద్దంగా ఉన్నారని విషయాన్ని గ్రహించలేకపోతున్నాడు అని ప్రజలందరూ చంద్రబాబునాయుడు అబద్దపు మాటలను నమ్మే పరిస్థితిలో లేరని ఎంతుకంటే రాష్ట్రంలో ప్రతీ కుటుంభానికి సంక్షేమ పథకం అందజేస్తూ ప్రజల కుటుంభాల్లో సంతోషం నింపుతున్న ఒకే ఒక నాయకుడు మా జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అలాగే విశాఖలో పశ్చిమనియోజకవర్గంలో గల 30సంవత్సరాలుగా అధికారం లో ఉన్న టీడీపీ అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ప్రతీ కొండవాలు ప్రాంతాలకు డ్రైనేజీలు, మెట్ల మార్గాలు, సీసీ రోడ్లు వేయించామని టీడీపీ వాళ్లు అభివృద్ధి చేసి ఉంటే ఈ రోజు మాకు అభివృద్ధి చేయాల్సిన పని ఉండేది కాదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కలిదిండి బద్రీనాధ్, పీవీ సురేష్, గుండపు నాగేశ్వరరావు, పుర్రె సురేష్‌యాదవ్, పిల్లా కన్నబాబు, దాడి సత్యనారాయణ, భశెట్టి గణేష్, సోమాదుల సురేష్, చుక్కా వరలక్ష్మి, రమణియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానం నెరవేర్చిన జగన్‌కు కృతజ్ఞతలు

### జగన్ చిత్రపటానికి కాంట్రాక్టు ఉద్యోగులు పాలాభిషేకం



నక్కపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ విషయంలో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకుంటూ కార్యాచరణ ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ కాంట్రాక్టు ఉద్యోగులు నక్కపల్లి మండలం గొడ్డిచెర్ల ప్రాధమికవైద్య ఆరోగ్యకేంద్రం వద్ద మంగళవారం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా కాంట్రాక్టు ఉద్యోగుల ధీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్య జీఓనెంబర్ 27ను సవరణ చేసేందుకు సజ్జలరామకృష్ణారెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చినందుకు వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. హెల్తు అసిస్టెంట్లు దాక్షారపు చక్రవర్తిప్రసాద్, ఆనంద్‌రవికుమార్, జివిరమణ, పార్మసిస్టు కుమారి తదితరులు పాల్గొన్నారు.

### దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియా వ్యాధిని
## పూర్తిగా రూపుమాపుదాం - వైద్యాధికారి కిషోర్‌కుమార్

నక్కపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని నక్కపల్లి మండలం గొడ్డిచెర్ల పిహెచ్‌సి సిబ్బంది, గ్రామప్రజలచే మలేరియా వ్యాధులపై అలాగే నివారణపట్ల అవగాహనా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. గొడ్డిచెర్ల పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ దోమలను నివారించి అంటువ్యాదులను తరిమికొడదామని పరిశుభ్రతపై ప్రతిఒక్కరూ శ్రద్ధ వహించి దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియావ్యాదిని పూర్తిగా రూపుమాపుదామని అన్నారు. ఆరోగ్య భోదకుడు ఎంఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ కీటకవ్యాధుల నియంత్రణ కార్యక్రమం దోమల పెరుగుదలను అరికట్టి ఫ్రైడే డ్రేడే కార్యక్రమం తద్వారా దోమల ద్వారా వ్యాప్తిచెందే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా మెదడు వ్యాపు, బోదవ్యాది వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందని అందుకుగాను ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు శ్రీనివాస్, రామకృష్ణ, పిహెచ్‌ఎన్ శ్రీను, విలీలాకుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీను, బిసత్యనారాయణ, బిమెర్సీరాణి వీరితోపాటు హెల్తు అసిస్టెంట్లు దాక్షారపు చక్రవర్తిప్రసాద్, ఆనంద్‌రవికుమార్, జివిరమణ, పార్మసిస్టు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళనిర్మాణంపై అధికారులకు ప్రభుత్వం టార్గెట్ అయోమయంలో అధికారులు



పాయకరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

అర్హులైన లబ్దిదారులు అందరికీ ఇళ్ళస్థలాలు ఇప్పించాలన్న ప్రభుత్వం హామీ నెరవేరినప్పటికీ ఇచ్చిన ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు కట్టిఇస్తామని ప్రభుత్వం ఇచ్చినహామీ నెరవేరలేదు. ఇంటి నిర్మాణ సామగ్రీ విపరీతంగా పెరగడంతో ప్రభుత్వం చేసేదిలేక చేతులెత్తేసింది. లబ్దిదారులే ఇంటినిర్మాణం చేసుకోవాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ1లక్షా 80వేలు విలువచేసే సామగ్రీ నగదు ఒక్కొక్క లబ్దిదారునికి అందచేస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన సొమ్ములు పునాదికే సరిపోవడంతో అప్పుచేసి ఇళ్ళుకట్టేందుకు లబ్దిదారులు సహకరించడ ంలేదు. లబ్దిదారుల ఆర్థికపరిస్థితులు బట్టి కొంతమంది అప్పు ఇచ్చేందుకు ముందుకు రాకపోగా మరికొంతమంది తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇంటి నిర్మాణ విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. పిఎల్‌పురం గ్రామంలో సుమారు 1200 మంది పేదలకు ప్రభుత్వం ఇంటిస్థలాలు ఇచ్చింది. ఇందులో సగంమందికి పైగా లబ్దిదారులు ఇంటినిర్మాణాలు మొదలుపెట్ట లేదు. ఇంటి నిర్మాణాలు చేపట్టకపోతే ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు తిరిగి వెనక్కు తీసుకుని వేరేవారికి ఇస్తుందని విస్తృత స్థాయిలో ప్రచారం జరుగుతుంది. ఈ నేపధ్యంలో కొంతమంది భయపడి తక్కువధరలకు ఇళ్ళస్థలాలు అమ్ముకుంటున్నట్లు తెలిసింది. జగన్ ప్రభుత్వం ప్రతినిరుపేదకి ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో 80 శాతం ఇళ్ళస్థలాలు మాత్రం ఇచ్చారు. ఇళ్ళనిర్మాణ విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయడంతో లబ్దిదారులకు ఆర్థికస్థోమతులేక ఉన్నంతలో కొంతమంది నిర్మాణం చేపడుతున్నారు. ఈనేపధ్యంలో జగన్ ప్రభుత్వం 2024 ఎన్నికల నాటికి ఇచ్చిన ఇంటిస్థలాల్లో పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణాలు జరిగే అవకాశాలు కనిపించడంలేదు. ఒకప్రక్క హౌసింగ్‌అధికారులు ప్రభుత్వ ఒత్తిళ్ళకు తలొగ్గి లబ్దిదారులపై ఒత్తిడి తీసుకువస్తున్నప్పటికీ ఫలితం అంతంతమాత్రంగానే ఉంది. ఇదిలా ఉండగా హౌసింగ్ నిర్మాణాలపై లబ్దిదారులతో జరిగిన సమావేశంలో కొంతమంది లబ్దిదారులు ఇంటిపునాదులు పూర్తిచేసినప్పటికీ హౌసింగ్ అధికారులు బిల్లులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉన్న ప్రజాప్రతినిదులు హౌసింగ్ అధికారులను నిలదీయగా వారు చెప్పిన పేర్లు ఉన్న వారందరికీ బిల్లులు ఇచ్చేసామని రికార్డుల్లో చూపుతున్నారు. ఇదెక్కడి ఘోరమని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలపై భారీఎత్తున సొమ్ములు వెచ్చించాల్సిన అవసరం లేదని మీకు ఇచ్చిన స్థలాలు చాలా మంచిస్థలాలని తక్కువ బడ్జెట్‌తో అక్కడ ఇంటి నిర్మాణాలు చేసుకోవచ్చునని జెడ్పీటిసి లంకసూరిబాబు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే రూ1లక్షా 80 వేలు అలాగే గ్రూప్‌నుండి ఇచ్చే రూ35వేల సొమ్ములు కలిపి రూ2లక్షల 15వేలుకు మరో రూ1లక్ష లబ్ధిదారులు అదనంగా చెల్లిస్తే ఈమొత్తం సొమ్ముతో ఒక కాంట్రాక్టర్ ద్వారా ఇంటినిర్మాణం పూర్తిచేస్తామని లబ్ధిదారులు ఆసక్తిచూపించి ముందుకువస్తే కాంట్రాక్టర్లకు అప్పగిస్తామని కొంతమంది వైసిపినేతలు భరోసా ఇస్తున్నారు. ఇళ్ళస్థలం ఇచ్చిన ప్రభుత్వం, ఇచ్చిన హామీ ప్రకారం ఇంటినిర్మాణం కూడా పూర్తిచేసి పేదోడికి సొంతింటికల నెరవేర్చి చరిత్రలో నిలబడిపోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## వేసవి సందర్భంగా దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త





జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెవి.మురళీ కృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ముఖ్యంగా మిస్సింగ్‌కేసులు, సాధారణ మరణాలు (174సిఆర్‌పిసి) ఫోక్సో కేసులను సమీక్షించి, ఆయా కేసులలో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారనాలను సంబంధిత అధికారులను అడిగి తెల్సుకుని, త్వరితగతిన దర్యాపు పూర్తిచేయడానికి పలుసూచనలు చేశారు. మిస్సింగ్‌కేసుల, సాధారణ మరనాల కేసులు ఇతరనేరాలుగా పరిణామంచెందే అవకావంఉన్నందున దరా ్యప్తు అధికారి ప్రత్యేక శ్రద్దవహించాలన్నారు.పోక్సో కేసులను త్వరితగతిన దరా ్యప్తు పూర్తిచేసి నిర్ణీత సమయంలో చార్జ్‌షీట్ వేయాలన్నారు. గంజాయి కేసులల్లో ఉన్న నిందితులపై సస్పెక్ట్ షీట్లు ఒపెన్ చేయడం ద్వారా పిడియాక్టు నమోదు చేయడానికి చర్యలుచేపట్టాలన్నారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, తగాదాలు, రోడ్డుప్రమాదాల నివారణకు ఎన్‌ఫోర్స మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. వేసవికారణంగా రాత్రి సమయాల్లో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించడం, ఇంటి తలుపులు తెరచి ఆదమరిచి నిద్రించడం జరుగుతుందని, ఇదే అదనుగా దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. దొంగతనం జరగకుండా ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. రాత్రి పగలు గస్తీలలో అనుమానాస్పద వ్యక్తులను పిన్‌స పరికరం ద్వారా తనిఖీచేసి, సంబంధిత వ్యక్తికి నేరచరిత్ర తెలుసుకోవడం ద్వారా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్), పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి స్బడివిజన్ డిఎస్పీ మళ్ళమహేశ్వరరావు, పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీపి.శ్రీనివాసరావు, నర్సీపట్నం సబ్‌డివిజన్ డిఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, అప్పలనాయుడు, సతీష్ ఎస్సైలు భీమరాజు, రఘువర్మ, జిల్లా సిఐలు, ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పేటలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

పాయకరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పాయకరావుపేటలో మంగళవారం జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రజకులపేట పలుప్రాంతాలలో ఇంటింటికీ తిరిగి జగనన్న చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను వివరించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంకా ప్రజల అవసరాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు కూడా అడిగితెలుసుకున్నారు. ఎప్పుడు ఏఅవసరం వచ్చినా జగన్ తరుపున మేమంతా అండగా ఉంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి లంక సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరు శ్రీనివాస్, వైసిపి నాయకులు జగతాశ్రీను, ధనిశెట్టి బుజ్జి, కేశనకుర్తి సత్తిబాబు పాల్గొన్నారు.

## విద్యావిధానంలో లలిత కళలు ఒకభాగం కావాలి

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యావిధానంలో లలితకళలు కూడా ఒకభాగం చేసినప్పుడే విద్యార్థులకు భారతీయ సంస్కృతి మనకళలు ఆచారాలు వంటి వాటిపై పూర్తి అవగాహన పెంపొందించుకుంటారని నేషనల్‌స్కూల్ ఆఫ్ డ్రామా న్యూఢిల్లీ ప్రొఫెసర్ అభిలాష్‌పిళ్ళై అన్నారు. మంగళవారం పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమంలో భాగంగా సంస్థ విద్యార్థులతో పిళ్ళైమాట్లాడారు. మనసంస్కృతీ సాంప్రదాయాలు ఇతరదేశాలకు నేడు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. నేషనల్ స్కూల్‌ఆఫ్ డ్రామా న్యూఢిల్లీ నటి జిల్‌మిల్ హాజారికా మాట్లాడుతూ విద్యతో పాటు నాట్యం అభినయం తదితర రంగాలనందు యువత ఆసక్తిచూపాలని తద్వారా మనసాంప్రదాయాలను సంస్కృతిని భావితరాలకు అందించగలమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేటివ్ థియేటర్ డైరెక్టర్ తూముశివప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కెవీరాజు, డైరెక్టర్ హెచ్‌ఆర్ డాక్టర్ వివిఎస్‌బి బంగారాజు, వైస్‌ప్రిన్సిఫాల్ పెనుగొండ సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవం విఫలంపై ప్రభుత్వం బాధ్యత వహించాలి

## దేవదాయశాఖ మంత్రి రాజీనామా చేయాలి : విశ్వహిందూపరిషత్

సింహాచలం, ప్రభాతవార్త



స్థానిక కల్యాణమండపంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మఠమందిర్ రాష్ట్ర ప్రముఖ బండారి పాల్గుణరావు మాట్లాడుతూ సమావేశం ఉత్తరాంధ్ర ఒడిశా ప్రాంత హిందూ ప్రజల ఆరాధ్య దైవమైన ఇలవేల్పు అయిన శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి నిజరూప దర్శనం కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవర్తించిన తీరు హిందూ ప్రజలకు దేవాలయాలకు దర్శించేందుకు వెళ్లేందుకు భయభ్రాంతులకు కలుగజేసేట్టు మొన్న జరిగిన కార్యక్రమం రుజువు చేసింది. ప్రభుత్వ ఎత్తుగడలలో భాగంగా హిందూ ధర్మాన్ని రూపుమాపాలని చేస్తున్న కుట్రలలో భాగంగానే చందనోత్సవం నాడు రాజకీయ ప్రభుత్వ అధికారలు తీరు వారి నైజం వెలుగు చూసింది. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం ఏ ఆధ్యాత్మిక సంఘాలతో గాని పీఠాధిపతులతో గాని స్వామిజీలతో గాని చర్చలు జరపకుండా అనుభవజ్ఞులైన అధికారలు దేవాలయ అధికారలు సహాయ సలహాలను స్వీకరించకుండా రాజకీయ ట్రస్ట్ కమిటీ సభ్యులు జిల్లా రాజకీయ మంత్రుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించి భక్తులకు ఎన్నడూ మరచిపోలేనంతా విధంగా కష్టాలను తెచ్చిపెట్టారు. హిందూ ప్రజలు దేవాలయాలకు ఇస్తున్న ధనాన్ని దుర్వినియోగం చేశారు. ఏసి బస్సులు పేరుతో దోపిడి కొంత, కొండపై భాగానికి చేరుకునేందుకు భక్తులకు ఉచిత బస్సులు అనే నెపంతో మూడు గంటలసేపు బస్సులు దేవాలయానికి చేరకుండా భక్తులను ఇబ్బంది పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగపరచారు. మంచినీరు చిన్నారులకు పాలు, బిస్కెట్లు మజ్జిగ ప్రసాదాలు అందించే ఆధ్యాత్మిక సంస్థలకు సేవా సంస్థలకు ఎటువంటి అవకాశం కలుగజేయకుండా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండా ఈ కార్యక్రమ నిర్వహణ అధికారలు పెద్ద తప్పిదాం చేశారు. సంవత్సరానికి ఒక్కరోజు మాత్రమే నిర్వహించే స్వామివారి నిజరూప దర్శనానికి రాజకీయ నాయకులకు వి.వి.ఐ.పిలనే పేరుతో అంతరాయలం దర్శనం 1500 టిక్కెట్లుతో ద్వారం వద్ద నుండి దర్శనం 1000 రూపాయలు 300 రూపాయలు ఉచిత దర్శనం అని భక్తులు విభజించి భక్తులను ఇబ్బందికరం చేశారు. స్త్రీలకు వృద్ధులకు పిల్లలకు కనీస అవసరాలకు ఏర్పాటు చేయకుండా, గంటల తరబడి లైన్ కొనసాగించి ఇబ్బందికరం చేశారు. పోలీసు వారి వాహనాలు విచ్చలవిడిగా ఘాట్‌రోడ్డుపై భక్తుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను మూడు గంటలు సేపు నిలువరింప చేసి అంతేకాకుండా అర్చకులకు సైతం విధులకు హాజరు కానివ్వకుండా పోలీస్ అధికారాలు వ్యవస్థ చాలా ఇబ్బందులు పాలుచేసి వారు ప్రదేయపడే విధంగా వారిని అవమానపరిచారు. సుమారుగా 6 నెలల కాలం నుంచి తాత్కలిక ఈఓ ద్వారా వ్యవస్థను నడుపుతున్నరంటే ప్రభుత్వం నిర్లక్ష్యం తెలుసుతుంది. పూదిపెద్ద. శర్మ మీసాల రవీంద్ర పాల్గొన్నారు.

## చందనోత్సవం కార్ పాసులు, టికెట్లపై ఎంక్వైయిరీ



సింహాచలం, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి చందనోత్సవం లోపాలపై జాయింట్ కలెక్టరు విశ్వనాధ్ సారధ్యంలో కార్ పాసులు టికెట్లు, మజ్జిగ,మంచినీరు పాయింట్స్ ఎంక్వైయిరీ మంగళవారం ప్రారంభించారు. చందనోత్సవం ఎందుకు ఇలా జరిగింది. అదేవిధంగా సిసి కెమెరాలు చెక్ చేయాలి. చాలామందితో మాట్లాడి నాలుగు రోజుల్లో కలెక్టరుకు రిపోర్ట్ అందించడం జరుగుతుందని, అదేవిధంగా ఒక సాఫ్ట్‌వేర్ డెవలప్ చేశాం అన్ని, ఎన్ని టికెట్లు అందజేశారు. ఎన్ని కౌంటరులో అందజేశారు. అనే విషయం పూర్తిగా దర్యాప్తు చేస్తామని అన్నారు.

## మే28న అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలి : బుద్దనాగజగదీష్


అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ పార్లమెంట్‌కార్యాలయంలో మంగళవారం ఉదయం పార్లమెంట్‌కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు అధ్యక్షతనజరిగిన సమావేశంలో మాట్లాడుతూ మే 28వ తేదీన ఎన్టీఆర్‌శతజయంతి ఉత్సవాలు జిల్లాలో అన్నిగ్రామాల్లో నిర వ్వహించాలని సమావేశం తీర్మానించింది. జిల్లాలో ఉన్నప్రధానసమస్యలపై ప్రతివారం అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలు ముందుంచి పరిష్కరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలుచేయడానికి పార్టీశ్రేణులు సిద్దంగా ఉండాలని, అలాగే జిల్లాలో ఉన్నచక్కెర కర్మాగారాలువైసిపి ఇచ్చిన హామీ మేరకు ఆధునీకరణ చేయకపోతే ఆందోళన చేయడానికి, చెరుకు రైతులకు బకాయిలు, ఉద్యోగులుజీతాలు కార్మికులకుజీతాలు,చెల్లించే వరకు తెలుగుదేశం అండగా ఉంటుందని, మేనెలలో మహానాడుకుముందుగాజల్లాకమిటీఆధ్వర్యంలో మినీ మహానాడు నియోజకవర్గఇన్‌చార్జిలతో మాట్లాడి తేదీలు ప్రకటించడం జరుగుతుందన్నారు. రపతి మండలంలో ఇంటింటి సర్వేచేసి లబ్దిదారులసంఖ్య నిర్థారణ చేయాని,రాలేని వారికోసం తెలుగుదేశంపార్టీ పోరాటం చేస్తుందనివైసిపి మోసాలు బహిర్గతంచేస్తామని, 15రోజులకు ఒకసారి అనుబంధ సంస్థల కమిటీలతో సమావేశాలు,ప్రతినెల పార్లమెంట్‌కమిటీ సమావేశం, పార్టీకార్యక్రమాలు విస్తృత ప్రచారం చేయడానికి ప్రతి మండలంలో కార్యకర్తలను గుర్తించి వారికి తగిన శిక్షన ఇవ్వడానికి ప్రణాళిక సిద్దం చేస్తున్నామని నాగజగదీష్ ప్రధానకార్యదర్శి లాలం కాశీనాయుడు తెలిపారు. ఈ సకార్యక్రమంలో జిల్ల ఉపాధ్యక్షులు కరకసత్యనారాయణ, కూరందాసు నూకరాజు, బండా సన్నిదేవుడుచచల్లా నానాజీ, జిల్లాకార్యాలయ కార్యదర్శ ఎపిఎం సతయనారాయణజిల్లాఅధికార ప్రతినిధి నక్కపల్లిరాఘవ గొల్లురమణ కంద్రకోట చిరంజీవి, జిల్లాఆర్గనైజింగ్‌సెక్రటరీ ఎర్రా శెట్టివెంకటరమణ, రాజాన సూర్యానాగేశ్వరరావు, తుంపాల నాగేశ్వరరావు, పళ్ళ తాతారావు, సిదిరెడ్డిశ్రీనివాసరావు, వియ్యపు అప్పారావు, జిల్లాసెక్రటరీలు, వంకారమణ, కొండూరు మరిడయ్య ,గడ్డం వరహారాజమల్లు, ధనాల విష్ణుచౌదరి బొలిశెట్టి శ్రీనివాసరావు,మల్లగణేష్, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, కోట్నిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి స్ఫూర్తిదాయకం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం

### -పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్



అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలులో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. కొప్పాక గ్రమంలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంట అమర్నాధ్‌కు చిరునవ్వుతో స్వాగతం పలికారు. గ్రామంలోని ఎస్సీకాలనీలో ఇంటింటికి కుళాయిలు కావాలని స్థానికులు అభ్యర్థించడంతో మంత్రి అమర్నాధ్ వెంటనే స్పందించి పది నుంచి 15రోజుల వ్యవధిలో కొళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిఆర్‌నగర్‌లో పైపులైన్‌డ్రైన్లు, నిర్మించాలని కాలన నేతలు మంత్రి అమర్నాధ్‌ను కోరగా, వెంటనే వాటిని ఏర్పాటుచేయాల్సిందిగా వాటర్‌వర్క్స ఏఇని ఆదేశించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వమైనా ఇన్ని సంక్షేమ పథకాలను అమలుచేసిందా అని ప్రశ్నించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందాలన్న లక్ష్యంతో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటుచేసి, వారి ద్వారా లబ్దిదారులకు నేరుగా లబ్దిమొత్తాన్ని అందచేస్తున్న ఘనత జగన్మోహనరెడ్డిదేనన్నారు. కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. చాలాకాలంగా అపరిష్కతంగా ఉన్న అనేక సమస్యలను తాను ఎమ్మెల్యేగా భాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలా వరకు పరిష్కరించానని అమర్నాధ్ చెప్పారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని మంత్రి హామి ఇచ్చారు.

# ఆటోలో విశాఖ మేయరమ్మ

5వ పేజీ తరువాయి

కార్యక్రమాలూ ముగించుకుని విద్యుత్ వాహనంలో మళ్లీ తన క్యాంపు కార్యాలయానికి వెళ్ళిపోయారు. వారానికి ఒక్కరోజైనా అందరూ తమ వాహనాల్ని పక్కన పెట్టి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

**జీవీఎంసీ ఉద్యోగులు, అధికారులు తీరుపై ఆగ్రహం**



ఇదిలా ఉంటే మేయర్ ఆటోలో జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్నప్పుడు చుట్టుపక్కల భారీ స్థాయిలో ఉద్యోగులు, అధికారులు సిబ్బంది వాహనాలు పెట్టేయడంపై ఆమె మండిపడ్డారు. ఉద్యోగులు, అధికారులు తమ సొంత వాహనాల్ని వదిలి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని జీవీఎంసీ తీసుకున్న నిర్ణయాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ చుట్టూ ప్రభుత్వ, వివిధ శాఖల ఉద్యోగుల సొంత వాహనాలే ఉంటున్నాయని, జీవీఎంసీ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై అందరికీ బాధ్యత ఉండాల్సిందేనని గుర్తు చేశారు. జీవీఎంసీ చుట్టూ ఎటువంటి వాహనాలు కనిపించకూడదని సంబంధిత అధికారుల్ని మేయర్ ఆదేశించారు. వారంలో ఒకరోజు బస్సు, ఆటో, సైకిల్‌పైనే జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి ఉద్యోగులు చేరుకోవాలని అలా కాని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఏయూలో చైర్ ప్రొఫెసర్‌కు నిధులు అందించిన ఎంఆర్‌సి గ్రూప్

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ఎంఆర్‌సి గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి రాంబాబు నిధులను అందించారు. తమ సంస్థ పేరుతో ఏయూలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖను, చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సైతం చెక్ రూపంలో ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డికి అందజేశారు. సోమవారం ఉదయం వీసీ ప్రసాదరెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు. విద్యను అందించి తమ అభివృద్ధికి దోహదపడిన ఆంధ్ర విశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతి తనకు ఎంతో ఆనందాన్ని సంతృప్తిని అందిస్తోందని కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. వర్సిటీ అభివృద్ధిలో తామంగా భాగస్వాములం అవుతామన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఏయూలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఎంఆర్‌సి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ది కనకమహాలక్ష్మీ కో ఆఫ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబును వర్సిటీ తరపున వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జేమ్స్ స్టీఫెన్, పాలకమండలి సభ్యులు ఆంజేయవర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చినగదిలిలో సచిన్ జన్మదిన వేడుక

ఆరిలోవ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలోగల చినగదిలిలో సోమవారం గొంప ఎర్రాజీ ఆధ్వర్యంలో అజ్జు ఎలెవెన్స్ టీమ్ మరియు ఎస్ఎంకెసిసి టీమ్ సభ్యులు కలిసి సచిన్ టెండూల్కర్ 50వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. క్రికెట్ అభిమానులు, క్రీడాకారులందరూ కలిసి బర్త్‌డే కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ క్రికెట్‌కు దూరమైనప్పటికీ నేటికీ సమయం గడిచిన క్రికెట్ దేవుడిగా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా ఉంటున్నారని టీమ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జు మురళీ రఘు, ఒమ్మి వెంకీ, పీతల శ్రీను, పాను జాన్సన్, ఒమ్మి రాంబాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయి నాటక గ్రంథాలయ వార్షికోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

జగదాంబ, ఏప్రిల్ 24,ప్రభాతవార్త



రంగసాయి నాటక గ్రంథాలయం వార్షికోత్సవ గోడపత్రికను ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి ఆయన కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. రంగసాయి నాటకగ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్‌సాయి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.నాగేశ్వరరావు, గ్రంథపాలకులు జమ్మూ చిన్నారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశంలోనే తొలి నాటకగ్రంథాలయం విశాఖ నగరంలో ఉండడం మనకు గర్వకారణం అన్నారు. ఈ గ్రంథాలయాన్ని నాటిక అభిమాని నాటకప్రేమికులు, నటుడు బాదంగీర్‌సాయి ఎంతో శ్రమకోర్చి నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. 11 ఏళ్లలో 10 వేలకు పైగా నాటకపుస్తకాలు సేకరించడం సాధారణ విషయం కాదని కొనియాడారు. టీఎస్సార్ కాంప్లెక్స్‌లో గల రంగసాయి నాటకగ్రంథాలయంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు బాదంగీర్‌సాయి తెలిపారు. ఈ సందర్భంగా పురస్కారంఅందుకునే ప్రముఖ నాటక రచయితలు కొలికాల ప్రభాకరరావు, పిటి మాధవ్, దండునాగేశ్వరరావు, విశ్వనాథ్ గణపతిరావు, రావి నాగేశ్వరరావులను సత్కరిస్తున్నట్లు వివరించారు. వేడుకల్లో భాగంగా గురజాడ కన్యాశుల్కం లఘునాటకం, ఆంధేమ మాలు లేదు కొడుకు పేరు సోమలింగం హాస్య ప్రహసనం ఉంటాయని బాదంగీర్‌సాయి వివరించారు.

# సంగీత ప్రియులను ఓలలాడించిన ఎంటీఆర్ సినీ సంగీత విభావరి

జగదాంబ, ఏప్రిల్ 24,ప్రభాతవార్త



ఐదు వందలకు పైగా పలు భాషల్లో వేల చిత్రగీతాలు ఆలపించి ప్రపంచరికార్డు సాధించిన ఎం.త్రినాథరావు నెలకొల్పిన ఎంటీఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ సందర్భంగా గాయకులు ఎం.త్రినాథరావు జ్యోతి, ఎమ్మెస్ మాధవ్, అంబిక, ఎస్ఎస్ఎన్ రాజు, నాగలక్ష్మి,డా.కెఎల్‌రావు, ఎ.వి.ఎన్.శర్మ, ఎన్.నాగేశ్వరరావు పలు చిత్రగీతాలు శ్రావ్యంగా గానం చేసి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్ జాయింట్‌ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సుందర్‌వద్దీ, సోషల్ మీడియాగ్రూప్ అడ్మిన్ రవి, ఘంటసాల స్వర్ణోత్సవ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది బద్రినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవంలో భక్తులకు ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానంలో జరిగిన చందనోత్సవంలో భక్తులకు సరైన ఏర్పాట్లు చేయడంలో వైసీపీ ప్రభుత్వం దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ దేవాలయంలో ఉండికూడా భక్తులకు ఏర్పాట్లుచేయడంలో పూర్తిగా విఫలం చెందారని అనకాపల్లి టిడిపి అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరరావు విమర్శించారు. గతంలో అప్పన్నస్వామి చందనోత్సవానికి వివిఐపిలకు రూ.3వేలు నుండి 5 వేల రూపాయల వరకు టిక్కెట్లు కేటాయించే వారని, దానికిభిన్నంగా రెండు రోజులు ముందు 1500, 1000 రూపాయల టిక్కెట్లు బ్యాంకుల ద్వారా విక్రయించి అధిక ఆదాయాన్ని సమకూర్చుకున్నారన్నారు. 7 నుండి 8 కోట్ల ఆదాయం పైనే మంత్రులు దృష్టిపెట్టారన్నారని, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో విఫలమయ్యారని ఆగ్రహించారు. భక్తులపై ఉండి మంత్రులు బొత్స, కొట్టు, భక్తులపై ఎదురుదాడిచేశారని ఆరోపించారు. జక స్వరూపానంద సరస్వతి వైసీపీ ప్రభుత్వానికి అత్యంత సన్నిహితమైనవ్యక్తిగా అందరికి తెలిసిన విషయమే అయినప్పటికి ఆయనటి వ్యక్తి సింహాచలం దేవస్థానంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చేయడంలో గతంలో నెన్నడూ మాదిరేదని, ఇంత దౌర్భాగ్యమైన స్థితిగానికి బాధాకరమని ఆయనే స్వయంగా పత్రికలకు మీడియాకు సమాచారాన్ని ఇచ్చారన్నారు. భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేయడంకంటే దేవ స్థానం ఆదాయంపైనే మంత్రులకు దృష్టి ఉండని వారికి కావాల్సింది అదేనని స్పష్టమైనదని నాగజగదీష్ వ్యక్తం చేశారు. మంత్రులు దేవస్థానాన్ని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకునేందుకే నచ్చినట్లుగా, తాలూకాజిల్లాలో వారికి దర్శనాలు ఏర్పాటుచేయడంలో మునిగిపోయారని, సమాన్యా భక్తులకు చుక్కలు చూపించారని, కనీసం అవసరమైన మంచినీరు, పాలు లేక పసిబిడ్డల తల్లులు ఎండలో పలు ఇబ్బందులు పడ్డారని ఆవేదనను వ్యక్తం చేశారు. దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉండికూడా నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరించారని, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఇదే ముఖ్యమైన ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యమైనది నాగజగదీష్ పేర్కొన్నారు. వైసీపీ పెద్దలు, ముఖ్యమంత్రి హిందూ వ్యతిరేక విధానాలతో ప్రజల్లోవ్యతిరేకత పెరుగుతుందని గమనించి ఇలా చేస్తు విజయవాడ లేదని నాగజగదీష్ ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి మల్లగణేష్, బిసి సెల్‌నాయకులు దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగరం సచివాలయానికి రూ.16 కోట్ల సంక్షేమం లబ్ధి

## గడపగడపలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, ఏప్రిల్24, ప్రభాతవార్త

సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సోమవారం మాడుగుల మండలం సాగరం సచివాలయం పరిధిలోని సాగరం, దోర్ల సురవరం, వాడ పాడు గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అవి ప్రజలకు ఏ విధంగా దోహదపడ్డాయి, రానున్న రోజుల్లో ఈ పథకాలు కొనసాగించాలా అన్న అంశాలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా గత నాలుగు ఏళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా సాగరం సచివాలయం పరిధిలోని గ్రామాలలో గల 5128 మంది లబ్ధిదారులకు రూ. 16,46,49,973 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. రోడ్లు, కాలువల గురించి గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు స్పందించిన మాట్లాడుతూ గ్రామంలో అత్యవసర పనుల నిమిత్తం రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. వృద్ధులు, వికలాంగులను, దీర్ఘకాలిక వ్యాధి గ్రాస్తులను అప్యాయంగా పలకరించి ఆర్థిక సహకారం అందించిన డిప్యూటీ సీఎం, వాడవాడల ఉన్న సమస్యలు గుర్తించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 71 మంది లబ్ధదారులకు జగనన్న ఇళ్ళ మంజూరు చేసి ఉచితంగా విద్యుత్తు మీటర్లు పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు కోసం రూ.78 లక్షలు మంజూరు చేసినట్టు, అదనపు నీటి అవసరాల నిమిత్తం 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ కూడా నిర్మించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రన్ని పరిశీలించి చిన్నారుల సంరక్షణపై ఆయాలకు దిశా నిర్దేశం చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ ఏర్పాటు చేయాలని ఆదేశించి చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాత సాగరం గ్రామానికి రోడ్డు నిర్మాణనానికి ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. అలాగే డ్రైనేజ్, సీసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగల సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.25 లక్షలతో మన బడి నాడు -నేడు పనులకు మంత్రి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రిని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల జడ్పిటిసి కే.రమణమ్మ, ఎంపిపి వి.రామధర్మజ, ఎంపీటీసీ, ఎండిఓ మీనా కుమారి, తహశీల్దార్ పీవీరత్నం, పలువురు మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధమైన పల్లెల నిర్మాణం

## ప్రజలు భాగస్వామ్యం కావాలి -ఉత్తమ పంచాయితీలకు అవార్డులు : మంత్రి ముత్యాల నాయుడు

మాడుగుల, ఏప్రిల్24, ప్రభాతవార్త

జాతి పిత మహాత్మ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం, అంబేత్కర్ ఆశలు నెరవేర్చడానికి వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ దశలో భాగంగానే గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం, సేవల కొరకు సచివాలయాలు, రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, యువత కోసం డిజిటల్ లైబ్రరీలు, ప్రజల ఆరోగ్యం కోసం విలేజ్ క్లినిక్‌లు, మరీ ముఖ్యంగా స్వచ్ఛందంగా సేవల అందించేందుకు వాలంటీర్లు ఏర్పాటు చేసి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పంచాయతీ స్థాయిలో సుపరిపాలన సాగుతుందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గ్రామీణ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్న వివిధ పంచాయితీలు పలు క్యాటగిరిలో ఉత్తమ ప్రతిభ సాధించిన వాటికి అవార్డులు అందించడం అంటే ఆ పంచాయితీలకు మరింత బాధ్యత పెరిగిందని భావించాలన్నారు. మాడుగుల మండలంలో వివిధ కేటగిరిలో వాళ్ళు పంచాయితీలకు ప్రభుత్వ ప్రకటించిన అవార్డులను సోమవారం మంత్రి ముత్యాల నాయుడు అందజేసి మండల స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కారం పొందే విధంగా ఎదగాలన్నారు. సందర్భంగా సర్పంచులకు దిశా నిర్దేశం చేస్తూ తన తండ్రి గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పటి నుండి మారుమూల గ్రామమైన తారువను అభివృద్ధి చేసిన క్రమంగా ఆదర్శనీయమని, 1988 తను రాజకీయంగా వార్డు స్థాయి నుండి ఉపసర్పంచ్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపిపి, జెడ్పీటీసీ, శాసనసభ సభ్యుడిగా, ప్రస్తుత పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగా గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో గ్రామాల తాలూకు ప్రతి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకుని గ్రామాల అభివృధి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నానని అన్నారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ పంచాయితీ పురస్కారం -2023 ప్రధానం చేశారు. కేటగిరీల వారిగా ఎంపికైన పంచాయితీలకు ఆ శాఖ మంత్రి ముత్యాల నాయుడు చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. స్వయం సమృద్ధి కలిగిన గ్రామపంచాయితీగా మాడుగుల ఎంపికవుగా అవార్డును గ్రామ సర్పంచ్ కార్యదర్శికి అలాగే పిల్లల స్నేహపూర్వకకలిగిన పంచాయితీగా కే.వల్లపురం, పరిశుభ్రమైన హరిత పంచాయితీగా ఎం.కోటపాడు పురస్కారాలు దక్కించుకున్నాయి. నువ్వే ఇవేకాకుండా మహిళా స్నేహ పూర్వకం కలిగిన పంచాయితీగా అవరువాడ, నీటి సమృద్ధి కలిగిన పంచాయితీగా ఎం.కోడూరు, పేదరికం లేని పంచాయితీగా జంపిన, సుపరిపాలన కలిగిన పంచాయితీగా కేజీపురం, ఆరోగ్యకరమైన పంచాయితీగా అవరువాడ ఎంపిక అయ్యా అయ్యాయి. ఇవే క్యాటగిరిలో ద్వితీయ తృతీయ అవార్డులను కూడా పంచాయితీలు దక్కించుకున్నాయి. ఆయా పంచాయితీలకు మంత్రి ముత్యాల నాయుడు అవార్డు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక గడప కార్యక్రమం

## ప్రజల నుంచి అపూర్వ స్పందన

చోడవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



సమస్యల పరిష్కార వేదికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని చెప్పారు. సోమవారం చోడవరం మండలం గాంధీ గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారా నికి చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా ఈ గ్రామంలో అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి తెస్తామని, గ్రామ అవసరాలు దృష్టిలో పెట్టుకుని అత్యవసర కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. మరోపక్క అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అందించనంతగా సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెబుతూ అలాంటి వ్యక్తికి భవి ష్యత్తులో మరింత సహకారం అందిస్తే రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుబాటు లోకి వస్తాయని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# టి.నగరపాలెంకు ఉత్తమ పంచాయితీ అవార్డు

భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మంచి పాలనతో పంచాయితీ విభాగంలో భీమునిపట్నం మండలం, టి.నగరపాలెం గ్రామ పంచాయితీ రాష్ట్ర స్థాయిలో రెండవ ఉత్తమ పంచాయితీగా, పంచాయితీ విత్ గుడ్ గవర్నెన్స్‌లో విశాఖపట్నం జిల్లాలో మొదటి స్థానంకి ఎంపిక కావడం జరిగింది. విజయవాడలో జరిగిన పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డ్‌ని పంచాయితీ రాజ్ కమిషనర్ సూర్య కుమారి, అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ చేతులు మీదుగా ఉత్తమ పంచాయితీ సర్పంచ్ పొట్నూరు ఛాయగౌతమి చంద్రశేఖర్‌ని ఘనంగా సన్మానించి, అవార్డును ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న సర్పంచ్ ఛాయగౌతమి మాట్లాడుతూ మన గ్రామాన్ని ఉత్తమ పంచాయితీగా ఎంపిక చేసిన పంచాయితీ రాజ్ విభాగానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పింది. ఈ అవార్డ్ పట్లగ్రామస్తులు, నాయకులు, పెద్దలు, యువత అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన గ్రామం తరుపున మండల బీసీ సెల్ అధ్యక్షులు పొట్నూరు చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి శంకర్ జగన్నాధం పాల్గొన్నారు.

# ఎం.వి.ఐ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో వాహనాల తనిఖీలు

నర్సీపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నర్సీపట్నం శారద నగర్ బైపాస్ రోడ్లో రవాణా శాఖ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వాహనాలు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడుపుతున్న వాహనదారులపై కేసులు నమోదు చేసి, బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని లేని పక్షంలో తగిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నిరంతర తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

# వినాయకుని ఆలయ నిర్మాణానికి విరాళం

నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి పట్టణం, వీవర్స్ కాలనీ (జాతీయ రహదారిని) ఆనుకుని ఉన్న చోట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాలవినాయకుని ఆలయ నిర్మాణానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకు వస్తున్నారు. ఈ మేరకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు, పద్మశాలిల సంఘం నాయకులు గొడుగుల బంగార్రాజుల ఆధ్వర్యంలో ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం గ్రామానికి చెందిన యలమంచిలి చందు రూ.20వేలు నిర్మాణానికి సోమవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ సహోదరులకు, యలమంచిలి చందులను ఆలయ నిర్మాణ కమిటి అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడి వరహాల బాబు, మహేష్, బద్రి, త్రిమూర్తులు, రాజబాబు, వెంకటరమణ, కృష్ణ, గంగబాబు ఉన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ స్వ.డి.వి సుబ్బారావు జయంతి వేడుకలు

పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీ కురపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సోమవారం రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట సంయుక్త ఆధ్వర్యంలో అఖిల భారత బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్, విశాఖ నగర మాజీ మేయర్ స్వ.డివి సుబ్బారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలకు గ్రీన్ బోర్డు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకురాలు, దుర్వాసుల శర్వాణి ముందుగా డివి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విశాఖ ఆణిముత్యం డివి అని అన్నారు. డివి వుడా చైర్మన్‌గా, విశాఖ నగర మేయర్‌గా విశాఖ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నిర్మాణం, పాత నగరంలోని క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచులు విశాఖలో నిర్వహించారని ప్రపంచ పటంలో విశాఖకు గుర్తింపు తెచ్చారని, వుడా పార్కు, గురజాడ, కళాక్షేత్రం, కైలాసగిరి అభివృద్ధి, బీచ్‌లో డబల్ రోడ్డు నిర్మాణం నగరమంతా అన్ని వార్డులలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, సులభ కాంప్లెక్స్ నిర్మాణం, గ్రీన్ అండ్ క్లీన్ కార్యక్రమం చేపట్టి నగరమంతా మొక్కలు నాటి నగరవాసులకు ఆహ్లాదం కల్పించారని అన్నారు. న్యాయవాదిగా అనేక ప్రభుత్వ రంగ సంస్థలకు న్యాయ సలహాలు ఇచ్చారని అన్నారు. విశాఖకు క్రికెట్లో టెస్ట్ మ్యాచ్లు నిర్వహించారని బహుముఖ ప్రజ్ఞావంతుడని నిరంతర కష్టజీవి అని నిస్వార్థ సేవపరుడని అనేక సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందించారని తెలిపారు. పాత నగరంలోని, మురికివాడలైన చిలకపేట, కొబ్బరితోట, నివాసులకు, ఆరిలోవలో నివాస స్థలాలు ఇచ్చి వారిని ఆదుకున్నారని విశాఖ నగర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులను విశాఖలో చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్, ధాత్రి ఫౌండేషన్ అధినేత విశాలాక్షి, అవితా రాయల్, మౌనిక శర్మ, అనురాధ, స్వేచ్ఛ ప్రియా ఫౌండేషన్, కుమారి గ్రేస్ అధినేత వికాస్ విల్లింగ్ చారిటీస్, మరియు ఉత్తరాంధ్ర కళాకారుల సంఘ కార్యదర్శి ఉప్పాడ అప్పారావు, పాలూరి కృష్ణారావు, మహంతి అప్పల రమణ, హంస మహేష్, పీవీ ప్రసాద్ పట్నాయక్, పల్లా భరత్ కుమార్, కాజా సత్యనారాయణ, కే రాము, బర్ల కనక, గౌరీ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరికీ అందరికీ పండ్లు పంపిణీ చేశారు.

# అటవీ భూముల్ని అదానికి అప్పగిస్తే ఖబడ్దార్

## గిరిజన హక్కుల్ని హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు -బోయ వాల్మీకిపై ఏకపక్ష, నిర్ణయం తీర్మానం సరికాదు : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పాడేరు, ఏప్రిల్ 23,ప్రభాతవార్త




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల హక్కులను ఉనికిని హరిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం పాడేరులో జరిగిన ప్రచార భేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడు తూ మోడీ జగన్‌లు కలిసి అటవీ భూములను పదాన్ని చేతిలో పెట్టడానికి సిద్ధమయ్యారని అల్లూరి జిల్లాలోని ఐదు ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో ఐదు వేల ఎకరాలు అదానీ గ్రీన్ ఎనర్జీ, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ వంటి కంపెనీలకు అప్పగించడానికి సిద్ధమయ్యారని ఆయన ఆరోపించారు. గ్రామసభల తీర్మానం లేకుండా అటవీ భూములను అప్పగించడానికి పూనుకున్నారని చెప్పారు. హైడ్రో ప్రాజెక్టుల వల్ల గిరిజనులకు ఒరిగేదేమీ లేదని సాగునీటికి తాగు నీటికి కొరత ఏర్పడుతుందని ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడా విఘాతం కలుగుతుందని ఆయన అన్నారు. అటవీ సంరక్షణ చట్టాలను నిర్వీర్యం చేసి అటవీ భూములను కాంట్రాక్టర్లకు మైనింగ్ ఏజెంట్లకు కట్టబెట్టే ప్రయత్నాన్ని వామపక్షాలు సమ్మతించవని గిరిజన సంఘాలు ఆదివాసీల పోరాటానికి మద్దతునిచ్చి పోరాడుతాయని పేర్కొన్నారు. గిరిజన హక్కులను కాలరాస్తూ, అడవి నుంచి పారద్రోలి గిరిజనుల ఉనికిని దెబ్బతీస్తూ గిరిజనుల భూములను అప్పజెప్పి మన్యాన్ని నాశనానికి పూనుకుంటే చూస్తూ ఊరుకోమని ఖబడ్దార్ అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. వెంటనే ఈ తీర్మానాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాలకు హితవు చెప్పారు. సిపిఎం మండల కార్యదర్శి ఎల్.సుందరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అల్లూరి జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి పి అప్పలనరస, సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లు సురేంద్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పాలికి లక్కు ,సిపిఐ నాయకులు రాధకృష్ణ, పోతురాజు, బిమలమ్మ తదితరులు ప్రసంగించారు. ఈ బహిరంగ సభలో సీపీఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.సురేంద్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనాంగి చిన్నయ్య పడాల్, జిల్లా నాయకులు హైమావతి, లక్కు, జి. మాడుగుల మండలం కార్యదర్శి సాగిన ధర్మన్న పడాల్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 13 పంచాయితీలకు ఉత్తమ పురస్కారం

గొలుగొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలో 13 పంచాయితీలను ఉత్తమ పంచాయితీగా ఎంపిక చేసి పురస్కారాలు అందజేశారు. 27 పంచాయితీల్లో 13 పంచాయితీలు వివిధ రంగాల్లో ఉత్తమంగా నిలిచాయని జెడ్పిటిసి ఎస్వి గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను బిట్ల ఉంచుకొని పంచాయితీలకు ఉత్తమ పురస్కారాలు ప్రసంశ పత్రాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ స్ఫూర్తితో పంచాయితీలో అన్ని కూడా ఉత్తమ పంచాయితీగా గుర్తింపు పొందాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్యం మరింత మెరుగుపడే విధంగా సర్పంచులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు పంచాయితీలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. చీడిగుమ్మల గ్రామ పంచాయితీకి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి రాగ, పాత కృష్ణదేవిపేట, కొంగ సింగి, నాగాపురం లింగం దొరపాలెం, లింగంపేట, గొలుగొండ, జోగంపేట, పప్పుశెట్టుపాలెం, గుండుపాల, కెమెర, రావణ పల్లి, పుత్తడికాయంపేట పంచాయితీలకు ఉత్తమ పురస్కారం దక్కాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డీ రఘురాం, 27 పంచాయితీల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బొలెరో ట్రాలీ వాహనం ఢీకొని మహిళ మృతి

మోతుగూడెం/ చింతూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



చింతూరు మండల పరిధిలో ఉన్న బొడ్డుగూడెం గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం బొలెరో ట్రాలీ వాహనం ఢీకొని కిచ్చా రాములమ్మ(50) మహిళకు తీవ్రగాయాలయ్యాయి. డా. ప్రసన్న ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమెమృతి చెందింది. గ్రామంలో విషాధఛాయలు అలముకున్నాయి.

# 26 నుండి పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాల్లో స్ట్రక్చర్ వాల్యూయేషన్ సర్వే ప్రారంభం

కూనవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



కూనవరం మండలంలోని పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలలో 26వ తేదీ నుండి స్ట్రక్చర్ వాల్యూయేషన్ సర్వే నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ అనసూయ తెలిపారు. పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలైన కూనవరం, టేకుల బోరు, కొండ్రాజుపేట, శబరి కొత్తగూడెం, పంద్రాజూపల్లి, పెదార్కూర్, టేకు బాక గ్రామాలలో సర్వే బృందాలు తిరిగి సర్వే నిర్వహించెదరని అన్నారు. నివాస గృహాలు, ఇతర కట్టడాలు, చెట్లను సర్వే బృందాల వారు సర్వేను నిర్వహిస్తారని ఆమె అన్నారు. సర్వే బృందాల యందు పంచాయితీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఫారెస్ట్ బీట్ అధికారులు, ఆర్ అండ్ బి మరియు హౌసింగ్ అధికారులు పాల్గొంటారని ఆమె అన్నారు. సర్వే బృందాలకు సర్వే సమయంలో ఇంటి యజమానులు అందుబాటులో ఉండి సంబంధిత రికార్డులు ఇంటి పన్ను రసీదులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇతర డాక్యుమెంట్లు దాఖలు చేసి సర్వే రికార్డుల యందు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. పి ఎన్ (పేపర్ నోటిఫికేషన్) నందు ఆమోదించబడిన కట్టడాలకు మాత్రమే వర్తించునని ఆమె అన్నారు.

# గునుపూడితో మెడికల్ క్యాంపు... ఉచితంగా మందులు పంపిణీ

నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు, డిఎల్ పురం, నెల్లిపూడి, గునుపూడి గ్రామాల్లో 104 సేవలను సోమవారం డా.సుకన్య ఆధ్వర్యంలో వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. డా.సుకన్య వైద్య పరీక్షల అనంతరం సర్పంచ్ అయినంపూడి చిన పేర్రాజు (బాబు) చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతపు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని చిన పేర్రాజు (బాబు) అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో గొడిచెర్ల వైద్యులు కిషోర్ కుమార్ పలు సూచనలు చేశారు. అయినంపూడి సురేష్‌రాజు, శ్రీనురాజు, కార్యదర్శి నర్సింగరావు, ఎఎన్ఎం ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## సీతం కళాశాలలో డిజిటల్ డిటాక్స్‌పై కార్యశాల



మాధవధార, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ డిటాక్స్‌పై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిలుగా బ్రహ్మకుమారీలు రాజయోగిని బి.కె.హేమలత, బి.కె మంజూష పాల్గొన్నారు. సాంకేతికత మన జీవితంలో చాలా ముఖ్యమైన భాగమని, చదువుల నుంచి ఉద్యోగాల వరకు, వినోదం నుంచి విశ్రాంతి వరకు డిజిటల్ తెరలను అవసరం కన్నా ఎక్కువ ఉపయోగిస్తున్నామన్నారు. మన దేహం, మనసు ఆరోగ్యంగా ఉండాలంటే వీటికి కొంత దూరంగా ఉండడం అవసరమని, సాంకేతికతకు మన ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉందని, మన దృష్టి, నిద్ర, మెదడు అభివృద్ధి, తెలివితేటలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని ఎక్కువగా స్క్రీన్ చూడడం మనల్ని ఒంటరిని చేస్తుందని, సాంఘిక ప్రసార మాధ్యమం మనలో అహం భావాన్ని పెంచుతుందని వివరించారు. దానిని ఎలా తగ్గించుకోవాలో విద్యార్థులకు సూచించారు. జి-20, వై-20 ప్రాముఖ్యతను వివరిచారు. అలాగే రోజువారి అలవాట్లలో భాగంగా ధ్యానం, యోగా, క్రీడలు ద్వారా మెదడు చురుకుగా పనిచేస్తుందని తద్వారా పని ఒత్తిడిని అధిమించవచ్చునని పేర్కొన్నారు. వివిధ రకాల మెదడు ఉత్తేజపరిచే కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్



మాధవధార, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కంచరపాలెం మెట్టు, జ్ఞానాపురం, తాటిచెట్లపాలెం, మర్రిపాలెం, ఎన్ఏడి బ్రిడ్జి ఏరియాలలో కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐలు పాపారావు, వాసుదేవరావు, ఉల హోకలు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి నుంచి ప్రయాణీకులను ఎక్కించరాదని, డ్రైవర్ పక్కన సీట్లో ప్రయాణీకులు కూర్చోవడానికి అనుమతించరాదని, ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫారం ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

## పిడుగు పాటుకు గురై మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం



చింతపల్లి, ఏప్రిల్24, ప్రభాతవార్త

మండలంలోని బెన్నవరం పంచాయితీ పోతురాజు గుమ్మల గ్రామానికి చెందిన వంతల చెంబు నాయిడు శనివారం పశువుల కాయడానికి వెళ్లి పిడుగు పాటుకు గురై మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. సోమవారం ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మి ఆదేశాలు మేరకు ఆ కుటుంబాన్ని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య సందర్శించి నిత్యావసర వస్తువులు, రూ.5వేల నగదు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి రావాల్సిన రాయితీలు గురించి, కలక్టర్, పిఒతో చర్చించి త్వరగా రాయితీలు వచ్చే లాగున కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా లోతుగెడ్డ పంచాయితీ లింగాలగుడి గ్రామంలో కిముడు జానకమ్మ ఇంటి పై కప్పు పూర్తిగా గాలివానకు ఎగిరి పోవడంతో ఆమెకు నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దురియా హేమంత్ కుమార్ లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్, లోవరాజు, సచివాలయ కన్వీనర్ బొజ్జన్నదొర గృహసారథులు పాల్గొన్నారు.

## రంగురాళ్ల తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి: టిడిపి డిమాండ్



గొలుగొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సాలిక మల్లవరం రంగురాళ్ల క్వారీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని టిడిపి డిమాండ్ చేసింది. ఈ మేరకు రంగురాళ్ల క్వారీని సందర్శించిన మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పల నాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ వైసీపీ నాయకులే తవ్వకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మండల వైస్ ఎంపీపీగా ఉన్న జక్కు నాగమణి భర్త జక్కు అప్పలస్వామి నాయుడు తవ్వకాలు సాగించారని అన్నారు. వారి కాల్ డేటాను పరిశీలిస్తే పూర్తి వివరాలు వెల్లడవుతాయని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అండదండలతో గొలుగొండ, నాతవరం మండల నాయకులు తవ్వకానికి పాల్పడ్డారని దీనిపై సమగ్ర విచారణ చేసే వరకు తమ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. గతంలో తవ్వకాలు జరిగినప్పుడు ఎమ్మెల్యే పట్టుబడిన లారీకి పదివేల రూపాయల ఫైన్‌తో సరి పెట్టారని మట్టిని మాత్రం రికవరీ చేయకపోవడంపై ఆంతర్యమేమిటో తెలపాలన్నారు. అప్పటి సూత్రధారులు నేడు పాత్రధారులని వీటన్నిటికీ ఎమ్మెల్యే అని ఆరోపించారు. అటవీశాఖ అధికారులు రోజుకో ప్రకటనలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, తవ్వకాలు జరగ లేదంటూ ముందు రోజు ప్రకటన చూసి, మరల తవ్వకాలు జరిగాయి కానీ మట్టితో మట్టి తరలింపు జరగలేదని మరో ప్రకటన చేయడం కల్పిస్తుందన్నారు. సంబంధిత అధికారులు వైసిపి నాయకులు ప్రధాన సూత్రధారిగా వీరు చెప్పుకొచ్చారు. పార్టీలు ఏవైనా సమగ్ర విచారణ చేసి ఇటువంటి వారి పైన తగు చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేశారు. అలాగే మట్టి తరలింపు ఎక్కడ జరిగింది, సంబంధిత జెసిబి, వాహనాల వివరాలు బయట పెట్టాలని ఇప్పటికే తవ్వకాలపై పార్టీ ఫిర్యాదు చేసిందని తెలిపారు.

## సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం పంచాయితీలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి పంచాయితీరాజ్ పటిష్టానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి పక్క భవన్ ఉండాలని తద్వారా ప్రజల బద్ధంగా పాలన జరగాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారని దానిలో భాగంగానే కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించి ఉద్యోగులకు వసతి కరువు లేకుండా చూస్తున్నారని చెప్పారు. ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన సేవలందుతున్నాయని ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని చెబుతూ ఈ వ్యవస్థ మరింత పటిష్టవంతంగా పనిచేయాలంటే సచివాలయ ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఎంపీపీ బి.రామధర్మజ, మండల కన్వీనర్ బి.శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పంచాయితీరాజ్ వ్యవస్థ గ్రామాలకు పట్టుకొమ్మ లాంటిదని ఈ వ్యవస్థ ద్వారా గ్రామీణ అభివృద్ధి ముందుకు సాగుతుందని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. పంచాయితీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ స్వరాజ్యం ఇప్పుడు సహకారం అవుతుందని ముఖ్యమంత్రి జన్మోహన్ రెడ్డి సమాజంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. ప్రజల చెంతకే పాలన వచ్చిందని గ్రామీణ వ్యవస్థకు జవసత్వాలు వచ్చాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ కలగన్న పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి సహకారిస్తోందని చెప్పారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన గ్రామపంచాయతీలకు మంత్రి ముత్యాల నాయుడు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఏం కోమరు సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు, వివిధ గ్రామాల సర్పంచులు కర్రం రాము అల్లంగి సంజీవరావు, పార్టీ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పార్టీ సభ్యులు, ఓఎస్‌డిఎం పోలినాయుడు, ఎండిఓ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం

### ఉత్తమ పంచాయితీలకు ప్రశంస పత్రాలు అందజేత



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు ఎంపీపీ బోయిన కుమారి, ఎంపిడీవో ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పంచాయితీ రాజ్ 2010 ఏప్రిల్ 24 నుంచి నిర్వహించడం జరుగుతుందని, కొన్ని లక్షల మంది ప్రజాప్రతినిధులతో నిర్వహించబడుతున్న పంచాయితీ రాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థని అన్నారు. ప్రతి పంచాయితీలో గ్రామాలు అభివృద్ధి చెందడానికి పంచాయితీరాజ్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మండలంలో పలు అంశాలను గుర్తించి ఉత్తమ పంచాయితీ సర్పంచులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు సభ్యగొడ్డ ఆనంద్, లోత దేముడు, అన్ని పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు పిఒపిఆర్డీ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన

### 15 రోజుల్లో కోటి కుటుంబాలు కలయిక -ఈనెల 29 వరకు కార్యక్రమం పొడిగింపు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 రోజులుగా నిర్వహిస్తున్న జగనన్న మా భవిష్యత్తు.. జగన్ అన్న మా నమ్మకం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. సోమవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 15000 సచివాలయ పరిధిలో సుమారు 7 లక్షల మంది పార్టీ సైనికులు కోటి కుటుంబాలను కలవడం ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ వారి అభిప్రాయాలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రతి మహిళ ప్రతి వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారని మరల ఇదే ప్రభుత్వం కావాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలని పదేపదే కోరుతున్నారని చెప్పారు. అంతేకాకుండా స్వయంగా వారే ముఖ్యమంత్రి మిస్డ్ కాల్ ఇచ్చి జగనన్న సందేశాన్ని వింటున్నారని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ ముఖ్యమంత్రి అన్ని వర్గాలను ఆదుకుంటున్నారని ముఖ్యంగా మహిళలకు ఎంతో చేదోడు వాదోడుగా ఉంటూ వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తూ అవసరమైన వస్తు సామాగ్రి అమర్చుకున్నందుకు అవకాశం కల్పించారని చెప్పారు. ఎటువంటి వివక్ష లేకుండా పాలన సాగుతుందని, ఈవే పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరుతున్నారు అన్నారు. అలాగే వృద్ధులకు వితంతువులకు అందిస్తున్న పెన్షన్ విధానం గ్రామీణ ప్రాంతంలో పరపతి విధానాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారన్నారు. చిన్న చిన్న బజారు దుకాణాల వద్ద తమకు పరపతి లభించిందని పలువురు వృద్ధులు అభిప్రాయపడ్డారన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలైన చేయూత అక్క చెల్లెమ్మలకు చేదోడుగా నిలిచిందని చెప్పారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే విధంగా ఆర్థిక సహకారం అందిస్తూ వారందరు భవిష్యత్తుకు పునాది వేసిన ఘనత జగనన్నకి దక్కిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 79 లక్షల మిస్డ్ కాల్స్ ఈ కార్యక్రమంలో రావాల్సి ఉందని, మాడుగుల నియోజవర్గంలో 25000 మిస్డ్ కాల్స్ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 23,500 మిస్డ్ కాల్స్ ఇవ్వడం జరిగిందని శతశాతం పూర్తి చేసేందుకు పార్టీ సైనికులు కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం చెప్పారు. గతంలో ఏ సంక్షేమ పథకం పొందాలన్నా ఎంతోకొంత సమర్పించుకోవాల్సి వచ్చిందని కానీ నేటి ప్రభుత్వంలో పైసా ఖర్చు లేకుండా సొంత ఖాతాల్లోకి సంక్షేమ పథకాలు జమవడం గతంలో ఎన్నడూ చూడలేదని అనేక చోట్ల లబ్ధిదారులు చెబుతూ ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. ఇవే కాకుండా విద్య వైద్య అభివృద్ధికి రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజాసంఖ్యమే లక్ష్యంగా తన ఊపిరిగా చేసుకొని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలిచి రానున్న రోజుల్లో కూడా మరింత సహకారం అందించగలరని ఆశాభావాన్ని మంత్రి ముత్యాల నాయుడు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి.వెంకట్రావు, విశాఖ డైరీ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ, ఎంపీటీసీ కే.మహేశ్వరి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి ఆరాధన దినోత్సవ వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధన దినోత్సవ వేడుకలు సోమవారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల మోదమాంబ కాలనీలో గల శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతం నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తదుపరి మాడుగుల బస్సు స్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటుచేసి బాటసారులకు గ్రామ ప్రజలకు చల్లని మజ్జిగ, పులిహోర, చక్కెర పొంగలి స్వామి పేరున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ కె.శ్రీనివాసరావు మాస్టర్, పుట్టా బలరాం, కె.రాజుకొండ, పుట్టారాధిక, ఉగ్గిన వెంకటలక్ష్మి, పర్సెమి వెంకటలక్ష్మి, కే ధనలక్ష్మి, కే కుమారి, కే రాజు, సుందరమ్మ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ దేశ చరిత్రలోనే ఓ రికార్డు

### మా నమ్మకం నువ్వే జగన్ అంటూ జగనిన్నాదం : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా మెగా పీపుల్స్ సర్వే చేపడుతున్న పార్టీ వైఎస్ఆర్ సిపి అవినీతి లేకుండా పారదర్శకంగా, జవాబుదారీ తనంతో పరిపాలన సాగిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చోడవరం శాసనసభ్యులు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కరణం ధర్మశ్రీ చెప్పారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాల నుంచి వైఎస్ జగన్ ప్రభుత్వానికి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తుందని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని అన్నారు. వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తరు వాత ఇంతవరకు తొంభై ఎనిమిది శాతానికి పైగా నెరవేర్చడం గొప్ప విషయమన్నారు. మ్యానిఫెస్టోను సీఎం జగన్ భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావిస్తున్నారన్నారు. మెగా పీపుల్స్ సర్వే ఈనెల 7వ తేదీ ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు. జగనన్నకు మద్దతుగా మిస్డ్ కాల్స్ ఇచ్చారంటే జగ నన్నను ప్రజలు ఎంతగా ఆదరిస్తున్నారో అర్థమవుతోందన్నారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వస్పందన తో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేసి మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లనున్నాయన్నారు. 175 స్థానాలను పొందే లక్ష్యంతో పార్టీ క్యాడర్ పనిచేస్తోందన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2.50 లక్షల కోట్ల నిధులను ప్రజల ఖాతాలలో నేరుగా జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని అధ్యక్షులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. టిడిపిలో జరిగిన మేలును, జగన్ ప్రభుత్వంలో జరిగిన మేలును గడప గడపనందు వివరించడం జరుగుతోందన్నారు. కేవలం వారం రోజుల్లో 7 లక్షల మంది సైనికులు కోటి కుటుంబాలకు చేరువకావడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం లో జరిగిన మేలును ఇంటింటా వివరించడం జరుగుతొందన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గం లేకుండా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందించిన గొప్పదనం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ పాలనలో అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. వేలాదిగా కొత్త ఊర్లు నిర్మించబడుతున్నాయన్నారు. 2014 పాలనా కాలంలో టిడిపి చేసిన అభివృద్ధి పైన, జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపైన సెల్ఫీలు దిగుదామన్నారు. అనవసరంగా ముఖ్యమంత్రి జగన్‌పై ప్రతిపక్షాలు బురద జల్లుతున్నాయనీ మండిపడ్డారు. ప్రజల గుండెల్లో నిలుస్తున్న యాకైక పార్టీ వైఎస్ఆర్ సిపి అని చెప్పారు. ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నిలుస్తోందని అన్నారు. డ్వాక్రా ఋణమాఫీ చేస్తామని చెప్పి అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోలేదన్నారు. రూ.27 వేల కోట్ల డ్వాక్రా రుణాలను 4 విడతల్లో మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికి మూడు విడతలను మాఫీగా నిధులను సీఎం జగన్ అందించారన్నారు. ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించారన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జిల్లాలోని వైఎస్ఆర్ సిపి ఎంఎల్ఏ లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమిష్టి కృషితో విజయవంతం చేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సీఎం జగన్ సంక్షేమ రథసారధిగా గుర్తింపు పొందారన్నారు.

**మళ్లీ సీఎం జగన్ కావడం తథ్యం**

రానున్న ఎన్నికల్లో సీఎంగా మళ్లీ జగన్ కావడం తథ్యమని కుట్రలు, కుతంత్రాలకు మూలస్థానం టిడిపి అన్నారు. జగన్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష ఆదరణ ఎమ్మెల్యే కన్నబాబు

### -ఎమ్మెల్యేను అలా అనడం తప్పే పత్రికా ముఖంగా క్షమాపణ కోరుకున్న కన్నబాబు



యలమంచిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. సోమవారం యలమంచిలిలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ తదితర నేతలతో కలిసి ఎమ్మెల్యే విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అభివృద్ధి సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రతి ఇంటికి వెళుతూ సంక్షేమ ఫలాల గురించి మాట్లాడుతుంటే ప్రజల్లో ఉత్సాహం కనబడుతుందని అన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళుతూ ఇష్టం ఉన్నవారు ఇంటికే స్టిక్కర్లు అంటించడం జరుగుతుందని ఇలా చూసుకుంటే 95% వరకు ప్రజలు అభిమానం చూపిస్తున్నారని అన్నారు. ఇటీవల రాంబిల్లిలో జరిగిన కార్యక్రమంలో ఓ గ్రామానికి చెందిన కొందరు తనను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటంతో మాజీ ఎమ్మెల్యే (పంచకర్ల రమేష్ బాబు)ను అలా అనడం తప్పేనని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పత్రికా ముఖంగా క్షమాపణ కోరుతున్నట్లు మాట్లాడారు. తొందరలో అలా మాట్లాడడం తప్పయ్యిందని తెలిపారు. విలేకరుల సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదెపు గోవిందు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు ఇచ్చింది వైసిపి

### ఉత్తమ పంచాయితీలకు మరింత బాధ్యత పెరిగింది: ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గతంలో ఏ ప్రభుత్వం ఏ పాలకులు ఇవ్వని విధంగా రాష్ట్రంలో పంచాయితీ వ్యవస్థకు ఊపిరి పోసి జవసత్వాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చెప్పారు. పంచాయితీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపనకు పూజ బాపూజీ మహాత్మా గాంధీ కన్న కలల సహకారం చేసేందుకు, రాజ్యాంగ నిర్మాత బాబు అంబేద్కర్ ఆశయాల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. ఆ దిశగానే ప్రజల వద్దకే నేరుగా పాలను తీసుకువచ్చి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, వాలంటరీ విధానం ద్వారా గడప దాటకుండానే ప్రజల సమస్యలు పరిష్కరించడం అనేది దేశ చరిత్రలో ప్రథమమన్నరు. ఈరోజు గ్రామీణ ప్రాంతంలో అన్ని రంగాలు అభివృద్ధి బాటల పయనిస్తున్నాయని, రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం కాలువలు నిర్మాణం విద్యా వైద్యం అందుబాటులోకి రావడం వంటి ఎన్నో కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరిలో ఉత్తమ ఫలితాలు పొంది అవార్డులకు ఎంపికైన గ్రామపంచాయితీలకు ధర్మశ్రీ చేతుల మీదుగా అవార్డులు అందజేసి సంబంధిత సర్పంచ్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవకు సత్యారావు, ఎంపీపీ గాడు కాసులమ్మ ఉపాధ్యక్షుడు బైన ఈశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బి.సూర్యనారాయణ, నాగులపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధి, చింతపల్లి మండలాల్లో జనసేన నాయకుల సమావేశం

### పార్టీని బాలోపేతం చెయ్యడానికి జన సైనికులు సిద్ధం కావాలి: నియోజకవర్గ నాయకులు కిల్లో రాజన్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

జీకేవీధి చింతపల్లి మండలల్లో జనసేన పార్టీ బలోపేతానికి జన సైనికులు సిద్ధం కావాలని అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ వంపూరి గంగులయ్య ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసైనికులు అందరూ ఏకమై పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలుకుటకు సైనికులందరూ కదిలి రావాలని కోరారు. రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల నాయకులు కోయం బాలరాజు, అరడ కోటేశ్వరరావు, కూడా మధు కుమార్, వనపల ఈశ్వరరావు సిద్ధు, చింతపల్లి మండల నాయకులు వంతల బుజ్జిబాబు, రాజబాబు, రోహిత్ శామ్యూల్ పాల్గొన్నారు.

## త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు అందించిన దారకొండ సర్పంచ్ నడిగట్లరాజు

### రహదారి నిర్మాణంలో పైప్‌లైన్ తెగిపోవడంతో ప్రజల ఇక్కట్లను గుర్తించిన సర్పంచ్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలో దారకొండ పంచాయితీ కేంద్రంలో త్రాగునీటి కోసం ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ట్యాంకర్‌తో త్రాగునీటిని అందించి మానవత్వం చాటుకున్నారు. పంచాయితీ కేంద్రంలో రహదారి నిర్మాణం జరుగుతున్న సమయంలో పైప్ లైన్ తెగిపోవడంతో గత రెండు రోజులుగా త్రాగునీటి లేక గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. సమస్య తెలుసుకున్న సర్పంచ్ రాజు పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. తాత్కాలికంగా త్రాగునీటి అందించుటకు ట్యాంకర్లను ఏర్పాటు చేశారు.

## భీమునిపట్నం కాపునాడు నూతన కార్యవర్గ ఎన్నిక



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భీమునిపట్నం సరస్వతి సమాజంవద్ద భీమునిపట్నం కాపునాడు నూతన కార్యవర్గ ఎన్నిక, పి.బాల మాస్టారు ఆధ్వర్యంలో కాపునాడు సంక్షేమ సం ఘం సభ్యుల సమావేశం జరిగినది. ఈ సమా వేశంలో సభ్యులందరు నూతన కార్యవర్గం అధ్యక్షు లుగా చెల్లూరు గౌరీ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ప్రగడ సత్యన్నారాయణ (చంటి), కోశాధికారిగా నాగిరెడ్డి వెంకట స్వామిలను, 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షులు చెల్లూరు గౌరీ నాయుడు మాట్లాడుతూ కాపునాడు ఐక్యతకు కృషి చేస్తానని అలాగే మన సంఘం తరుపున పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి కాపునాడు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## 3వ వార్డులో సమస్యలు పరిష్కరించండి

### -జోనల్ కమీషనర్‌కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని, జోనల్ అధికారులకు ఎన్నిసార్లు మొం పెట్టుకున్నా కార్యరూపం దాల్చడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముకి భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కమీషనర్ దృష్టికి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. తోటవీధి కళ్యాణమండపం 2005వ సంవత్సరంలో స్థానికుల సౌకర్యార్థం కార్యక్రమాలు నిర్వహణ కోసం ఏర్పాటు చేయడమైనది. నాటినుండి తోటవీధి గ్రామంలో ఎటువంటి శుభ కార్యక్రమాలు అయినా ఇక్కడే నిర్వహించేవారు. కానీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయం వ్యవస్థను అమలులోకి తేవడం, తోటవీధి కళ్యాణ మండపాన్ని సచివాలయంకి ఇవ్వడం జరిగింది. అప్పటినుండి స్థానికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. సచివాలయంను ప్రైవేటు భవనంలోకి మార్చి కళ్యాణ మండపాన్ని స్థానికులకు ఫంక్షన్స్ చేసుకోవడం కోసం అప్పగించవలసినదిగా కోరడమైనది. అదేవిధంగా బీచ్ రోడ్డులో ఉన్న జలగెడ్డ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు అయినటువంటి మంచినీరు, షెడ్లు లేవు. అదేవిధంగా దహన కార్యక్రమాలు చేయుటకు ప్లాట్ ఫారాలు లేవు వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. నేరళ్లవలస కోలనీలో కొత్తగా సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఒల్లివీధి, బర్మాకోలనీ భావులు శిదిలావస్తకు చేరి ఉన్నాయి. వాటిపై ఐరన్ గ్రిల్స్ వేయాలని కోరారు. ఎగువపేట చెరువు పూర్తిగా పాడై దుర్గంధం వెదజల్లుతుంది. దీని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిని పరిశీలించి పరిష్కరించవలసినదిగా కోరారు. నేరళ్లవలస కోలనీ, కొంకివీధి, బర్మా కోలనీ, అప్పికొండ వీధి, గొల్లలపాలెం ఏరియాలో రోడ్లు, కాలువలు లేక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి పైన సూచించినటువంటి పలు సమస్యలను పరిష్కరించాలని గంటా నూకరాజు వినతిపత్రంలో కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాధరావు, వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, కుప్పిల గురుమూర్తి, కందుల సుందర్ రావు, వాడమొదలు రమేష్, అల్లిపిల్లి సతీష్, వియ్యపు పోతురాజు, పిల్లా తాతారావు, వాసుపల్లి వంశీ, సత్తరవు చిన్నారావు, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, తాతారావు, వాడమొదలు తవుడయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవం




పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయితీ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ దినోత్సవం జరిగింది. పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న పంచాయితీరాజ్ దినోత్సవం జరుపుకోవడం జరుగు తుందని పంచాయితీరాజ్ ఆవశ్యకతను గురించి చెప్పారు. పద్మనాభం ఎంపీడీవో విజయ్ కుమార్ విస్తర ణాధికారి ఎం.ఉషారాణి అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 14 అర్జీలు



భీమునిపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 14 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగం- 03, ఇంజనీరింగ్ విభాగానికి-09, యూసీడీ విభాగానికి-01, రెవెన్యూ విభాగం-01 వచ్చినట్లు తెలిపారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

# మిల్లర్లు లక్ష్యం మేరకు బియ్యం అందించాలి



పార్వతీపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) : మిల్లర్లు ఎఫ్‌సిఐ, సివిల్‌సప్లైస్ అందించవలసిన ధాన్యం ఆడిన బియ్యం సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సివిల్ సప్లయి అధికారులు, మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో బియ్యం రవాణాపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యం మేరకు సకాలంలో బియ్యం రవాణా పూర్తి చేయాలని తెలిపారు. బియ్యం రవాణాకు కావలసిన వాహనాలు అందించాలని, లోడింగ్, అన్ లోడింగు హమాలీలను సమకూర్చుకోవాలని అధికారులకు తెలిపారు. అంటిపేట, సింగన్నపాలెం, బలిజిపేట, బూర్జ వద్ద గల గొడౌన్లకు బియ్యం సప్లయి చేయుటకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని సరఫరా పూర్తి చేయాలని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు ఎం.డి.నాయక్ మాట్లాడుతూ మిల్లులకు 2.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అందించగా మిల్లర్లు 1.43లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బియ్యం అందించాల్సి ఉండగా ఇంతవరకు 1.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బియ్యం అందించడం జరిగిందని, ఇంకా 29.30 వేల మెట్రిక్‌టన్నుల బియ్యం రావలసి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, ఎఫ్.సి.ఐ.రీజనల్ మేనేజరు ప్రఫుల్ల కుమార్, క్వాలిటీ కంట్రోల్ మేనేజరు ప్రశాంత్ బెహ్రా, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, మిల్లర్లు హాజరయ్యారు.

# బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం..



శృంగవరపుకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందామంటూ మంగళవారం మండలంలోని కిల్తంపాలెం, మూలబొడ్డవర పంచాయతీల్లోని పలు గ్రామాల్లో సిపిఐ, సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారభేరి, కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిల కృష్ణ, సిపిఎం నాయకులు మద్దిల రమణలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ పాలన సాగిస్తుందని ఆరోపించారు. గడచిన తొమ్మిదేళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలపై అన్ని విధాలుగా మోయలేనంత భారం మోపిందన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలకే బిజెపి ప్రభుత్వం కాపు కాస్తుందని తెలిపారు. అటు కేంద్రంతో పాటు ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలో అవినీతి, అక్రమ పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్లరూపాయలను దోచుకుంటుందని విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోకుండా కనీసం నోరుమెదపడం లేదని అటు బిజెపి ఇటు వైసిపి పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ట

# మలేరియా వ్యాధిని అరికట్టాలి



దత్తిరాజేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వి.సంతోషి రూప,వైద్య సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించి కె.కొత్తవలస ఎంయుపి స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించి దోమలు వ్యాప్తి అరికట్టి మలేరియా వ్యాప్తిని పూర్తిగా రూపుమాపడమని నినాదాలు చేశారు. మండలంలో జీరో మలేరియా కేసులను గుర్తించి సమయం కోసం ఆదరణ అమలు, ఆవిష్కరణ గురించి తెలియజేయడం జరిగిందన్నారు. నివారణ చర్యలు తీసుకోవాలని ప్రతి శుక్ర వారం ఫ్రైడే డ్రైడే పాటించాలని మలేరియా లక్షణాలు చలి వణుకుతూ, జ్వరం, తలనొప్పి, వికారం, వాంతులు కలిగినట్లయితే వెంటనే దగ్గర ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్షలు ద్వారా నిర్ధారణ చేసుకోవాలని ఉచితంగా మందులు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఆరోగ్య పర్యవేక్షకులు కేజే సెల్‌రాజ్ పాల్గొన్నారు.

# చింతపండు పిక్కతీత కార్మికుల కూలిరేట్లు పెంచాలి



సాలూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో గడచిన 27 రోజులుగా సమ్మె చేస్తున్న చింతపండు పిక్క తీత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో పిక్కతీత కార్మికులు ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో నాయుడు మాట్లాడుతూ పట్టణంలో సుమారు 350 మంది చింత పండు పిక్కతీత కార్మిక మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చింతపండు వర్తకులు ప్రతి మూడేళ్లకు కొత్త రేటుతో వర్కర్ల కూలిని పెంచుతామని అగ్రిమెంట్ చేసుకొని విధానం ఉందన్నారు. పాత అగ్రిమెంట్ 2023 మార్చిలో ముగిసిందని అందువలన పాత రేటు కేజీకి 19 కాకుండా కొత్త రేటు 24 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చింతపండు వర్తకులు దీనిపై వెంటనే స్పందించి విధానం ఎమ్మార్వో ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. శ్యామల, నారాయణమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.


# సత్యం కైలాసం మాస్టారులకు నివాళులు



కురుపాం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాట నాయకులు,అమరులు వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం మాస్టారు ధన్య జీవులని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య అన్నారు. కురుపాం మండలం గుమ్మ గ్రామంలో వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం విగ్రహాలను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు పి.కామేశ్వరరావు తో కలిసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్యంలో ఆర్థిక దోపిడీ గురవుతున్న గిరిజనులను చైతన్య పరచి పాలేరు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన మహనీయులన్నారు. అటవీ హక్కులన్నీ గిరిజనులకే చెందాలని, 1967లో మొదలైనట్టి ప్రతి సభ జరిపి గిరిజన రైతాంగ పోరాటానికి ఆదర్శమైన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గురుగుబిల్లి సూరయ్య జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

### ఎంవీజీఆర్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో

# వెంకన్నపేటలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు



విజయనగరం, ఏప్రిల్25 (ప్రభాత వార్త) : ఎం.వీ.జీ.ఆర్. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వెంకన్నపేట గ్రామంలో ఏడు రోజుల ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తోంది. ఈ శిబిరంలో మిల్లెట్ ఫుడ్స్, దాని సాగు, ఫిట్‌నెస్, ఆరోగ్యం, యోగా, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల వ్యాప్తి, అరికట్టడం, గ్రామ స్థాయిలో స్వచ్ఛ భారత్ అమలు, గ్రామీణ స్థాయిలో జి20 సమ్మిట్ ఏకీకరణ, ఈఎడ్యుకేషన్, ఈమెడికేషన్ వంటి డిజిటల్ టెక్నాలజీల వినియోగంపై అవగాహన కల్పింస్తున్నారు. ఈ శిబిరంలో భాగంగా మంగళవారం ఎం.వీ.జీ.ఆర్. ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లందరూ గ్రామంలోని వీధుల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. వీధుల్లో చెత్తను తొలగించారు. డ్రైనేజీ ప్రాంతాల్లో దోమల వృద్ధిని, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఎం.వీ.జీ.ఆర్, డీన్ ఎస్ మోహన్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ పీఓ ఎన్.షణ్ముఖ రావు, వెంకన్నపేట ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావులు పాల్గొన్నారు. విద్యార్థులు మెరుగైన ఆరోగ్యకరమైన జీవితాన్ని సాధించడానికి రోజువారీ జీవితంలో యోగా, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలందరి చేత యోగాసాధన చేయించారు.

# భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### – ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనం పథక కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ శాసనసభ ఉపసభాపతి, నియోజక వర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. విజయనగరం జిల్లా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్వాహకులు కోలగట్లను మంగళవారం ఆయన నివాసం వద్ద కలిశారు. తమ విజ్ఞప్తికి స్పందించి, ఇస్కాన్ సంస్థ నుంచి వంటలు చేసే బాధ్యతను తిరిగి నిర్వాహకులకే అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సత్కారం చేశారు. అనంతరం పలు పెండింగ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొస్తూ, వినతిపత్రం అందించారు. ప్రస్తుతం గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగినందువల్ల, రాయితీపై సిలిండర్లు అందించాలని కోరారు. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 9, 10 తరగతుల పిల్లల హాజరు బట్టి గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. వంట పాత్రలు, షెడ్లు తదితర సమస్యలను వివరించారు. దీనిపై కోలగట్ల సానుకూలంగా స్పందించారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో భోజన కార్మికుల సమస్యలు చాలావరకు పరిష్కారం అయ్యాయని, గౌరవ వేతనం కూడా పెంచామని తెలిపారు. మిగిలిన సమస్యల విషయంలోనూ నిర్వాహకులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎం. మురళీధర్‌రావు, కోశాధికారి పెంకి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తుగ్లక్ పాలనపై ప్రజలు విసిగిపోయారు

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



లక్కవరపుకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అధినేత సీఎం జగన్ చేస్తున్న అవినీతి అరాచక తుగ్లక్ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని ఎస్.కోట టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె అధ్యక్షతన జరిగిన ఎల్.కోటలోని టీడీపీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, మండల, గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ నిర్వహించారు. సమావేశానికి ఇంటిగ్రేటెడ్ శిక్షణ ట్రైనర్స్‌గా విశాఖ పార్లమెంటరీ ఐటీడీపీ అధ్యక్షులు, ఐటీపీడీ ట్రైనర్ కోట నరేష్, ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్, రియల్ టైం స్టేటజి పార్లమెంట్ కోఆర్డినేటర్లు, ఆర్టీఎస్ ట్రైనర్ మహమ్మద్ గౌస్, టెక్నికల్ కోఆర్డినేటర్ గొల్లు వినీత్‌లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ పార్టీ రూపొందించిన యాప్‌లను వినియోగిస్తూ, సోషల్ మీడియాలో దూసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్‌లు నూతన టెక్నాలజీని పార్టీ సేవలను వినియోగిస్తూ పార్టీ శ్రేణులకు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని, ఆ టెక్నాలజీని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని జైలుకి పంపుతాయిని, రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలన పోయి తెలుగుదేశం పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్, శృంగవరపుకోట నియోజక వర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న క్లస్టర్ కోఆర్డినేటర్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, మండల, గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తాగునీటి కోసం బోరు ఏర్పాటు



బాడంగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : నాలుగు గ్రామాలు రైతులకు ఉపయోగపడే విదంగా త్రాగునీటి బోరును ఏర్పాటు చేయడం జరుగుతుందని టీడీపీ నాయకులు తెలిపారు. తెంటు వలస, పెద్ద పల్లి, గజరాయుని వలస, లక్ష్మీపురం గ్రామాల మధ్యలో గల పంట పొలాల్లో రైతులకు తాగునీటి సౌకర్యం కోసం ఎండుదొరవాణి చెరువు దగ్గర పెద్దపల్లి వెళ్లే దారిలో ఈ బోరును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బొబ్బిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి బేబీనాయన ఆర్థిక సహకారంతో గజరాయునివలస ఎంపీటీసీ పాలవలస రాష్ట్ర టీడీపీ ఎస్.సి సెల్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఈ తాగునీటి బోరు తీయడం జరుగుతుందని తెలిపారు.

# దోమలను నివారిద్దాం.. వ్యాధులను తరిమికొడదాం



కొత్తవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేటలో వైద్యాధికారి డాక్టర్ ఇ.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సిబ్బంది, ఎంఎల్ హెచ్‌పిలు, ఎ.ఎన్.ఎమ్స్, ఆశవర్కర్స్‌తో మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎం.పి.హెచ్.ఒ ఓ.గోవిందరాజులు తెలిపారు. టైమ్ టూ డెలవరీ జీరో మలేరియా ఇన్వెస్ట్, ఇన్నోవేట్, ఇంప్లిమెంటు 2023 థీమ్‌తో ర్యాలీ నిర్వహించారు. దోమలు నివారిద్దాం– అంటువ్యాధులను తరిమికొడదాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు వల్ల వచ్చే వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు, దోమతెరలు వాడకం స్ప్రేయింగ్‌లపై ప్రజలుకి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎస్ జగదాంబ ఈఒ తిరుపతిరావు, హెచ్.వి పద్మావతి, ఫార్మసిస్ట్ ఆశాజ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎ.ఎస్.ఎమ్స ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

# మానవ సేవే.. మాధవ సేవ..

### – స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం శ్రీనివాసరావు



విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఆకలితో ఉన్న పేదలను ఆదుకోవడం మాధవ సేవతో సమానమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం జె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎన్.సి.ఎస్ ఎదురుగా ఉన్న ఫుడ్ బ్యాంక్ వద్దకు చేరుకుని పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఫుడ్ బ్యాంక్ నిర్వహిస్తున్న శ్రీ గౌరీ సేవా సంఘం ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో పేదలకు ఉచితంగా ఆహారాన్ని అందించాలన్న ఆలోచన చేయడమే కాకుండా ఆచరణ సాధ్యం చేసి చూపిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదు ఫుడ్ బ్యాంకులు ద్వారా రోజుకు 800 మంది వరకు పేదలకు ఆహారాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. గౌరీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కనిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో రామానుజాచార్యులకు విశేష పూజలు



విజయనగరం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రముఖ భారతీయతత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రామానుజాచార్యుల తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి వారికి విశేష పంచామృత తిరుమంజనం గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా రామానుజాచార్యులకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం


వార్త

25 Glorious years

బుధవారం, 26 ఏప్రిల్ 2023

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ధ్యేయం

### – రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ



గుర్ల, ఏప్రిల్25 (ప్రభాత వార్త) : ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ నాలుగేళ్లలో సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలను నేరుగా ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అందువల్లే రాష్ట్ర ప్రజలు కరోనా సమయంలో కూడా ఇబ్బందులు పడకుండా ధైర్యంగా నిలబడ్డారని చెప్పారు. ఇది మన ముఖ్యమంత్రి పాలనాదక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు. గుర్ల మండలం జమ్ము గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్లను మంగళవారం సాయంత్రం మంత్రి బొత్స ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బొత్స మాట్లాడుతూ ప్రజల డబ్బు ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేస్తుంటే, ప్రతిపక్షాలు తట్టుకోలేక, లేనిపోని తప్పుడు విమర్శలు చేస్తున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి, అన్ని హామీలను నెరవేర్చారని చెప్పారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని గుర్తించి, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అవినీతి, మధ్యవర్తులు లేకుండా, అర్హత ఉన్న వారందరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తుండడం తమ ప్రభుత్వ ఘనతగా పేర్కొన్నారు. గ్రామానికి సిసి రోడ్లను, పిఎసీఎస్ భవనాన్ని మంజూరు చేశారు. ఇంటింటికీ కుళాయిలు బిగించాలని ఆదేశించారు. ఎంపి బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి చంద్రబాబు మోసం చేస్తే, రూ.28 వేల కోట్ల రుణాన్ని మాఫీ చేసి, మహిళలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డికి దక్కిందన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలని పేర్కొన్నారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూదన్నది ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, సర్పంచులు జి.నర్సింహమూర్తి, కె.వరలక్ష్మి, డిప్యూటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, ఆర్డీవో అప్పారావు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ ఉమాశంకర్, డిఎల్‌డివో లక్ష్మణరావు, సిడిపివో ఆరుద్ర, తహశీల్దార్ సూర్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గోభ్యాం పంచాయతీలో అక్రమాలు



దత్తిరాజేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ నిధులులో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శి డబ్బులు డ్రా చేసారని ఎంపిటిసి కృష్ణ విలేకరుల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్లవి సర్పంచ్ నామినేషన్ వేసిన డిపాజిట్ డబ్బులు ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ఎంపీడీవోని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారని పైసలు ఇవ్వందే ఫైలు కదలడం లేదని ఎంపిటిసి అని చూడకుండా నా ఫైల్ రూ.20వేలు లంచం తీసుకున్న అధికారులు మన మండలంలోని ఉన్నారని సామాన్య వ్యక్తులకు పనులు ఎలాజరుగుతాయని ఆక్రోశం వ్యక్తం చేశారు. గోభ్యాం పంచాయతీకి సంబంధించి చేసిన పనులుకు డ్రాచేసిన డబ్బులు తెలియజేయాలని అధికారులును అడిగారు.

# మలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పాచిపెంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మలేరియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి రవిచంద్ర తెలిపారు. మండల కేంద్రమైన, పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధిపై పలు సూచన సలహాలు ఇంటింటికి వెళ్లి సిబ్బంది అందించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం లో భాగంగా మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందు చిన్న చిన్న గుంటలో నీరు నిలవకుండా చూడాలని అదేవిధంగా నిద్ర సమయంలో దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సచివాలయం పరిధిలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. అందరూ సమన్వయంతో మలేరియా నివారణ 2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధి అంతమొందించాలని వైద్యాధికారి అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.


Union Bank of India

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### స్థిర/చరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు **ఋణగ్రహీత: (1) మెసర్స్ శ్రీ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్,** ప్రొప్రయిటర్ శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుక్‌వేర్ మానుఫ్యాక్చరింగ్, ఎస్ నెం. 90/1, 93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. **(2) శ్రీమతి లక్ష్మి భాయి ద్వారంపూడి,** భర్త లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు **తేది.31-03-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,51,82,755.49 పై॥ (అక్షరములా ఒక కోటి యాభై ఒక్క లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల యాభై ఐదు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.11.05.2023** న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

| స్థిర / చరాస్థి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| **ఆస్థి నెం. 1 :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట, తాజ్‌బాబ్‌నగర్ లేఅవుట్, ఎస్ నెం. 94/34పి, 94/36పి, 94/37పి, ప్లాట్ నెం. 533, 543, 535, 536, 538, 539, 540, 541, 546, 547, 548, రావిచెట్టు వీధి, వార్డు నెం. 1, బ్లాక్ నెం. 1 కలిగిన 1222.21 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి. | రిజర్వుధర : రూ॥ 33,00,000/- (అక్షరములా ముప్పై మూడు లక్షలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 3,30,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై వేలు మాత్రమే) బిడ్ పెంపుదల : 40,000/- (అక్షరములా నలభై వేలు మాత్రమే) |
| **ఆస్థి నెం. 2 :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట, తాజ్‌బాబ్‌నగర్ లేఅవుట్, ఎస్ నెం. 94/34పి, 94/38పి, 94/39పి, ప్లాట్ నెం. 543, 544, 545, 553, 554, 555, 559, 560, 572, రావిచెట్టు వీధి, వార్డు నెం. 1, బ్లాక్ నెం. 1 కలిగిన 1111.11 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి. | రిజర్వుధర : రూ॥ 30,00,000/- (అక్షరములా ముప్పై లక్షలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 3,00,000/- (అక్షరములా మూడు లక్షలు మాత్రమే) బిడ్ పెంపుదల : 40,000/- (అక్షరములా నలభై వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది.24-04-2023
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & ఛీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

# ఉత్తమ పంచాయతీ సర్పంచులకు సత్కారాలు



**దత్తిరాజేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో భాగంగా మండలంలోని ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌కు సత్కారాలును మండలపరిషత్ కార్యాలయంలో ఈవోపీ ఆర్డి అధ్యక్షతన సోమవారం ఎంపీపీ ఎంపీడీవో చేతుల మీదుగా ఎంపికైన సర్పంచులకు, కార్యదర్శులకు సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మండలానికి ఎక్కువ పంచాయతీలు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. 9 విభాగాల్లో 27 మందికి అవార్డులు అందుకోవడం గర్వకారణం అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2010 ఏప్రిల్ 24న మొదటి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రకటించారు. దేశానికి ప్రథమ పౌరునిగా రాష్ట్రపతి, అలాగే పంచాయతీకి ప్రథమ పౌరులుగా సర్పంచే కీలకమన్నారు. గ్రామస్థాయి నుంచి రాజకీయం మొదలవుతుందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ముఖ్యంగా పారిశుధ్యం వీధిలైట్లు త్రాగడానికి నీరు క్లోరినేషన్. చేయించడం వంటివి ప్రధానంగా చేస్తే గ్రామం ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు.బమ్మిడి. అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డి వాణిశ్రీ, అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆడారు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మండలంలో ఆడారు గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్యాధికారిని డాక్టర్ ఐశ్వర్య ఆద్వర్యంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెలకు రెండుసార్లు వైద్య పరీక్షలు అందిస్తున్నామని తెలిపారు. మంచానికి పరిమితమైన వాళ్ళు మీ ఇంటి వద్దకే వచ్చి వైద్య సేవలు అందిస్తామని అలాగే రోగులు వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. గ్రామంలో 62 రకాల మందులను అందుబాటులో ఉంచామని ఎప్పుడు అవసరముంటుందో దగ్గరలో ఫ్యామిలీ డాక్టర్ ఉంటారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ ఐశ్వర్య గ్రామ ప్రజలకు తెలియపరిచారు.



# క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ వితరణ

**సంతకవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్, సిరిపురం హైస్కూల్లో క్రీడల అభివృద్ధికి తమవంతుగా సహాయం అందజేస్తామని గ్రామానికి చెందిన ఉద్యోగులు రైల్వేశాఖ అక్కలపోతు శ్రీరాములు, ఆడిటర్ అదపాక ప్రకాశరావు ప్రకాశరావు, టీచర్ పాండ్రంకి శ్రీనివాసరావు, రైల్వేశాఖ బడ్డెపు సన్యాసిరావులు అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో పాఠశాల పిడికి ఆరు వాలీబాల్స్, పది స్కిప్పింగ్ రోప్‌లు, వెయ్యి రూపాయలు, ఉదయం ప్రాక్టిస్‌కు వచ్చిన సుమారు 65 మంది పాఠశాల క్రీడాకారులకు న్యూట్రిన్ బిస్కెట్స్ ప్యాకెట్లు అందజేశారు.

# నేటి నుంచి కొత్త పొలమ్మ ఉత్సవాలు



**బొబ్బిలి ఏప్రిల్ 24 (ప్రభాత వార్త) :** బొబ్బిలి పట్టణ పరిధిలో ఉన్న మల్లంపేట గ్రామ దేవత పండుగకు సర్వం సిద్ధం చేసిన పండగ నిర్వాహకులు తెలిపారు. సోమ, మంగళ,బుధవారాల్లో మల్లమ్మపేట గ్రామ దేవత పండగ నిర్వహిస్తున్నారు. మండలంలో కోమటపల్లి గ్రామ దేవత పండుగ, ఎ.భూర్జివలస గ్రామ దేవత పండుగకు నిర్వాహలు సర్వం సిద్ధం చేసారు. మల్లంపేటలో ఘటాలు, అంజిలి రథం, తోలేళ్ల పండగతో ప్రారంభమవుతుందని పెద్దలు తెలియజేసారు. శివభాగవం, డాన్స్ బేబీ డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రామాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

# స్ప్రేయింగ్‌పై దృష్టి సారించాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్

**పార్వతీపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** జిల్లాలో మలేరియా వ్యాప్తి జరగకుండా స్ప్రేయింగ్ పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సోమవారం సమీక్షించారు. మే, జూన్, జూలై నెలలలో స్ప్రేయింగ్ జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, రెవిన్యూ, పంచాయతీ, స్వయం సహాయక సంఘాలు తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్దేశిత గ్రామాల్లో ప్రతి ఇంటా బయట మొత్తం స్ప్రేయింగ్ చేయాలని స్పష్టం చేశారు. స్ప్రేయింగ్‌ను తీవ్రంగా పరిగణించాలని ఆదేశించారు. స్ప్రేయింగ్ సక్రమంగా జరగకపోతే మలేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, అటువంటి పరిస్థితి జిల్లాలో తలెత్తరాదన్నారు. జిల్లా అధికారులు తమ శాఖకు సంబంధించిన అన్ని విషయాలు స్పష్టంగా సమీక్షించాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి జన ఔషధి కార్యక్రమం వివరాలు అప్ డేట్ చేయడం, 6 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ అప్ డేట్ చేయడంలో అశ్రద్ధ వహించరాదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలుగకుండా జనరేటర్ సపోర్ట్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దానిని విధిగా పాటించాలని పేర్కొన్నారు. విద్యుత్ విభాగాన్ని పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని బాధ్యుడుగా పెట్టాలని ఆయన ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్ తరచూ తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో అన్ని పరికరాలు వినియోగంలో ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ పంచాయతీ రాజ్



**శృంగవరపుకోట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** దేశంలో ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ పంచాయతీ రాజ్ వ్యవస్థని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం ఎస్.కోట ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో 30లక్షల మంది ప్రజాప్రతినిధులుతో నడుస్తున్న పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్దని గాంధీజీ కలలు కన్నా రామరాజ్యం పంచాయతీల ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2010 ఏప్రిల్ 24న తొలిసారిగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని అప్పటి నుంచి ప్రతీ ఏటా ఏప్రిల్ 24న పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన పలువురు గ్రామ సర్పంచ్‌లను, ఎంపీటీసీలును ఎమ్మెల్సీ రఘురాజు సన్మానించి ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ఎంపీపీలు సుధారాజు, వెంకటరమణ, ఎంపీడీవో శేషుబాబు, ఇఒపిఆర్‌డి శ్రీనువాసరావు, సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# రీసర్వే పనుల్లో విఆర్వోకు అస్వస్థత

**రేగిడి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలోని కందిశ గ్రామంలో సోమవారం రీసర్వే జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న విఆర్వో బాబాకు బిపి ఎక్కువవ్వడంతో అస్వస్థతకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న వెంటనే తహాశీల్దార్ కళ్యాణ చక్రవర్తి హుటాహుటిన గ్రామానికి 108 వాహనాన్ని పంపించారు. అక్కడ నుంచి రాజాంలోని కేర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, బాగానే ఉందని తహాశీల్దార్ చెప్పారు.



# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఉద్యోగ విధి నిర్వహణలో ఇద్దరు యువతులు స్కూటీ వాహనంపై ప్రయాణిస్తుండగా తలకి పెట్టుకున్న టోపీ మృత్యో రూపంలో వచ్చి కబలించగా ఒక యువతి మృతి చెందగా మరో యువతి తీవ్ర గాయాలు పాలైన విషాద సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని తాడికొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎల్విన్ పేట గ్రామ సచివాలయ ఒకటి, రెండులో ఎంఎల్ హెచ్‌పిగా పని చేస్తున్న ఇద్దరు వైద్య శాఖకు చెందిన పిన్నింటి లక్ష్మి, పి.అనూష అనే యువతులు తమ విధి నిర్వహణలో భాగంగా ఎల్విన్ పేట నుండి తాడికొండ పిహెచ్‌సి వైద్య కేంద్రానికి స్కూటీ వాహనంపై ప్రయాణిస్తుండగా కొత్తగూడ గ్రామ సమీపంలోని స్కూటీ నడుపుతున్న అనూష తలపై పెట్టుకున్న టోపీ సరి చేసుకునే ప్రయత్నంలో స్కూటీ అదుపుతప్పి బోల్తా పడటంతో వీరిద్దరూ తీవ్ర గాయాలు పాలైన సంఘటన చోటుచేసుకుంది ఈ సంఘటనలో వెనుకను కూర్చున్న లక్ష్మి అనే యువతికి తల వెనుకపై బలమైన గాయాలు తగిలి రక్తస్రావం జరగా వాహనం నడుపుతున్న అనూషకు ముఖంపై చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ప్రైవేటు వాహనంతో భద్రగిరి సిహెచ్‌ఎన్‌సికి క్షతగాత్రులను వైద్యం కోసం తరలించారు. ఈ క్షతగాత్రులను భద్రగిరి వైద్యులు డాక్టర్ రౌతు రవికుమార్ డాక్టర్ రమ్యాలు వైద్య సేవలు అందిస్తుండగా లక్ష్మి పరిస్థితి విషమించడంతో వైద్యం పొందుతూ మృతి చెందింది. మృతి చెందిన లక్ష్మిది మక్కువ మండలం మార్కొండే పుట్టి గ్రామంగా తెలియ వచ్చింది. గాయాల పాలైన అనూష అనే యువతది కొమరాడ మండలం శివిని గ్రామానికి చెందినదిగా సహ ఉద్యోగులు తెలిపారు. మృతి చెందిన లక్ష్మి మృతదేహాన్ని స్థానిక ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు భద్రగిరి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఈ కేసును ఎల్విన్ పేట పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.



# పోస్టాఫీసులో మహిళా సమ్మాన్ సేవింగ్స్ పథకం

## – వినియోగించుకోవాలని సబ్ పోస్ట్‌మాస్టార్ రణస్థలం శ్రీనివాసరావు పిలుపు



**వీరఘట్టం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పోస్టాఫీసులలో కేంద్ర ప్రభుత్వం స్త్రీల కోసం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ అనే సరికొత్త పథకాన్ని ప్రవేశ పెట్టిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరుతూ పార్వతీపురం మన్యంజిల్లా వీరఘట్టం మండలం నీలానగరం సబ్ పోస్ట్‌మాస్టర్ రణస్థలం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ పథకం కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉంటుందని ఏడాదికి 7.5 వడ్డీ లభిస్తుందని (చక్రవడ్డి) ఆయన తెలిపారు. మొదట ఏడాది తర్వాత పెట్టుబడిలో 40శాతం విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కనీసం పెట్టుబడి వెయ్యి రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని, అన్ని బ్యాంకుల కంటే అధిక వడ్డీ మహిళా సమ్మాన్ పథకం ద్వారా పొందవచ్చునని శ్రీనివాసరావు తెలిపారు. 5000 పెట్టుబడి పెడితే రెండు సంవత్సరాలకు 801 రూపాయల వడ్డీతో 5801 రూపాయలు లభిస్తుందన్నారు. అలాగే పది వేలరూపాయలకు 1602 వడ్డీతో 11,602 రూపాయలు, 50వేలకు 8011 వడ్డీతో 58,011 రూపాయలు, లక్ష రూపాయలకు 16,022 వడ్డీతో 1,16,022 రూపాయలు, రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే రెండు సంవత్సరాల్లో 32,044 వడ్డీతో కలిపి 2,32,044 రూపాయలు పొందవచ్చని నీలానగరం సబ్‌పోస్ట్‌మాస్టర్ రణస్థలం శ్రీనివాసరావు వివరించారు. అందరికీ అన్ని వర్గాల ప్రజలకు ఈ పథకం ఎంతో సౌలభ్యంగా ఉంటుందని దీన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించాలి

**సంతకవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలో గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికుల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 2022 ఏప్రిల్ నుండి బకాయి వేతనాలు తక్షణమే చెల్లించకపోతే మే 10 తరువాత మండల వ్యాప్తంగా సమ్మె చేస్తామని సంతకవిటి ఎంపిడిఒకు యూనియన్ నాయకులు స్పందనలో సమ్మె నోటీసు హెచ్చరించారు. అనంతరం రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు గత 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి నెల వరకు 12 మాసాలుగా జీతం ఇవ్వకుండా పని పనిచేయించుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఏవిధంగా బతకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంచాయతీలో జీతాలు ఇవ్వకపోగా గ్రామీణ ఉపాధి హామీ కూలి పనికి కూడా వెళ్ళనీయకుండా అధికారులు తీవ్రంగా వేధింపులు గురి చేస్తున్నారన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం సంతకవిటి ఎంపీడీవోకు సమస్యలతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. మండలాధ్యక్ష, కార్యదర్శులు వాసు, లక్ష్మణరావు, అచ్యుతరావు, రాంబాబు, రామయ్య, వెంకటరావు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ పంచాయతీ డే వారోత్సవాలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలో సోమవారం జాతీయ పంచాయతీ డే వారోత్సవాలు ఘనంగా జరిగాయి. 31 పంచాయతీలలో కార్యదర్శులు సర్పంచ్‌ల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగగా పంచాయతీలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను వాలంటీర్లను సన్మానించారు. ఎల్‌కోటలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అద్వర్యంలో జరిగిన పంచాయతీ డే వారోత్సవాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయతీలో ఆమలవుతున్న 17 సుస్థిర అభివృద్ధి పథకాలలో 9 పథకాలను సమర్థంగా ఆమలు పరిచి అవార్డులు పొందిన 17 మంది సర్పంచ్ లను ఎంపీపీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు చట్టబద్ధత ఏర్పడి కొన్ని హక్కులు వచ్చాయని అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాత్రమే సచివాలయాల ద్వారా గ్రామ పంచాయతీలకు ఒక గుర్తింపు, గౌరవం వచ్చిందని, గాంధీజీ కళలు గన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ పాలనతోనే సాధ్యమన్నారు. పంచాయతీలకు చట్టబద్దత వచ్చి 30 ఏళ్ళు పూర్తయిన కారణంగా ఈ ఉత్సవాలు నిర్వరిస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానేశ్వర్‌రావు, ఎంపీటీసీ యడ్ల కిషోర్, వైసీపీ నాయకులు కె.జగ్గన్నదొర, క్రిస్టమ్మదొర, ఆవాల సత్యన్నారాయణ వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం

**గజపతినగరం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని తమ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం స్పష్టంగా కనిపిస్తుందని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు పేరిట తాము చేపడుతున్న మెగా పీపుల్స్ సర్వేలో ప్రజాస్పందన తమకు ఎంతో అనుకూలంగా ఉందన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభిమానులు సైతం జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, అలాగే జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ను కూడా తమ ఇంటికి అంటించాలని కోరుతున్నారన్నారు. ఇది ఎంతో శుభపరిణామమన్నారు. ఓ రాజకీయ పార్టీకి ఇంతకంటే కావలసింది ఏముందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ గొప్ప విజయమన్నారు. నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు పేరిట చేపడుతున్న కార్యక్రమం 85% పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన 15% రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నాయకులు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు సమిష్ఠ కృషితోనే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నామన్నారు. రాష్టంలో కోటి 28 లక్షల కుటుంబాలను కలిసామని, 76 లక్షల మంది మిస్డ్ కాల్స్ ఇచ్చారని తెలిపారు .కొన్ని పత్రికలు తనపై అసత్య రాతలతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. అనుమతుల మేరకే గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. నియోజవర్గ ప్రజలకు తన పట్ల ఎంతో నమ్మకం ఉందన్నారు .ఇలాంటి తప్పుడు రాతలతో ఆ నమ్మకాన్ని చెరిపి వేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జడ్పిటిసి గార తౌడు ,పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధ రావు, మండల సురేష్, సామంతుల పైడిరాజు, కనకల సుబ్రహ్మణ్యం, రేగ సురేష్, మండల లక్ష్మునాయుడు ,లంక గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిబిసిఎన్‌సి ఆస్తులను పరిరక్షించండి

**విజయనగరం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** విశాఖలో అన్యాక్రాంతమవుతున్న సిబిసిఎన్‌సి అస్తులను పరిరక్షించే చర్యలు తీసుకోవాలని కోరుతూ సిబిసిఎన్‌సి ఆస్తుల పరిరక్షణ సమితి కన్వీనర్ సంఘమిత్ర డాక్టర్ ఆర్.ఎస్.జాన్ సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రం అందజేశారు. బ్రిటీష్ పాలనలో బీజాలు పడిన సిబిసిఎన్‌సి సంస్థ 1874 మార్చి 12న కాకినాడలో తొలుత ప్రారంభమైందన్నారు. ఆ తరువాత సిబిఎం మిషన్ శ్రీకాకుళం జిల్లా సోంపేట నుంచి అవనిగెడ్డ వరకు పలు బాప్టిస్టు సంఘాలను, వాటి పేరున ఆస్తులను సంపాదించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1975 మద్రాస్ హైకోర్టు తీర్పు ప్రకారం ఆ ఆస్తులను సిబిఎల్‌సి ట్రస్టు అసోసియేషన్‌కు బదలాయించడం జరిగిందన్నారు. 1979లో సిబిసిఎన్‌సిలో ఏర్పడిన వివాదాల కారణంగా అనేక వర్గాలు ఏర్పడటంతో సిబిసిఎన్‌సి ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలోని సిబిసిఎన్‌సి ఆస్తులలో ఒకటైన హిల్‌క్రెస్ట్ బంగ్లా స్థలంలో విశాఖ డెవలపర్, ఎం.పి ఎం.వి.వి.సత్యనారాయణ భూమిపూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సిబిసిఎన్‌సి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని, కబ్జాదారులపై సిబిసిఐడి వారితో విచారణ జరిపించాలని వినతి పత్రంలో కోరారు.



# విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్‌పోటీలు



**విజయనగరం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఇండియన్‌బ్యాంకు ఆధ్వర్యంలో విశాఖజోన్ పరిధిలో విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం క్విజ్‌పోటీలను నిర్వహించారు. విజినిగిరిలోని రామస్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో 6,7,8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు నిర్వ హించిన ఈ పోటీల్లో విజేతలకు ఆ బ్యాంకు జోనల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.ఒ.వెంకటరమణలు బహుమతులను అందజేశారు. కాగా అజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా యాంకర్ మాసం వేడుకలను కూడా నిర్వహించినట్లు జోనల్ మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా రామస్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ వసతి గృహ విద్యార్థులకు 200 కంచాలను, గ్లాసులను విరాళంగా అందించినట్లు తెలిపారు.

# పిడుగుపడి డిగ్రీ విద్యార్థి మృతి



**విజయనగరం క్రైం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం సాయంత్రం పిడుగు పడిన ఘటనలో డిగ్రీ విద్యార్థి పాండ్రంకి ఇజ్రాయిల్ (21) మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. గాజులరేగకు చెందిన ఇజ్రాయిల్‌తో పాటు ఆయన స్నేహితుడు అల్తి అఖిల్ గాజులరేగ సమీపంలో క్రికెట్ ఆడుకుంటున్న సమయంలో ఈ ఘనట చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో చిన్నపాటి వర్షం కురిసింది. ఈ సమయంలో మృతులు ఇజ్రాయిల్‌తో పాటు అఖిల్, అదే ప్రాంతానికి చెందిన కల్లుగీత కార్మికుడు గొడ్డు సురేష్‌పై పిడుగు పడటంతో ఇజ్రాయిల్ అక్కడికక్కడే మృతి చెందగా అఖిల్ సురేష్‌లు తీవ్రంగా గాయపడి జిల్లా కేంద్రాసుపరతిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితులు ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గూడెం సొసైటీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన మురళి



**గుర్ల, ఏప్రిల్ 24ప్రభాతవార్త :** గూడెం సొసైటీ చైర్మన్‌గా గుజ్జంగివలస గ్రామానికి చెందిన రెడ్డి మురళీధరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మెన్ మురళిని జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మరియు పలాస నియోజకవర్గం పరిశీలకులు కెవి.సూర్య నారాయణరాజు(పులిరాజు), జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, డీఎల్ డిఎచైర్మెన్ బెల్లాన బంగారు నాయుడు, వైసిపి యువ నాయకుడు పొట్నూరు సన్యాసి నాయుడు, తెట్టంగి, జమ్ముపేట సొసైటీ చైర్మన్ లు రవిబాబు, శ్రీను, వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు, మాజీ ఎంపిపి వరదా ఈశ్వర రావు, రెడ్డి భాస్కరరావు తదితరులు పాల్గొని దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడెం సొసైటీ అభివృద్ధిచేయడానికి తనవంతు కృషి చేయాలని సూచించారు. మండలంలో ఉన్న కెల్ల, తెట్టంగి సొసైటీలు అభివృద్ధి లో ఉన్నాయనీ వాటిని స్ఫూర్తిగా తీసుకుని సొసైటీ ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచలు, ఎంపిటిసిలు బెల్లాన వెంకటరమణ, ఇజ్జిరోతు ప్రసాద్, లక్ష్మణరావు, రెడ్డి అప్పల నరసయ్య, అట్టడ అప్పల రాజు, చిన్నం నాయుడు, వెంపడాపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆవులు మృతి

**రాజాం, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త) :** స్థానిక పొనుగుట వలస గ్రామంలో పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందాయి. సోమవారం పిడుగులతో కూడిన వర్షం పడిడడంతో ఈ సంఘటన చోటు చేసుంది. ఈ ఆవులపైనే తమ జీవనాధారం కొనసాగిస్తున్నామని పాడి రైతులు చెప్పారు. ఇలా అకస్మాత్తుగా మృతి చెందడం చూస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నామంటూ రైతులు కంటితడి పెట్టారు.



# పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి అవసరం



**మక్కువ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మక్కువ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు అన్నారు. సోమవారం శ్రీకాకులంలో నిమ్మాడ గ్రామంలో మక్కువ తెలుగుదేశం పార్టీ మాజీ అద్యక్షులు పెంట తిరుపతి రావు మర్యాదపూర్వకంగా అచ్చెంనాయుడిని కలిశారు. పార్టీలో ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలసికట్టుగా పని చేసి పార్టీని బలోపేతం చేయాలని అచ్చం నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో శంబర ఎంపీటీసి తీళ్ల పోలినాయుడు, టీడీపీ సీనియన్ నాయకులు చొక్కాపు బుచ్చి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సస్పెన్షన్‌లను తక్షణమే ఎత్తివేయాలి

## – ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్

**నెల్లిమర్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** విద్యాశాఖాధికారులను, ఉపాధ్యాయులను విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల పేరుతో వెల్లి సస్పెన్సన్‌లు చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు నిరసన తెలిపాయి. వెంటనే సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని వారంతా డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్‌సి భవనం వద్ద సోమవారం సమావేశమయిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సస్పెన్షన్‌లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్ మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు చేసిన తప్పులను ఉపాధ్యాయులు,కింది స్థాయి అధికారుల పై నెట్టివేసి బలిపశువులను చేయడం భావ్యం కాదని అన్నారు. నాసిరకం జెవివి కిట్‌లుసరఫరా చేసిన ఏజెన్సీలపై పాఠ్యపుస్తకాల సకాలంలో అందించలేని ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టకుండా కావాలనే చేయని తప్పులకు ఉపాధ్యాయులను నిందించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు కడలి సత్యసాయి గణేష్, ఎపిటిఎఫ్ నాయకులుచందక అప్పలనాయుడు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర నాయకుడు సూర్యనారాయణ, యుటిఎఫ్ నాయకురాలు విజయకుమారి, మండల శాఖ అద్యక్షుడు మద్దిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక వసతులతో ఏయూ సుసంపన్నం

**-అభివృద్ధి కార్యక్రమాల ప్రత్యక్షంగా పరిశీలన -ప్రగతి కార్యక్రమాలను మీడియాకు వివరించిన వీసీ**

**-నాలుగు సంవత్సరాల కాలంలో ఘనమైన వృద్ధిని సాధించిన ఏయూ**

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఏయూలో మౌలిక వసతులతో సుసంపన్నం చేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఏయూలో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ఉదయం మీడియా ప్రతినిధులకు స్వయంగా చూపిస్తూ వివరించారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుంచి ప్రారంభమైన మీడియా టూర్ సుమారు నాలుగు గంటలపాటు సాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సిటిజన్‌గా యువతను తీర్చిదిద్దుతూ భారత్ ను విశ్వగురువుగా నిలపడానికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. నూతన విద్యావిధానాన్ని శతశాతం కార్యరూపంలో చూపుతూ విద్యను అందిస్తున్న విధానం వివరించారు. వర్సిటీలో క్రీడ, మౌలిక వసతులు హాస్టల్స్ నిర్మాణం, స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఉపాధి అవకాశాలు సృష్టించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆవిష్కర్తలను తీర్చిదిద్దే విధంగా ఆ హాల్ ఏర్పాటు చేశామన్నారు. ఆ హాల్లో 92 స్టార్టప్ కంపెనీలు పనిచేస్తున్నాయన్నారు. సిరిపురం వద్ద నిర్మించిన ఫార్మహబ్ ఎమిమెంట్ త్వరలో సేవలు ఆరంభిస్తుందన్నారు. దీనిలో నాలుగైదు ఫార్మ పరిశ్రమలు భాగస్వామ్యం స్వీకరిస్తామన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థులు వీటిని వినియోగం చుకోవచ్చునన్నారు. ఎంఎలిఆర్ విభాగంలో అవంతి ఫౌండేషన్‌తో దాదాపు రూ. 12కోట్ల వ్యయంతో వెటర్నిటీ ఇతర మౌలిక వసతులు అభివృద్ధి చేసామని వివరించారు. ఇంజనీరింగ్ విభాగంలో కంప్యూటర్ సైన్స్ విభాగం వద్ద నూతనంగా నిర్మించిన డిజిటల్ జోన్‌లో 10స్మార్ట్ క్లాస్ రూమ్‌లు సమావేశ మందిరాలు 650 కంప్యూటర్లతో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించే సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో అత్యంత ప్రాచుర్యం పొందే డ్రోన్ టెక్నాలజీ ప్రత్యేకంగా ఒక అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్ రూపకల్పన, వినియోగం తయారీ వంటి అంశాలలో యువతకు ఈ కేంద్రం శిక్షణ అందిస్తుందని హెలిపాడ్ (గ్రౌండ్) చేరవలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. విశ్వవిద్యాలయం కళలకుప్రోత్సాహం అందిస్తోమన్నారు. దీనిలో భాగంగా దాతలు వర్సిటీ నిధులతో కెవి గోపాల్ స్వామి ఆడిటోరియంని పునర్వైభవం తీసుకువస్తున్న విధానం వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ పనితీరును మీడియా ప్రతినిధులకు వివరించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎ ఎల్‌పిజె హాస్టల్ భవనాన్ని సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేయడం ప్లేస్‌మెంట్స్ తదితర అంశాలను వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతిని సమాజానికి తెలియజేసే విధంగా మీడియా కృషి చేయాలని వీసీ కోరారు. ఈకార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ వి కృష్ణమోహన్, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ ప్రిన్సిపాల్స్ ఆచార్య జి శశిభూషణరావు, ఆచార్య వై రాజేంద్రప్రసాద్, ఆచార్య టి శోభశ్రీ ఆచార్య కె విశ్వేస్వర రావు, ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ ఆచార్య ఏ కె ఎం ప్రసాద్, ఆచార్య టి షారోన్‌రాజు, ఆచార్య వెంకటరావు, ఆచార్య ఎన్‌ఏడి పాల్ తదితరులు పాల్గొన్నారు.





## జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా సాలూరు

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాల పరిధిలో ఉన్న జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఇంటిగ్రేటెడ్ విశాఖపట్నం రీజియన్‌కు అధ్యక్షులుగా సాలూరు మోహన్‌రావు, సెక్రటరీగా సాయిరాం, కోశాధికారిగా కృష్ణమోహన్, సహా అధ్యక్షులు పాపయరాజు, సంయుక్త కార్యదర్శి చంద్రరావు, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సర్వసభ సమావేశంలో దా ్వరకానగర్‌లో గల న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ డివిజనల్ ఆఫీస్‌లో అనేక జిల్లాల నుండి అన్ని జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి హాజరైన ఏజెంట్ల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం 2023 నుంచి 2026 కాలపరిమితికి గాను పనిచేయడం జరుగుతుంది ఏజెంట్ల సమస్యలు ఎప్పటికప్పుడు కంపెనీల ఆఫీసర్లను కలిసి పరిస్కరించుకోవచ్చని నూతన కార్యవర్గం తెలిజేశారు. హాజరైన ఏజెంట్ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని సన్మానించివారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేలా కార్యదర్శులు చొరవ చూపాలి

**సచివాలయాన్ని సందర్శించిన నగర మేయర్ గొలగాని**



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను మరింత ముందుకు తీసే కెళ్ళిందుకు సచివాలయ కార్యదర్శిలే కీలకమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఆరవ జోన్ 77వ వార్డు పరిధిలోని అప్పికొండలోని నిమ్మిదొడ్డి సచివాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆమె కార్యదర్శుల మూమెంట్ రిజిస్టర్ హాజరు డైరీలను పరిశీలించారు. కార్యదర్శులు అందరూ నిబద్ధతగా పనిచేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారి ముంగట అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పందనలో వచ్చిన ఆర్జీలను కాలయాపన చేయకుండా నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు. వార్డు కార్పొరేటర్ తో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు రామకృష్ణాపురంలో మంగళవారం సీసీరోడ్లుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత హాజరయ్యారు. అనంతరం ఆమె చేతులు మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, పార్టీ నాయకులు కాకర గోవింద్, నల్ల సింహాచలం, కాండ్రేగుల వెంకటేశ్వరరావు, లింగాల వెంకట శ్రీధర్, నందిక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మైమరపించిన ఘంటసాల మధుర గీతాలు



జగదాంబ, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

పాటే మీ మా ప్రాణం సంగీత సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను మైమరపించింది. కార్యక్రమాన్ని సోషల్ మీడియాస్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, ప్రముఖ గాయకులు గోకా రామకృష్ణతోకలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘంటసాల గీతాలతో అలరించారు.గాయులు నాగులాపల్లివెంకటేశ్వరరావు వెంకటేష్ మాష్టారు, పార్థసారధి, మాధురి, వివిఎన్ మూర్తి, రాజారావు, గౌరీ, బొమ్మిడి సత్యనారాయణ, పళ్ళమను, ఆదిలక్ష్మి,జాస్మిన్ తదితరులు వివిధ గీతాలను ఆలపించారు. పాండురంగ మహాత్యం చిత్రం నుంచి హే కృష్ణా ముకుందా..అంటూ ప్రార్థ గీతంతో నాగులపల్లివెంకటేశ్వరరావు ఆలపించిన గీతంతో ఆరంభమై దాదాపు 34 సినీ గీతాలు ఆలపించి ప్రేక్షకులను మైమంపించారు. విరిసింది వితహాయి...చల్లగా చూడాలి... నన్ను ఎవరో తాకిరి... సిగ్గు...సిగ్గు, చెప్పలేని ...ఏ నిమిషానికి... అన్నయ్య కలలే రేపెను ... అంటూ వివిధ సోలో, యుగళగీతాలు ఆలపించారు.

## ప్రకృతి ప్రసాదించిన గొప్పవరం కాలానుగుణంగా లభించే ఫలాలు

**- మండే ఎండల్లో తాజా తాటి ముంజులు తింటే ఆ ముంజులే వేరు**

**: ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్**

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



వేసవిలో లభ్యమయ్యే తాటి ముంజులను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఎంతో ఇష్టంగా తినా న్నరు. శరీరానికి చల్లదాన్ని ఇవ్వడంతో పాటు మంచి రుచిని వుండడంతో ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్థాయి అని అన్నారు. తాటి ముంజులు గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేకంగా వెళ్ళవలసి ఉన్నప్పటికి ప్రస్తుత కాలంలో నగరాల్లో లభ్యం కావడం సంతోషదాయకం అని అన్నారు. ఈ కార య్రక్రమంలో వైసీపీ యువజన విభాగం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గమ్మను దర్శించుకున్న మేయర్ దంపతులు



ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

అమ్మ ఆశీస్సులు ఉంటే అపజయాలే ఉండవని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ శ్రీకాంత్‌నగర్ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం విజయదుర్గామ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని మేయర్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. మేయర్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విజయదుర్గామ్మ ఆలయ వారికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి చల్లని చూపులు నగర ప్రజలపై ఎల్లవేళల ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ముగిసిన ప్రత్యేక శిబిరం

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



స్థానిక డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పధకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి ప్రత్యేక సేవా శిబిరం నిన్నటితో ముగిసింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆంధ్రా యూనివర్సిటీ బిసిడి ఈ కోఆర్డినేటర్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత ప్రొ.ఎన్ఏడి పాల్ ప్రారంభించారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి రత్నభారతి ముఖ్యఅతిధులకు వారం రోజులు పాటు ప్రత్యేక సేవా శిబిరంలో నిర్వహించిన పలు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు గురించి ఇందులో భాగంగా విద్యార్ధులు కోసం నిర్వహించిన సామాజిక అంశాలు అయన పర్యావరణ పరిరక్షణ మన భూమి మన బాధ్యత, మత్తుమందుల నిషేదం మొదలగు అంశాలపై ర్యాలీ అవగాహన సదస్సులు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు కళాశాల శుభ్రత మనఅందరి బాధ్యత అని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిధి ప్రొ.పాల్ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ప్రొఫెసర్ ఎన్ఏడిపాల్ డా.సుధీర్, డాక్టర్ శామ్యూల్ డేవిడ్‌రాజు, వాలంటీర్స్ చేసిన పలు సంస్కృతిక కార్యక్రమంఆలు గురించి తెలియజేశారు. ముఖ్యఅతిధి బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి డా.రవిబాబు డా.ఆర్ కుసుమకుమారి డా. సిశ్రీవాణి, డాక్టర్ పి ఆర్ వాణి,డాక్టర్ ప్రవీణ, డా.డి శారద, డా.రేఖ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణపురం, తుమ్మపాల, సంపతిపురంలలో గ్రామసభలు నిర్వహణ



అనకాపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురం హెచ్ఓ తుమ్మపాల సంపతిపురం గ్రామంలో బాబుజగజీవన్ రామ్ ఉత్తరాంధ్రసుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు భూములను భూసేకరణ ఇటీవల ప్రకటింఇన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లో వచ్చిన తప్పులు సమవరణలు చేయుటకొరకు సంబంధిత రైతులు, నుంచి అభ్యంతరములను స్వీకరించుటకు గ్రామ సభలను సత్యనారాయణపురం, సంపతిపురం గ్రామాల రైతులతో మంగళవారం నాడు గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతులు గ్రామ రెవెన్యు, అధికారులు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు ఇంజనీరింగ్ సిబ్బంది అదేవిధంగా కె రమామణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ( భూ.సే) వారు జేడి లివింగ్ స్టన్ స్పెషల్ డిప్యూటీ తాహసిల్దార్ రెవిన్యుఇనె ్సిక ్టర్ కొండబాబు, భాస్కరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ పిఐపిఎల్ఎంసి విశాఖ వారు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక ్టర్ కె రమామణి, మాట్లాడుతూ రైతులు తమ అభ్యంతరం లను ఇవ్వాలని అదేవిధంగా తమ ఫీల్డ్ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరియున్నారు.



## హస్తకళాకారుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న నాబార్డ్ స్టాల్ ఇన్‌మాల్




జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త

ఎట్టకేలకు గ్రామీణ హస్తకళాకారుల కుటుంబాల్లో వెలుగు కనిపిస్తున్నాయి. హస్తకళాకారుల ఆర్థిక పరిస్తితి కూడా మెరుగుపడుతోంది. హస్తకళాకారుల కులుంబాలు ఆర్థికంగా బలపడుతున్నాయి. కళాకారులు పడిన శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఫలితంగా వారిజీవితాల్లో నూతన ఉత్తేజం నిండుకుంది. ఇన్నాళ్ళు ఎన్నో వ్యవప్రయాసలకు గురై అనేక ఉత్పత్తులను తయారుచేసేవారు. అయితే వాటికిసరైన మార్కెటింగ్ సదుపాయం లేకపోవడంతో చేసిన ఉత్పత్తులు అమ్ముడు కాక తగిన గిట్టుబాటుధర రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులుపడేవారు. కానీ నేడుగ్రామీణ హస్తకళాకారుల తలరాతను మార్చేందుకు నాబార్డ్‌నేస్తం సంస్థ చొరవచూపాయి. ఫలితంగా నేడు గ్రామీణ హస్తకళాకారులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. తాము తయారు చేసినుత్పత్తులను వారే స్వయంగా పట్టణాల్లో విక్రయించుకుంటూ బాగానే లాభాలు ఆర్జిస్తున్నారు. నాబార్డ్ నేస్తం సంస్థ ప్రతినిధుల విశేష కృషి ఫలితంగా నేడు గ్రామీణ హస్తకళాకారుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలు అన్నచందంగా సాగుతుంది. నాబార్డ్ అధికారులు, నేస్తం సంస్థ ప్రతినిధులు రాష్ట్రంలోని వివిధ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు రకాల హస్త కళాకారులను ఒకే వేదికపైకి చేర్చడంలో సఫలీకృతులయ్యారు. పట్టణాల్లో వారికి ఉచితంగా స్టాల్స్ పెట్టుకునేందుకుఉందేందుకు ఏర్పాటులచేస్తున్నారు. దీంతో హస్తకళాకారులు తాముతయారుచేసిన ఉత్పత్తులను నాబార్డ్ ధికారుల, నేస్తం సంస్థ ప్రతినిధులు ఉచితంగా ఏర్పాటుచేసిన స్టాల్స్‌లో పెట్టివిక్రయిస్తున్నారు. నగర వారసులు హస్తకళాకారులు ఉత్పత్తులను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో హస్తకళాకారుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోంది.నగరంలోని సిఎంఆర్ సెంట్రల్‌లో స్టాల్ ఇనమాల్ పేరుతో ఏర్పాటు చేసిన హస్తకళాకారుల స్టాల్స్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కంబాల కొండ జాతీయ రహదారిలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఆరిలోవ పోలీసులు అందించిన వివరాలు ప్రకారం దొండపర్తికి చెందిన సారిక సునీత(30) అనే మహిళ మధురవాడలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తుండేది. రోజువారి లాగే మంగళవారం ఉదయం ఆసుపత్రికి తన స్కూటీపై వెళ్తుండగా కంబాలకొండ జాతీయ రహదారిలో స్కూటీ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో అదే దారిలో వెళ్తున్న లారీ తన తలపై నుండి వెళ్ళడంతో ఆ మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసు ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ. అనిత్‌కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజక వర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## అహోర్నిశలు అంకిత భావంతో పనిచేసిన నాయకుడు రాజబాబు

**పంచకర్ల రమేష్‌బాబు**

ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల జోన్లు ఎస్సీ సెల్ ఇంచార్జుగా ఆరిలోవకు చెందిన అల్లంపల్లి రాజబాబు నియమితులైన సందర్భంగా విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన నాయకడు అల్లంపల్లి రాజబాబు అని, అధిష్టానం అప్పగించిన బాధ్యతలను మూడు జిల్లాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆవిర్భావానికి ముందు ఓదార్పు యాత్ర నుంచి పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ నిర్మాణం కోసం అహోర్నిశలు అంకిత భావంతో పనిచేసిన నాయకుడు రాజబాబు అని ఆయన్ని ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పతివాడ వెంకటలక్ష్మి, చొక్కర శేఖర్, విక్టర్, వానపల్లి ఈశ్వరరావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## సంపూర్ణ సమ్మేళన టీవీ హాయర్

ఆరిలోవ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఇంటి కోసం ఉపయోగించే గృహోపకరణాల తయారీలో హెయిర్ అప్లయెన్సెస్ ఇండియా ఇప్పటి వరకు ఎన్నో అద్భుతమైన ఉత్పత్తుల్ని అందించిదని తాజాగా క్యూఎల్డీ సిరీస్ టీవీని గూగుల్ తో ప్రారంభించినట్లు హాయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు సతీష్ ఎన్ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. హాయర్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఇండస్ట్రీలో అత్యుత్తమ పిక్చర్ క్వాలిటీతో క్యూఎల్ఈడీ టీవీ విభాగంలోకి ప్రవేశింస్తుందని, ఇది ఆవిష్కరణ, రూపకల్పన స్మార్ట్ సాంకేతిక నైపుణ్యాల యొక్క సంపూర్ణ సమ్మేళన మని.సరికొత్త క్యూఎల్ఈడీ టీవీ సిరీస్‌ను ప్రారంభించడంపై మాకు చాలా ఆనందరంగా ఉందని ఇది వినియోగదారులకు టీవీని చూడటంలో కొత్త అనుభవాన్ని అందిస్తుందన్నారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**

ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

**డిమాండ్ నోటీసు**

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)**

**ఋణగ్రహీత:** (1) **శ్రీ రామకృష్ణ గండి,** తండ్రి : లేటు జి. రామచంద్రుడు, సమీప నెం.1-1-49/2, ఎస్.నెం.165, ప్లాట్ నెం.10 భాగం, చిన్నముషిడివాడ గ్రామం, ప్రశాంతి నగర్ ఏరియా, డివిజన్ నెం.70, జోన్-6, పెందుర్తి మండలం, జివిఎమ్‌సి, విశాఖపట్నం - 530047. **(2) శ్రీమతి గండి లక్ష్మి (సహ-ఋణగ్రహీత),** భర్త : గండి రామచంద్రుడు, సమీప నెం.1-1-49/2, ఎస్.నెం.165, ప్లాట్ నెం.10 భాగం, చిన్నముషిడివాడ గ్రామం, ప్రశాంతి నగర్ ఏరియా, డివిజన్ నెం.70, జోన్-6, పెందుర్తి మండలం, జివిఎమ్‌సి, విశాఖపట్నం - 530047.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - హౌసింగ్ లోన్ - 26170600023019 & కోవిడ్ పర్సనల్ లోన్ - 26170600022870 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.07-03-2023న** మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.29-01-2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.22,60,086.40 పై** (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై వేల ఎనభై ఆరు రూపాయల నలభై పైసలు మాత్రమే) + **తేది.31-12-2022** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం - 530047, జివిఎమ్‌సి, పెందుర్తి మండలం, జోన్-6, డివిజన్ నెం.70, ప్రశాంతి నగర్ ఏరియా, చినముషిడివాడ గ్రామం, ప్లాట్ నెం.10, ఎస్.నెం.165, నెం.1-1-49/2 వద్ద 144.44 చ॥గ॥ల పడమర భాగంలో 288.88 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి యావత్తు ఆస్తి శ్రీ గండి రామకృష్ణ, తండ్రి : లేటు జి.రామచంద్రుడు & శ్రీమతి గండి లక్ష్మి, భర్త : లేటు జి.రామచంద్రుడు గార్ల పేరున కలదు. **హద్దులు: ఉత్తరం** : 20 అ॥ల రోడ్డు, **దక్షిణం** : 40 అ॥ల రోడ్డు, **తూర్పు** : ఇతరులకు అమ్మిన ఆస్తి, **పడమర** : ప్లాట్ నెం.9.

**తేది : 25-04-2023** సం/- **అధీకృత అధికారి**
ప్రదేశం : విశాఖపట్నం **బ్యాంక్ ఆఫ్ బరోడా**



**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I, Badampudi Mary Jeevana Jyothi** W/O Badampudi Raja Elisha, R/O 12-14-8/7, Church Street, Tadepalligudem, WG changing my name from Badampudi Mary Jeevana Jyothi to Badampudi Mary Jeevan Jyothi W/O Badampudi Raja Elisha henceforth being called as Badampudi Mary Jeevan Jyothi for all purposes.

**(Ro.No. 3658 )**

★ **I, Badampudi Renuka, W/O** Badampudi Anand Bezaleel, R/O 12-14-8/7, Church Street, Tadepalli gudem, WG changing my name from Badampudi Renuka to Badampudi Renuka Devi, W/O Badampudi Anand Bezaleel henceforth being called as Badampudi Renuka Devi for all purposes.

**(Ro.No. 3675 )**

**FOR SALE**

★ **ARILOVA 120 sq. yds single** Floor 02 portions, Visakha patnam. Genuine Buyers only **Contact: 7207667321**

**(Ro.No. 3642 )**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఆంగ్లంపై పట్టుతో ఉజ్వల భవిష్యత్ : డైట్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్



భీమునిపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రపంచ ఆంగ్ల దినోత్సవం సంధర్భంగా డైట్, భీమునిపట్నం, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సీనియర్ ఉపన్యాసకులు జి.జి.ఎస్. నాగేశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, ఎల్. సుధాకర్ ఛాత్రోపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయుల నుద్దేశించి భవిష్యత్ అంతా ఆంగ్లంతోనే ముడుపడి ఉందని, అందరూ ఆంగ్లంపై పట్టు సాధించాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్‌ను పొందాలని కోరారు. తన విద్యార్థి దశలో ఆంగ్లం ఎలా సహకరించిందో స్వీయ అనుభవాలను పంచుకున్నారు. తెలుగు మాధ్యమంలో చదువుతున్నప్పటికీ ఆంగ్లంపై నిరంతర సాధనతో భయాన్ని పోగొట్టుకోవచ్చని పిలుపునిచ్చారు. ప్రపంచం ఒక కుగ్రామమైన వేళ ఆంగ్లం తప్పనిసరి అని అన్నారు. ఆంగ్లంపై పట్టు ఉన్న వారికి ఉన్నతోద్యోగం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన వివిధ అంశాలను ఉపన్యాసకులందరు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో నాటికలు, నృత్య ప్రదర్శనలు, కథా కథనం, స్కిట్‌లు, సెమినార్ పేపర్‌లు ప్రదర్శించారు. ముందుగా ప్రముఖ ఆంగ్ల రచయిత విలియం షేక్ స్పియర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి విలియం షేక్ స్పియర్ ఆంగ్ల సాహిత్యానికి చేసిన సేవలను జి.జి.ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. ఆంగ్లంపై మక్కువతోనే పాఠాలు బోధించాలని కోరారు. తరువాత ఛాత్రోపాధ్యాయులు బృందాలుగా ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా అందరినీ ఆకట్టుకున్నాయి. అబ్బాయిలు ప్రదర్శించిన ఫన్నీ మైమ్ చాలా ఆకట్టుకుంది. ప్రోత్సాహమిస్తే నాటికలైనా, కథలైనా, నృత్య ప్రదర్శనలైనా చేయగలరని ఛాత్రోపాధ్యాయులు మరొక సారి నిరూపించారు. ఉపన్యాసకులు జె.మాధవి, సారిపల్లి త్రినాధరావు, పి.హరిణి, ఎం.మహాలక్ష్మి, షేక్ అల్లాఉద్దీన్, గొట్టేటి రవి, సోమయాజులు, ఛాత్రోపాధ్యాయుల ప్రదర్శనలను తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో ప్రధమ, ద్వితీయ సంవత్సర ఛాత్రోపాధ్యాయులు తమకు ప్రోత్సాహం ఇచ్చిన సంస్థ ప్రధానాచార్యులు యు.మాణిక్యం నాయుడుకి, ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కొత్తమ్మ తల్లి, దుర్గాలమ్మ, ఎల్లారమ్మ తల్లి పసుపుకుంకుమ మహోత్సవాలు



భీమునిపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

తగరపువలసలో శ్రీ కొత్తమ్మ తల్లి, శ్రీ దుర్గాలమ్మ తల్లి, ఎల్లారమ్మ తల్లి పసుపు కుంకుమ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ముగ్గురు అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. మంగళవారం ఎండ ఎక్కువగా ఉండటంతో భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా ఆలయం వద్ద టెంట్‌లను వేశారు. ఆలయాల వద్ద భక్తుల సేద తీరడానికి యూత్ ఆధ్వర్యంలో ఎక్కడికి ఎక్కడ మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. బైపాస్ రోడ్‌లో గల ఎల్లారమ్మ తల్లిని జనసేన పార్టీ భీమిలి నియోజవర్గం ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్ దర్శించుకున్నారు. అనంతరం మంచినీళ్లు మజ్జిగ అందరికీ పంపిణీ చేశారు. భీమిలి జోన్ 1వ వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి మజ్జిగను పంపిణీ చేశారు. దుర్గాలమ్మ గుడి వద్ద కాణిపాకం యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ, లెమన్ వాటర్ పంపిణీ చేశారు. తగరపువలస దేవి స్వీట్స్ వారి ఆధ్వర్యంలో చక్కెర పొంగలి పంపిణీ చేశారు.

## తండ్రి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడుస్తున్న తనయుడు



ఆనందపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

పేద ప్రజల పాలిట పెన్నిధిగా నడుస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిర్వాకం పుణ్యమా అని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆ పథకాన్ని నిర్వహించలేమని చేతులెత్తేయడంపై ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆ పథకానికి తూట్లు పొడిచే విధంగా ఉందని నవీన్ జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్న కారణంగా తర్వాత తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఆ పథకానికి మరిన్ని హంగులు దిద్ది పేద బడుగు బలహీన వర్గాలకు మరింత సేవ చేయాలన్న తపనతో ఆ పథకాన్ని కొనసాగించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత, అనవసర ఖర్చుల కారణంగా ఈ పథకానికి తూట్లు పడుతున్నాయని, గత కొన్నాళ్లుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స చేసిన ప్రైవేట్ ఆసుపత్రులకు కోట్లాది రూపాయలు బకాయి పడటంతో ఇప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులు ఇక తాము రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సలు అందించలేమని చేతులెత్తేస్తున్నట్లుగా వార్తలు సామాజిక మాధ్యమాల్లో వస్తుండడంతో పేద బడుగు బలహీన వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రి వర్గాలతో సంప్రదింపులు జరిపి రాజీవ్ ఆరోగ్యశ్రీ నిర్వహణలో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురై తగిన మూల్యం చెల్లించక తప్పదని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

### ఉపాధి హామీ పథకం బడ్జెట్ తగ్గించడం..

## కూలీ బ్రతుకులతో ఆడుకోవడమే బిజెపి లక్ష్యం : సిపిఐ



గొలుగొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చీడిగుమ్మల, యర్రవరం గ్రామాలలో వామపక్షాల ప్రచార భేరి కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టు పెట్టి నిరుద్యోగులను గాలికి వదిలేసి కార్పొరేట్ సంస్థలను పెంచిపోషిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని పాడి కట్టబడిన పేద, మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరలను ఆకాశమునకు అంటుకునే విధంగా ప్రజలపై ధరలు పెంచుకుంటూ పోతున్నారన్నారు. పథకాలు పేరుతో ప్రజలను మభ్యపెట్టి మరోచేతితో పన్నులు భారం వేస్తున్నారని బి.జె.పి, వై.ఎస్.ఆర్.సి.పి పార్టీలను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా సంఘాలు జి.గురుబాబు, డి.సి.హెచ్.క్రాంతి, మండల కార్యదర్శి మేకా భాస్కర్, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు జి.రాఘా కృష్ణ, ఎన్.శ్రీరామమూర్తి, కె.అప్పలనాయుడు, మర్రి అప్పలనాయుడు, కిల్లాడ రాము, సుర్ల శ్రీరామ మూర్తి పార్టీ కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు శీతల పానీయాలు అందించిన సర్పంచ్ రఘురాం



గొలుగొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

సిహెచ్ నాగాపురం పంచాయితీలో ఉపాధి పనులు నిర్వహిస్తున్న ప్రదేశాల్లో సర్పంచ్ యలమంచిలి రఘురాం కూలీలకు శీతల పానీయాలు అందజేశారు. స్థానిక చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలు వద్దకే కూల్ డ్రింక్స్ తీసుకెళ్లి పంచారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉదారంగా తన సొంత నిధులతో కూల్‌డ్రింకులను సమకూర్చినట్లు తెలిపారు. ఉపాధి పనుల్లో పాల్గొనే వారు ఎండకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అప్పుడప్పుడు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. సుమారు 200 మందికి పైగా కూలీలకు ఈ శీతల పానీయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, ఉపాధి కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రావిటీ పనులను పరిశీలించిన జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో గ్రావిటీ పనులను జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పరిశీలించారు. నూతనంగా మంజూరైనటువంటి గ్రావిటీ పనులను వేగవంతం చేయాలని వేసవి కావస్తున్న కారణంగా మండలంలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

## మలేరియాపై అవగాహన ర్యాలీ



ఆనందపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆనందపురం మండలం కుసులవాడ పంచాయితీ పరిధిలో ఇచ్ఛాపురం గ్రామంలో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి మాట్లాడుతూ మలేరియాలో జ్వరం రెండు రోజులు ఒకసారి వస్తుందని ఈ రెండిటిలో ప్లాస్మోడియం ఫాల్సిఫారం ఎక్కువ ప్రమాదకరమైనదని ఈ రకం మలేరియాలో మెదడు ఇతర అవయవాలలో దుష్పరిణామాలు ఏర్పడి మరణం కూడా సంభవించవచ్చని ప్లాస్మోడియం జీవిత చక్రం ప్లాస్మోడియం మనిషి నుండి మనిషికి వాహకాలయన అనాఫిలస్ తెగకు చెందిన ఆడదోమల ద్వారా వ్యాపిస్తుందని వ్యాధి లక్షణాలు ద్వారా ఈ వ్యాధి వస్తుందని చలి వణుకుతో కూడిన విపరీతమైన జ్వరం తల నొప్పి, ఒళ్ళు నొప్పులు వికారం ఉంటుందని కొద్ది గంటల తర్వాత శరీరం వేడిగా ఉండి రానురాను జ్వరం తీవ్రత హెచ్చుతుందని ఆ తర్వాత విపరీతమైన చమట పట్టి జ్వరం తగ్గుముఖం పడుతుందని లక్షణాలను బట్టి రక్తంలో పరాన్న జీవులను కనుక్కోవడం ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చని వ్యాధి నివారణ చర్యలు నీటి నిల్వలను అరికట్టడం దోమతెరలను వాడడం, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ఫ్రైడే ప్రతి శుక్రవారం పాటించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబ మూర్తి, సిహెచ్ఓ పి.స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు మెట్టదేవి, ఆర్.నాగేశ్వరరావు, ఆశా కార్యకర్త దేవుడమ్మ, అంగన్వాడీ కార్యకర్త, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ ప్రజాప్రతినిధుల సమావేశంలో సుజాత



గొలుగొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ ప్రజా ప్రతినిధులు సమావేశంలో ఎల్ పురం మేజర్ పంచాయితీ సర్పంచ్, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షురాలు లోచుల సుజాత పాల్గొన్నారు. తాడేపల్లి వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని జిల్లా ఎస్సీల సమస్యలపై వాణి వినిపించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను తెలియజేస్తూ రాబోయే రోజుల్లో వారికి అందించే సంక్షేమ పథకాలపై వివరాలను తెలుసుకున్నారు. అలాగే పార్టీ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి వేరుగా నాగార్జున ఇలానే కలిసి స్థానిక సమస్యలను వివరించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎస్సీలను మరింత ఏక తాటిపై నడిపించే విధంగా ప్రణాళికలు తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం



పీఎం పాలెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు విడుదల రజిని ప్రదర్శన శాలను ప్రారంభించారు. పెందుర్తి శాసన సభ్యులు అదీప్‌రాజ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు సమక్షంలో జరిగింది. తదుపరి పెద గంట్యాడ మండలం నమ్మిదొడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పార్లమెంట్ సభ్యులు డా.బి.సత్యవతి, పెందుర్తి శాసన సభ్యులు అదీప్‌రాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. తదుపరి లంకెలపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు విడుదల రజిని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొలగాని హరి వెంకట కుమారి, మేయర్, జీవీఎంసీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా మలేరియా అధికారి మణి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన వైద్యాధికారి



పీఎం పాలెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, విద్యుత్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వైద్యాధికారి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది అందరు ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం.వరకు సమయపాలన పాటించాలని, ఇదేవిధంగా అన్ని యుపిహెచ్‌సిల వైద్యులు, సిబ్బంది తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి) లను గుర్తించి టి.టి. అందచేయాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలు అయ్యేలా ప్రోత్సహించాలని, శస్త్ర చికిత్స ప్రసవాలను తగ్గించాలని ప్రజలకు ఈ విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. తదుపరి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో డా.ఎన్.రమారెడ్డి, డా.బదరినాద్, డా.శశి భూషణ్, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం



పీఎం పాలెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నెలాఖరు మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధికార ప్రభుత్వానికి సమస్యల మీద వినతిపత్రం ఇచ్చారు. పౌర సంక్షేమ సంఘం తరఫున గ్రంథాలయం ఎస్సీ హాస్టల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఆటల మీద కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగినది అలాగే చలివేంద్రలు జీవీఎంసీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసేవారు ఈసారి ఏర్పాటు చేయలేదని చెప్పి తెలియపరిచారు. అలాగే పౌర సంక్షేమ సంఘం తరఫున చలివేంద్రం మధురవాడ చంద్రంపాలెం స్కూల్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేస్తామని చెప్పి పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ తెలిపారు. అలాగే పౌర సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ ఒక సంక్షేమ సంఘం కార్యక్రమంలో ఈ విషయం మీద చర్చించారు. ఈ కార్యక్రమంలో బెల్లపు పాపారావు, నాగేశ్వరరావు, జగన్మోహన్‌రావు, బ్రిక్స్ శ్రీనివాసరావు వరలక్ష్మి, నూకవరపు బాబ్జి, అప్పన్న, ఆశాజ్యోతి, ఆశా స్వరూప్, ఉమామహేశ్వర, పాల్గొన్నారు.

## గిరిజన రోగులకు తక్షణ చికిత్సలు అందించండి



పాడేరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త

గిరిజన రోగులకు తక్షణ చికిత్సలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా కెజిహెచ్ డాక్టర్లను కోరారు. మంగళవారం కెజిహెచ్‌లో గల ట్రైబల్ సెల్‌ను సందర్శించిన డిఎమ్‌హెచ్ఓ మాట్లాడుతూ అత్యవసర చికిత్సల కోసం కెజిహెచ్‌కు వచ్చిన గిరిజన రోగుల కోసం ఏర్పాటు చేసిన గిరిజన సెల్‌లో వారికి ఆరోగ్య రీత్యా అందాల్సిన సేవలు అందించేందుకు సెల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అదేవిధంగా అత్యవసర సమయంలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజనుల ఆరోగ్య అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పథకాల ఫలాలు వారికి అందేలా, వారు అనారోగ్యం నుంచి కోలుకొని ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దే ఆలోచనతో సిబ్బంది విధులు నిర్వహించాలని డిఎంహెచ్ఓ విజ్ఞప్తి చేశారు.

## దోమల వల్ల కలిగే వ్యాధులు ప్రమాదకరం

### ప్రజలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం -ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

దోమల వల్లే కలిగే వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విద్యార్థులతో కలిసి దారకొండలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగు వ్యాధులు కలుగుతాయని ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతంలో దోమల వల్ల అత్యధికంగా మలేరియా జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఎపెడమిక్ సీజన్ కావడంతో పలుచోట్ల మలేరియా వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉంటాయన్నారు. చలితో కూడిన జ్వరం వస్తే వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని, మలేరియా నిర్ధారణ అయితే క్రమంగా మందులు వాడాలన్నారు. చలి జ్వరాన్ని నిర్లక్ష్యం చేయరాదు అన్నారు. దోమల మందు పిచికారి చేయించుకోవడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమ తెరలను వినియోగించడం వల్ల దోమకాటుకి, వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ పోతురాజు, సిహెచ్ఎన్ రాణి, ఎమ్మెల్ హెచ్పి నాగమణి ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

## పద్మనాభం మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం



పద్మనాభం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘ సభ్యులు వివోఏలు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏపిఎం.ప్రభాకర్ మాట్లాడుతూ అనారోగ్యం పాలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మొదలైన వ్యాధుల నుండి కాపాడుకొనుటకు ఇంటి చుట్టూ పరిశుభ్రతను పాటించాలని భయంకరమైన దోమల నుండి రక్షణ పొందుటకు దోమతెరలను ఉపయోగించాలని దోమలను లార్వా దశలోనే నాశనం చేయాలని అదేవిధంగా ఈనెల 26న అన్ని గ్రామ సంఘాల స్థాయిలో సభ్యులందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఎంపీహెచ్ఈఓ రాములు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం జరుగుతుందని ఎవరికైనా ఎటువంటి జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ఏఎన్ఎం ద్వారా రక్త పరీక్ష చేయించుకొని తగువిధంగా చికిత్స చేయించుకోవాలని తెలిపారు. పద్మనాభం మండల ఇన్‌చార్జ్ ఎంపీడీవో పి.రాధ మాట్లాడుతూ దోమకాటు వలన వచ్చే సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ఎప్పటి నుండే తగువిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పద్మనాభం జంక్షన్లో మానవహారం నిర్వహించడం జరిగింది. తదనంతరం సోషల్ మొబిలైజేషన్ కార్యక్రమాన్ని జూన్ 30వ తేదీ వరకు నిర్వహించాలని, సంఘంలో లేని సభ్యులను సంఘాలుగా ఏర్పాటు చేయడం ఎస్పీఏ సంఘాలను తిరిగి పునరుద్దించడం చేయూత ఆసరా మొత్తాలను ఉపయోగించి జీవనోపాదులను పెంపొందించుకొనుటకు ప్రణాళిక రూపొందించడం సభ్యులు వారి అవసరాల నిమిత్తం రెండు లక్షల కంటే తక్కువ అయినప్పుడు సంఘాల పొదుపు నుండి అంతర్గత అప్పులను తీసుకోవాలని ఏపీఎం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఓబిలు వివోఏలు సీసీలు హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి జరిమాన



మాధవధార, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కంచరపాలెం, ఎయిర్పోర్ట్ ఏరియాలలో ముఖ్య కూడళ్ళు కంచరపాలెం మెట్టు, తాడిచెట్ల పాలెం, ఊర్వశి జంక్షన్, ఎన్ఏడి కూడలి, బిర్లా జంక్షన్, ఎన్ఎస్టీఎల్ జ్ఞానపురం మొదలగు ఏరియాలలో కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ఎస్సైలు వాసుదేవరావు, పాపారావు, ఉలహేక్‌లు ప్రత్యేక బృందలుగా వాహనాల తనిఖీ చేపట్టి త్రాగి వాహనములు నడుపుతున్న 23 మందిని పట్టుకొని వారి వాహనాలు అయిన మోటార్ సైకిల్స్, ఆటోలు, కార్లు, లారీలను సీజ్‌చేసి వారిపై కేసులు నమోదు చేశారు. వారికి మంగళవారం విశాఖపట్నం 3వ స్పెషల్ మెజిస్ట్రేట్ గణపతిరావు ముందు హాజరు పరచగా వారికి రూ.53 వేలు జరిమానాగా విధించారు. తాగి వాహనాలు నడుపుట నేరమని అలాంటి వారిని వాహనాల తనిఖీ ద్వారా పట్టుకొంటున్నామని, తదుపరి యాక్సిడెంట్లు జరగకుండా వారిని పట్టుకుని వాహనాలను సీజ్ చెసి కోర్ట్‌లో పెట్టడం జరుగుతుందని సీఐ చెప్పారు.

### సేవా కార్యక్రమాలు చేయడంలో ముందున్న

## అల్లూరి యువ గిరిజన సంఘం సంఘ అధ్యక్షులు మల్లేష్



చింతపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

సేవా కార్యక్రమాలు చేయడంలో అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ముందు వరసలో ఉంటుందని ఆ సంఘ అధ్యక్షులు మల్లేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2020 ఏప్రిల్ 20న స్థాపించిన ఈ సేవా సంఘం ఈ ఏప్రిల్ 20తో మూడు వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ సేవా సంఘం ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, సుమారు 100 మంది వరకు అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవా సంఘం ద్వారా రక్తం సమకూర్చడం జరిగిందన్నారు. నిరుపేదలకు, కష్టాల్లో ఉన్న వారికి దాతల సహాయంతో ఆర్థిక సహాయం చేయడంతో పాటు సేవా సంఘం ఆధ్వర్యంలో రెండు మార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సేవా సంఘం హెల్పింగ్ హాండ్స్ ద్వారా ఇంకా ముందు ముందు సేవా కార్యక్రమాలు చేపడతామని, ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలసిన వారు, వైద్యం కొరకు అత్యవసర పరిస్థితుల్లో 7382063211 నెంబరుకు చేస్తే సహాయం అందిస్తామని అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మల్లేష్ తెలిపారు. ఈ సమావేశంలో సన్యాసిరావు, చిట్టయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు



ఆనందపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయితీరాజ్ అవార్డుల కార్యక్రమం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు విచ్చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యుల మాట్లాడుతూ పంచాయితీరాజ్ వ్యవస్థను మొట్టమొదటిసారిగా 1993సం.లో ప్రవేశపెట్టారని, నేటికీ 30సం.లు పూర్తయిన సందర్భంగా సర్పంచులకు, సెక్రటరీలకు భాగస్వామ్యులుగా ఈ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి పంచాయితీలో పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించారని గ్రామానికి సర్పంచ్‌లే సారధులని గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తమవంతుగా కృషి చేయాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా 23 రకాల సేవలను అందించడం జరుగుతుందని, ప్రతిపక్షాల దృశ్య ప్రసారంతో వైఎస్ఆర్‌పి ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయలేరన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ ఆదరిస్తున్నారని తెలిపారు. అనంతరం పంచాయితీలకు ప్రథమ స్థానం నిలిచిన తొమ్మిది పంచాయితీలకు, ద్వితీయ తృతీయ పంచాయతీలకు అవార్డులు ప్రధానం చేశారు. ఆనందపురం గ్రామపంచాయతీకి క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో ఉత్తమ పంచాయతీగా అవార్డు ఎంపికైందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు, సర్పంచులు గన్రెడ్డి శ్రీను, రమణ, చందక లక్ష్మి, బి ఆర్ బి నాయుడు,, ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉంది...

### సర్పంచ్, కార్యదర్శులు ఘనసత్కారం...



నక్కపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

జిల్లాస్థాయిలో పెద్ద తీనార్ల పంచాయితీకి గుర్తింపు వచ్చింది అంటే సచివాలయంలో పనిచేసిన అందరి భాగస్వామ్యం ప్రజలు సహకరించిన తీరువల్ల నేనని ఆ గ్రామ సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి ఎస్. సత్యనారాయణలు సంయుక్తంగా తెలిపారు. జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా పేదరిక నిర్మూలన మెరుగైన సేవలు ప్రజలకు అందించడం పట్ల అవార్డు ప్రకటించిన విషయం తెలిసినదే! ఈ మేరకు సచివాలయ సిబ్బంది ఈ ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి వెంకటనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ శ్రీను కార్యదర్శి సత్యనారాయణలను సచివాలయ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ ఇటువంటి గుర్తింపు దక్కడం గ్రామ ప్రజలు ఇచ్చిన సహకారమైనని సచివాలయం ఉద్యోగులకు అందించిన ప్రోత్సాహాలవల్లనేనని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న కాలంలో పెద్ద తీనార్ల పంచాయితీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అందరు సహకారం అందించాలని కోరారు. కార్యదర్శి సత్యనారాయణ అందరిని భాగస్వాములు చేస్తూ ముందడుగు వేయబట్టే ఇటువంటి గుర్తింపు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ విభాగాల సిబ్బంది చందా కొండలరావు, ఏ.శివాజీ, దుర్గా శాంతి, జి.రామలక్ష్మి, ఏఎన్ఎం సత్యవతి, వార్డు వాలంటీర్లు ఉన్నారు.

## జానకయ్యపేట సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎండిఓ దెందుకూరి




నక్కపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్యపేట సచివాలయాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం తనిఖీ చేశారు. సచివాలయంలో ప్రజలకు సంబంధించిన సేవలు విషయమై సిబ్బందితో చర్చించారు. అన్ని విభాగాలను ఒకచోట ఉంచి నవరత్నాల విషయంలో సచివాలయం పరిధిలో పురోగతి ఏ మేరకు సాధించారనేది అడిగి తెలుసుకున్నారు. జగనన్న గృహ నిర్మాణాలు విషయంలో సకాలంలో పూర్తిచేసినట్లు ప్రయత్నించాలని ఆదేశించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు ఈవోపీఆర్డీ వెంకట్ నారాయణ ఉన్నారు. జానకయ్యపేట సచివాలయ కార్యదర్శి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## నష్టపరిహారం చెల్లించాలి... తహాశీల్దార్‌కు రజకులు వినతి..



నక్కపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురం సర్వేనెంబర్ 85లో ఉన్న సుమారు మూడు ఎకరాలు పైబడి భూమిని రజక వృత్తి కోసం కేటాయించారని ప్రస్తుతం ఆ భూమి ఏపీఐఐసీ పరిధిలో ఉంది కనుక పరిహారం చెల్లించాలని ఆ గ్రామానికి చెందిన రజకులు తహాశీల్దార్ నీరజకు మంగళవారం వినతిపత్రం చేశారు. సిపిఎం నాయకులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో తహశీల్థార్‌ను కలిసిన రజకులు సర్వేనెంబర్ 85లో వారు ఉన్న పరిస్థితులను వివరించారు. ఏపీఐఐసి పూర్తిస్థాయిలో ఈ భూముల్లో గత పూర్వం నుంచి సాగులో ఉన్న పరిస్థితులను గుర్తించి పరిహారం అందజేయాలని కోరారు. స్పందించిన ఆమె జిల్లా కలెక్టర్ తెలియచేస్తానని హామీ ఇచ్చారు. అప్పలరాజుతో పాటు రజకులు ఎం.దుర్గాప్రసాద్, ఎం.దేవుడు, ఎం.ఆదియ, వీరన్న, అప్పారావు తదితరులు ఉన్నారు.

## గండిగుండంలో ఉచిత కంటి వైద్య శిబిరం



ఆనందపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, గండిగుండం గ్రామ పంచాయితీలో, వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గండిగుండం గ్రామ సచివాలయం వద్ద 60సం.లు పైబడిన వృద్దులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి గండేడ్ శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగుతో అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచిత ఆపరేషన్లు కళ్ళజోళ్ళు అందించబడుతున్నాయన్నారు. రెటీనా వంటి ప్రాబ్లెమ్ ఉన్న వారికి ఉచితంగా హాస్పిటల్‌కి తీసుకువెళ్లి ఆపరేషన్ కూడా చేయటం జరుగుతుందన్నారు. అవసరమైన వారు సద్వినియోగపర్చుకోవాలన్నారు. గండిగుండం సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసు, డాక్టర్ కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మౌలాలి, హెల్త్ విసిటర్ గంగా భవాని, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి ఇతర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జైలుకు షర్మిల



## పోలీసులపై దాడికేసులో 14 రోజుల రిమాండ్

### రాత్రి పొద్దుపోయేవరకు నాంపల్లి కోర్టులో విచారణ, బెయిలు పిటిషన్‌పై విచారణ నేడు

### సిట్‌ను కలిసేందుకు బయల్దేరిన షర్మిలను ఇంటివద్దే అడ్డుకున్న పోలీసులు

### పని లేకపోతే గాడిదలు కాస్కోండన్న షర్మిల..అదే చేస్తున్నామంటూ పోలీసులు కౌంటర్

### రోడ్డుపైనే బైఠాయింపు ..అడ్డుకున్న ఎస్ఐపై చేయి చేసుకున్న షర్మిల

### అరెస్ట్ ..ఉద్రిక్తత..పరామర్శకు వచ్చిన తల్లి విజయమ్మ

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** పోలీసులపై దాడి కేసులో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మే 8 వరకు ఆమె రిమాండ్‌లో ఉండనున్నారు. షర్మిలకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌పై విచారణ మంగళవారం నాటికి వాయిదా పడింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. విధి నిర్వాహణలో ఉన్న పోలీసులపై చేయిచేసుకున్నారనే ఆరోపణలతో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ రవీందర్ ఇచ్చిన ఫిర్యాదుతో షర్మిలపై 4 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ 332, 353, 509, 427 సెక్షన్ల కింద షర్మిలపై కేసులు నమోదుచేశారు. అనంతరం గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి షర్మిలను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ...శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలూ పనిచేస్తారని...అలాంటి వారిపై చేయి చేసుకోవడం వల్ల సమాజానికి తప్పుడు సందేశం వెళ్తుందని అన్నారు. షర్మిల తన కారు డ్రైవర్‌ను వేగంగా పోనివ్వాలని చెప్పారని, ఈ క్రమంలో ఓ పోలీసు కానిస్టేబుల్‌కు కాలికి గాయాలయ్యాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మరో మహిళా కానిస్టేబుల్‌తోపాటు ఎస్సైపైనా షర్మిల చేయి చేసుకున్నారని కోర్టుకు వివరించారు. షర్మిల తరఫు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా షర్మిలను అడ్డుకున్నారని అన్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ షర్మిలను పోలీసులు బయటికి అనుమతించలేదని, పోలీసులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఓ ఎస్సై తనను చేతితో తాకే ప్రయత్నం చేశారని షర్మిల కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. చాలా మంది పోలీసులు తనను అడ్డుకొని చేయి విరిచే ప్రయత్నం చేశారు.నన్ను కొట్టారు. ఈ క్రమంలో నేను వాళ్లను తోసేశాను అని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం షర్మిలకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

కాగా, సోమవారం సిట్ అధికారులను మెమోరాండం ఇచ్చేందుకు లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయం నుంచి షర్మిల బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పగా వారిని లెక్క చేయకుండా కారులో వెళ్లిపోతున్నారు.దీంతో పోలీసులు కారుకు అడ్డుగా నిలపడంతో షర్మిల కాలినడకన బయలుదేరగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుకు నిరసనగా షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తాను ఎలాంటి ధర్నాకు, నిరసనకు వెళ్లడం లేదని, మెమోరాండం ఇచ్చి వస్తానని పోలీసులకు చెప్పినా వినిపించుకోలేదని మండిపడ్డారు. ఒకపార్టీ అధ్యక్షురాలి పట్ల పోలీసుల తీరు సరిగ్గా లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడ్డుకునేందుకు పురుష కానిస్టేబుళ్ల ముందుకు రావడంతో మహిళా కానిస్టేబుళ్లు లేరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను మహిళా పోలీసులు అడ్డుకోవడంతో వారిని తోసేసే ప్రయత్నం చేశారు. అంతేకాక కారులోకి ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా ఎస్ఐ రవీందర్‌తోపాటు అక్కడే ఉన్న కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నారు. ఆపై ఆమె అక్కడే నిరసనకు దిగింది. ఈ సందర్భంగాలో 'పోలీసులకు ఏం పనిలేదా...పని లేకపోతే వెళ్లి గాడిదలు కాసుకోండి'.. అని కౌంటర్ వేశారు. దీనికి బదులుగా పోలీసులు 'మేము అదే పనే చేస్తున్నాం'అని సమాధానం ఇచ్చారు. కాసేపటి తరువాత షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు.విధి నిర్వాహణలో ఉన్న పోలీసులపై చేయిచేసుకున్నారనే ఆరోపణలపై అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీసులకు తరలించారు.దీంతో విషయం తెలిసిన వైఎస్ విజయమ్మ..కూతురు షర్మిలను పరామర్శించేందుకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వచ్చారు. విజయమ్మను పోలీసులు అడ్డుకోవడంతో విజయమ్మ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఓ మహిళా కానిస్టేబుల్‌పై విజయమ్మ చేయి చేసుకున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు విషయంలో పోలీసులు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అరెస్టయిన షర్మిలను ఆమె భర్త బ్రదర్ అనీల్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయమ్మను అనుమతించకుండా అడ్డుకున్న పోలీసులు బ్రదర్ అనీల్‌ను మాత్రం షర్మిలను కలిసేందుకు అనుమతించారు.

**నేను కొట్టలేదు: విజయమ్మ**

పోలీసులపై కోపం ..కొట్టాలనే ఉద్దేశం తమకు లేదని వైస్ విజయమ్మ స్పష్టం చేశారు."పోలీసులు మీద మీద పడుతుంటే ఆవేశం రాదా..నేను కొట్టాలనుకుంటే కొట్టగలను..నేను కొట్టలేదు" అని అన్నారు. నియంత, అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్నారని..ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ తరపున ఏ కార్యక్రమం నిర్వహిస్తున్నా పోలీసులు షర్మిలను అడ్డుకుంటున్నారని ఇది పద్ధతికాదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈరోజు కూడా ఆమెను అడ్డుకున్నందుకు షర్మిల ఆవేశంలో ఇలా చేసి ఉండవచ్చునని పేర్కొన్నారు. షర్మిలను కలుసుకునేందుకు పోలీసు స్టేషన్ వద్దకు వెళ్లిన తనపై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు.

**సెల్ఫ్ డిఫెన్స్ నా బాధ్యత : షర్మిల**

సిట్ కార్యాలయానికి తాను ఒక్కదాన్నే వెళ్లాలని అనుకున్నానని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల వెల్లడించారు. "టిఎస్‌పిఎస్‌సి దర్యాప్తు అధికారికి వినతిపత్రం ఇవ్వడం తన బాధ్యతగా భావించి సిట్ ఆఫీసుకు బయలు దేరాను. అందుకు ఎవరి అనుమతి అక్కర్లేదు. నేను ధర్నాకు పోలేదు ముట్టడికి పిలుపు ఇవ్వలేదు. నన్ను బయటి పోనివ్వకుండా పోలీసులు ఎందుకు అడ్డుకుంటారు ? నేను ఏమైనా నేరస్తురాలినా? హంతకురాలినా? నాకు వ్యక్తిగత స్వేచ్ఛలేదా? నా ఇంటి చుట్టూ వందలాది మంది పోలీసులతో పహారా ఎందుకు? పోలీసులు నాపై దురుసు ప్రవర్తనకి దిగారు. నా దారిన నేను వెళ్తుంటే అడ్డుపడ్డారు. నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. నా మీద పడితే నేను భరించాలా? నా రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవడం నా బాధ్యత..ఒక మహిళను పురుష పోలీసులు ఎలా అడ్డుకుంటారు?""అని ప్రశ్నించారు.

**ముగ్గురిపై కేసు నమోదు ..**

షర్మిల వెళ్తుండగా ఎస్ఐతోపాటు పలువురు కానిస్టేబుళ్లు కారు ముందుకు నిల్చోని అడ్డుకున్నారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ కాలికి గాయమైంది. అలాగే పోలీసు అధికారిపై చేయిచేసుకోవడంతో పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఏ1గా వైఎస్ షర్మిల, ఏ2గా కారు డ్రైవర్ బాలు, ఏ3గా మరో డ్రైవర్ జాకబ్‌లపై కేసు నమోదు చేశారు. షర్మిల కారు డ్రైవర్ బాలును అరెస్ట్ చేయగా మరో డ్రైవర్ జాకబ్ పారారీలో ఉన్నట్లు తెలిపారు.

## మత విద్వేషాలను రెచ్చగొడుతోన్న అమిత్‌షా

### ముస్లిం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామనడం దారుణం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఠా నాయకుడిలా వ్యవహరిస్తున్నారు.. తప్ప కేంద్ర మంత్రిగా వ్యవ హరించడం లేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమ ర్శించారు. ముస్లిం లకు ఇస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని మత విద్వే షాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నా రని మండి పడ్డారు. హైదరా బాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన ము గ్ధూమ్ భవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మతో కలిసి సోమవారం మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి అమిత్ షా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడటం అంటే మత విద్వేషాలను రెచ్చగొట్టడమే అన్నారు. ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్లను రద్దు చేసి వాటిని కాస్త హిందువులకు పెంచుతామని చెప్పారని గుర్తు చేశారు. హిందువులకు రిజర్వేషన్లను పెంచాలని బీజేపీ భావిస్తే రాజ్యాంగ సవరణ చేయాలని.. వారు అధికారంలో ఉన్నారు కాబట్టి హిందువులపై ప్రేమ ఉంటే.. రాజ్యాంగ సవరణ చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముస్లింలకు మతం ఆధారంగా కాకుండా అందులోని పేద కులాల్లో ఉనన వారికే సామాజిక, ఆర్థిక వెలుసుబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లను కల్పించారనే విషయాన్ని అమిత్ షా పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్ వ్యవహారం, ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని చెప్పేందుకే అమిత్ షా తెలంగాఖు వచ్చిపోయినట్టు ఉందని కూనంనేని విమర్శించారు. హిందువుల్లో పేదలపై ప్రేమ ఉంటే రిజర్వేషన్‌పై ఉన్న 50 శాతం పరిమితిని ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఎస్టీ రిజర్వేషన్స్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభ పంపిన తీర్మానాన్ని ఏళ్ల తరబడి కేంద్ర ప్రభుత్వం ఎందుకు నాన్చుతోందని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో హిందూ, ముస్లిం పేరుతో ఓట్లలో చీలిక తీసుకువచ్చే విధంగా అమిత్ షా మాట్లాడారని ఆయన విమర్శించారు. శివాజీ సైన్యంలో ఎంత మంది ముస్లింలు ఉన్నారో బీజేపీ నేతలు తెలుసుకోవాలన్నారు. ఎంఐఎంతో కేసీఆర్ కంటే బీజేపీకి ఎక్కువ సంబంధం ఉందని కూనంనేని సాంబశివరావు చెప్పారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బీజేపీ, ఎంఐఎం పరస్పర అవగాహనతో పోటీ చేస్తాయన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంఐఎంను కూడా వాడుకుంటుందని విమర్శించారు. అందరిపైనా కేసులు నమోదవు తున్నప్పటికీ తన స్నేహపార్టీలైన ఎంఐఎంపైన కేసులు ఉండవని కూనంనేని తెలిపారు. విద్యుత్ శాఖలో సమ్మె చేస్తున్న ఆర్టిజన్ల సమస్యను పరిష్కరించాలన్నారు. రూ. లక్ష రుణాలను రైతుల్లో కొందరికే మాఫీ చేశారని మరికొందరికీ రూ. 50వేల వరకు చేశారని గుర్తు చేశారు. వెంటనే రూ. లక్ష రుణాలను పూర్తి చేయాలని.. పోడుభూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## విద్యుత్ సమ్మెలో పాల్గొంటే కఠినచర్యలు

### ఆర్టిజన్లను హెచ్చరించిన ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు నిబంధనలకు విరుద్ధంగా పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకో వడం తప్పదని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు హెచ్చరించారు. విద్యుత్ సంస్థల్లో సమ్మె చేయడంపై నిషేధం అమల్లో ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఈ నెల 15వ తేదీన విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగ, కార్మిక సంఘాలతో వేతన సవరణ ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో విద్యుత్ సంస్థల్లో పనిచేసే ఆర్టిజన్లకు కూడా కార్మిక సంఘాల అభ్యర్థనల మేరకు సహేతకమైన వేతన సవరణ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. అయినప్పటికీ కొందరు ఆర్టిజన్లు, పలు కార్మిక సంఘాలు ఆమోదం తెలిపిన వేతన సవరణ సరిపోదన్న సాకుతో ఈ నెల 25వ తేదీ నుండి సమ్మెకు పిలుపు ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే విద్యుత్ సంస్థల్లో అత్యవసర సర్వీసుల చట్టం, ఎస్మా అమల్లో ఉన్నందున కొందరు ఆర్టిజన్లు ఇచ్చిన సమ్మె పిలుపు పూర్తిగా చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆర్టిజన్ల సర్వీసు నిబంధన 34 (20) ప్రకారం ఈ సమ్మె వ్యవహారాన్ని దుష్ప్రవర్తన కింద పరిగణించబడుతుందని తేల్చిచెప్పారు. చాలీచాలని జీతాలతో కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ సంస్థల్లో పొరుగు సేవలు అందించే కార్మికులుగా ఉన్న వేలాది మందిని ఆర్టిజన్లుగా గుర్తించి వారికి పే స్కేలు అమలు చేస్తున్నామని తెలిపారు. నింధనలు ఉల్లంఘించి సమ్మెలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్పీడీసీఎల్) సిఎండి జి రఘుమారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమ్మెలో ఆర్టిజన్లు ఎవరూ పాల్గొనవద్దని విజ్ఞప్తి చేశారు.

## జెసి ప్రభాకర్‌రెడ్డి గృహ నిర్బంధం

≫ ఆయన ఇంటిలోకి తరలించాల్సిందిగా ఆదేశించారు. దీంతో సీఐ రామకృష్ణ, ఎస్సై ధరణిబాబులు ప్రత్యేక పోలీసులతో జేసీ ప్రభాకర్‌రెడ్డిని తరలించే ప్రయత్నం చేశారు. అయినా పట్టువదలని పోలీసులు ఆయన్ను ఎత్తుకెళ్లి స్వగృహంలో గృహనిర్భందం చేశారు. పెద్దపప్పూరు తెదేపా నాయకులను, పట్టణంలోని తెదేపా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడంతో జేసీ తరలింపును అడ్డుకునే వారే కరవయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ చైతన్య మీడియాతో మాట్లాడుతూ అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోమని హైకోర్టు ఉత్తర్వులున్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇలా చట్టాన్ని ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు చేతుల్లోకి తీసుకోమని ఏ కోర్టు చెప్పలేదని వ్యాఖ్యానించారు. తాము అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటున్నామో తాడిపత్రి సబ్ డివిజన్‌లో నమోదైన కేసులే నిదర్శమని ఆయన అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా హెచ్చరికలు జారీ చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

75లో నేనొక్కడినే గెలిచా..! -జేసీ ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రంలోని 75 మున్సిపాలిటీల్లో నేనొక్కడినే గెలిచాను. నా విధులు నన్ను నిర్వర్తించనీయండి. మీరంతా చదువుకొని విధుల్లోకి వచ్చారు. అది దేవుడిచ్చిన వరం మీకు. ఈ పురపాలకాన్ని రక్షించండి. శాంతి భద్రతల పేరుతో పోలీసులు ఇలా వ్యవహరించడం సరికాదు. మున్సిపాలిటీ కార్యాలయంలోకి వెళ్లకుండా గృహనిర్బంధం చేయడం సమంజసం కాదు. మున్సిపాలిటీల ప్రస్తుతమున్న వాహనాలన్నీ నేనిచ్చినవే. నేను వేతనం కూడా తీసుకోకుండా పనిచేస్తున్నాను. రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్నాను. 14 టైర్లు ఎత్తుకెళ్లి పోతే ప్రశ్నిస్తే లా అండ్ ఆర్డర్ అంటారా..? పోలీసులు ఎందుకు అక్రమాలు ఆపడం లేదు.

## వైఎస్సార్సీ బీమా సాయం రాకుండా చేశారంటూ మృతదేహంతో మండల పరిషత్ కార్యాలయం ముట్టడి!

### - న్యాయం చేయాలంటే కుటుంబ సభ్యులు, బంధువులు, ఆటోడ్రైవర్ల డిమాండ్ - సచివాలయాలు, వాలంటీర్లు ఉండీ మాకు అన్యాయం చేశారని ఆగ్రహం

**ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** సచివాలయ అధికారులు, వాలంటీర్ నిర్లక్ష్యం కారణంగా మృతునికి వైఎస్సార్ బీమా సాయం దక్కకుండా పోయిందని కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం ఇక ఎలా బతకాలని న్యాయం చేయాలంటూ ఆదివారం కొట్టాలపల్లి గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ బోయ తిమ్మప్ప మృతదేహంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి ఆటో డ్రైవర్లు సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం వైకుంఠ రథంలో మృతదేహాన్ని మండల పరిషత్ కార్యాలయంవద్దకు తీసుకొచ్చి ఆందోళన నిర్వహించారు. కేవలం పట్టణంలోని 5వ సచివాలయం అధికారులు, వాలంటీర్ నిర్లక్ష్యం కారణంగా వైఎస్సార్ బీమా మ్యాపింగ్ జరుగక నేడు మృతుని కుటుంబం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని బీమా సాయం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ అక్కడే బైటాయించారు. పలువురు మండల కార్యాలయంలోకి దూసుకెళ్లి ఎంపీడీఓ బయటకు రావాలని పట్టుబట్టారు. అయినా ఎలాంటి స్పందన లేకపోవడంతో మృతదేహాన్ని కార్యాయం ముందు ప్రధాన రోడ్డుకు అడ్డంగా పెట్టి ఆందోళనకు పూనుకోగా సీఐ వి.హరినాధ్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. దీంతో మృతదేహాన్ని మండల పరిషత్ కార్యాలయానికి తీసుకొచ్చి ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మృతుడు బోయ తిమ్మప్పకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని వారు చిన్నవారని ప్రధాన పోషకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కుటుంబానికి ఎలాంటి ఆసరా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే ఎంపీడీఓ పి.చంద్రమౌళి స్థానిక ప్రజాప్రతినిధులు ఆందోళనకారులతో చర్చించడానికి బయటకు రాగా కార్యాలయంవద్ద వారిని చుట్టుముట్టి న్యాయం చేసేంతవరకు కదిలేదిలేదని భీష్మించారు. దీంతో వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ద్వారా 10వేల రూపాయలను మండల వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మరో 10వేల రూపాయలను రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు, వ్యాసాపురం వైసీపీ నాయకులు బోయ ఉలిగప్పలు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం మృతుని కుటుంబీకులకు ఎంపీడీఓ ద్వారా అందజేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తప్పక మృతునికి కుటుంబానికి సాయం అందేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తరలించారు. ఇదిలా వుండగా వైఎస్సార్ బీమా మ్యాపింగ్ గత 2022 జూన్‌లో నెలరోజులపాటు కొనసాగిందని ఆ సమయంలో రాజకీయ కారణాలతో సదరు క్లస్టర్ వాలంటీర్ మేకల శివను తొలగించిన క్రమంలో మ్యాపింగ్ పూర్తికాలేదని అధికారుల ద్వారా తెలిసింది.

## బహుజన భరోసా సభకు తరలిరండి

### ● బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 9 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతూ చితికిపోతున్నారని, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలుసహా రాష్ట్ర ప్రజలందరికీ భరోసానివ్వడానికి మే 7న సరూర్‌నగర్ స్టేడియంలో పెద్దయెత్తున బిఎస్పీ నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వేలాదిగా ప్రజలు తరలిరావాలని రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ సోమవారం లకిడీకాపూల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మాయావతి హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ తెలంగాణ భరోసా సభకు సంబంధించిన కరపత్రం, వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మైనార్టీల రిజ ర్వేషన్లు రద్దు చేయాలనడం సబబుకాదని, ఆ ప్రకటనను బిఎస్పీ ఖండిస్తున్నదని, కేంద్రమంత్రి అమిత్‌షా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని 23వేల ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర బల ప్రయోగం చేయిస్తూ 3రోజులుగా పోలీసులచేత అరెస్టులు చేయిస్తూ భయాందోళనలకు గురిచేస్తున్న దని ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పంద కార్మికులను ఆర్టిజన్ కార్మికలుగా మార్చి వదిలేశారని వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, వారు అనేక పనులు చేస్తున్నా బానిసలుగా చూస్తుండడం బాధాకరమన్నారు. ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేసే సమ్మెకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసానిచ్చారు.

## మొరాయించిన ఆర్టీసీ బస్సు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మధురవాడ నుంచి జోలాపుట్టు వెళ్లే నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సు ఆదివారం రాత్రి మొరాయించి ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నిలిచి పోయింది. దీంతో బస్సులో ప్రయాణించే 30 మంది ప్రయాణీకులు అవస్థలకు గురయ్యారు. మధురవాడ ఆర్టీసీ డిపోకు బయలుదేరుతుంది. ఈ నైట్ హాల్ట్ బస్సును నమ్ముకొని ముఖ్యంగా ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల ప్రయాణీకులను ప్రయా ణాలు చేస్తూ ఉంటారు. ఆదివారం ఈ ఆర్టీసీ బస్సు జోలాపుట్టు వెళ్తుండగా, సాంకేతిక సమస్య నెల కొనడంతో ఆర్టీసీ డ్రైవర్ బస్సును మండల కేంద్రంలో నిలిపి వేశాడు. దీంతో పలు గ్రామాలకు చెందిన ప్రయాణీకులు రాత్రి పూట పడిగాపులు పడి, చుట్టాలు, బంధువుల ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. సరైన కండిషన్‌లో లేని బస్సు గిరిజన ప్రాంతంలో నడపడం వల్ల పలుమార్లు మార్గం మధ్యలోనే నిలిచిపోతూ ఉండడంతో అవస్థలు పడుతున్నామని, జోలాపుట్టు నైట్ హాల్ట్ బస్సు ఈ వారం వ్యవధిలో నాలుగుసార్లు మార్గ మధ్యలో నిలిచిపోయిందని, మధురవాడ ఆర్టీసీ అధికారులు పూర్తిగా కండిషన్‌లో ఉండే బస్సును జోలాపుట్టు నైట్ హాల్ట్ బస్సుగా నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. బస్సు మరమ్మత్తులతో రాత్రి నుంచి ఉదయం వరకు బస్సు డ్రైవర్ కండక్టర్ ఇబ్బందులు పడుతూ నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. సోమవారం ఉదయం మధురవాడ నుంచి టెక్నికల్ వచ్చి మరమ్మత్తులు చేయడంతో బస్సు మధురవాడ బయలుదేరింది.

## శిల్పారామంలో జానపద నృత్యప్రదర్శన



పీఎం పాలెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జాన పద నృత్యాలు ప్రదర్శించారని పరిపాలన అధికారి, టి.విశ్వనాధ్‌రెడ్డి తెలిపారు.

## నేడు పెద్దిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆనందపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్-3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొత్త ఎలక్ట్రికల్ విద్యుత్ లైన్లు పనులు మంగళవారం నిర్వహించబడుతుందని అందువల్ల అనందపురం మండలంలో పెద్దిపాలెం, బీపీ కల్లాలు, చందక, గొట్టిపల్లి, కుసులవాడ, ఈ పంచాయితీలకు, అన్ని గృహ వాణిజ్య పారిశ్రామిక వినియోగదారులకు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

## పర్యాటక పనులు వేగవంతంగా పూర్తి చేయండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పద్మాపురం ట్రీ హౌస్‌లు, హెచ్ఎన్‌టిసి ఫారమ్ హౌస్ కాటేజీలు, చాపగెడ్డగార్డెన్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఎ పి.వో. వి.అభిషేక్ అదేశించారు. సోమవారం ఐటిడిఎ కార్యాలయం నుండి సంబందిత అధికారులుతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సూచనలను చేశారు. మే1వ తేదీ నాటికి సాధ్య మైనన్ని పనులు పూర్తి చేసి పర్యాటకులకు అన్నీ సౌకార్యాలతో అందుబాటులోకి తేవాలని ఆదేశాలు జారీ చేశారు.

## గిరిజన రైతులకు డి-పట్టాలు పంపిణీకి తగిన చర్యలు చేపట్టండి

### 10 మంది ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు జారీ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

గిరిజన రైతులకు డి.ఫారం పట్టాలు పంపిణీ చేయ డానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీ సర్వే, పివిటిజి ఓటర్ల నమోదు, గిరిజన సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేసారు. 250 గ్రామాలలో ఇంకా వెక్టరైజేషన్ చేయవలసి ఉందన్నారు. అడ్డతీగల, రంపచోడవరం, మారేడిమిల్లి, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకువ్యాలీ మండలాల్లో వెక్టరై జేషన్ పనులు వేగం పెంచాలన్నారు. మ్యూటేషన్లు చేయడంలో జాప్యం చేయకూడదని అన్నారు. పివి టిజి ఓటర్ల నమోదు పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఫారం 6,ఫారం 7 సేకరణ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మే 15వ తేదీలోగా బిఎల్ఓలతో సమావేశాలు నిర్వహించాలని తహశీల్దారులకు సూచించారు. బి.ఎల్.ఓలకు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. బిఎస్ఎన్ఎల్, జియో సెల్‌టవర్ల నిర్మాణా లకు అవసరమైన భూములను త్వరితిగతిన సేకరించాలని ఆదేశించారు.

**ఉపాధి హామీలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు**

గంజాయి సాగు నిర్మూలనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజన రైతలు మంచి దిగుబడులు సాధించి విధంగా లాభదాయకమైన పంటలను వేయడానికి ప్రోత్సహించాలన్నారు. జాబ్ కార్డుదారులందరికి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి నెలా జాబ్ కార్డుదారులకు 30లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యాలను నిర్దేశిస్తూ ఎంపిడిఓలు సచివాలయాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వ నుండి జీతాలు తీసుకుంటూ సక్రమంగా పనిచేయకపోతే సచివాలయం సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**10 మంది ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు జారీ**

ఉపాధి పనులు సక్రమంగా చేయని వి.ఆర్ పురం, మారేడిమిల్లి, రంపచోడవరం, కూనవరం, వై.రామవరం, గంగవరం, పాడేరు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, జి.మాడుగుల, దేవీపట్నం ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సక్రమంగా విధులు నిర్వహించని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌ల ఎస్ఆర్‌లు కలెక్టరేట్‌కు పంపించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ సమావేశాలలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ, వి.అభిషేక్, రంపచోడవరం పిఓ, సూరజ్ గనోరే, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డి.ఆర్.ఓ.పి. అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, డ్వామా పిడి రమేష్ రామన్, డి.ఎల్.పి.ఓ, పి.ఎస్.కుమార్ జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, 22 మండలాల తహశీల్దారులు, ఎంపిడి ఓలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాట కేసుపై డి.ఎస్.పి విచారణ



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఇరు వర్గాలు ఒకదారి విషయమై జరిగిన కొట్లాటపై నమోదైన కేసు మేరకు నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ సోమవారం విచారణ నిర్వహించారు. ఎస్సై ప్రసాదు స్థానిక విలేకరులకు కేసు విషయమై వివరాలు తెలిపారు. 22న ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెంలో ఇంటి దారి విషయమై బి.ప్రభావతి, అన్నదేవరపు వీరన్నల మధ్య చోటు చేసుకున్న గొడవపై ఎస్సీ ఎస్టీ మరో కేసు నమోదు చేశామని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ కేసుల విషయమే నర్సీపట్నం డిఎస్పి ప్రవీణ్ కుమార్ ఇరువర్గాలతో మాట్లాడారు. పూర్తిస్థాయిలో సంఘటనపై విచారణ చేశారు. ముందుగా ఇరువర్గాల మధ్య భవిష్యత్తులో ఎటువంటి తగాదాలకు లోనవకుండా తహశీల్దార్ ఎదుట ఇరువర్గాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఆ మేరకు బైండోవర్ చేశామని ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



నక్కపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురి యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అడ్డ రోడ్డు నుంచి కాలినడకన నక్కపల్లి వైపు వస్తున్న ఒక యువ కుడ్ని వెనుక నుంచి వస్తున్న బైక్ నడుపుతున్న వ్యక్తి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. గాయపడి వ్యక్తులు ఎవరు ఏమిటనేది వివరాలు తెలియదు. కాలినడక నడిచి వెళ్తున్న యువకుడును మాత్రం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో అనకాపల్లి ఆసుపత్రికి తర లించారు. బైక్‌పై వెళుతున్న వ్యక్తిని ఎక్కడికి తీసుకెళ్లారు. అనేది తెలియాల్సి ఉంది. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## గంజాయి అక్రమ రవాణా కేసులో పట్టుబడ్డ వారు అరెస్ట్

పద్మనాభం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పద్మనాభ మండలం పద్మనాభం పోలీస్ స్టేషన్ వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు ఏప్రిల్ 9వ తేదీ 2023న రాత్రి జరిగిన యాక్సిడెంట్‌లో బయటపడ్డ గంజాయి కేసులో విశాఖపట్నం పట్టణ ప్రాంతానికి చెందిన గుంప వీర్రాజు(24), అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం కొయ్యమామిడి గ్రామానికి చెందిన మర్రి బుజ్జిబాబు (40) అను ఇద్దరు ముద్దాయిలను సోమవారం అరెస్టు చేయడం జరిగినది. వీరిద్దరిని కోర్టులో ప్రవేశపెట్టగా 15 రోజులు రిమాండ్ ఇచ్చారని పద్మనాభం సిఐ సన్యాసినాయుడు తెలిపారు.

## ప్రమాదానికి గురైన కానిస్టేబుల్‌ను పరామర్శించిన సీపీ త్రివిక్రమ వర్మ

### తక్షణ అవసరాల నిమిత్తం కొంత నగదు అందజేత



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సింహాచలం, తొలిపావంచా వద్ద చందనోత్సవం విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ జి.జగదీష్‌ను విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ సోమవారం పరామర్శించారు. కానిస్టేబుల్ జగదీష్ ఆర్టీసీ బస్ దిగుతూ ప్రమాదవశాత్తు కుడికాలు బస్సు వెనుక చక్రం క్రిందకు వెళ్ళిపోయి ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం ఆరిలోవ, అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. సీపీ త్రివిక్రమ వర్మ, డి.సి.పి-1 విద్యాసాగర్ నాయుడుతో కలిసి ఆసుపత్రికి వెళ్లి కానిస్టేబుల్ యోగక్షేమాలు తెలుసు కున్నారు. వైద్యులు చికిత్స అందిస్తున్న విధానం, రికవరీకి పట్టే సమయం కోసం ఆరా తీశారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను, పిల్లలను కలిసి ధైర్యం చెప్పారు. తక్షణ అవసరాల నిమిత్తం కొంత నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ముంబైలో 'మ్యూజిక్ స్కూల్' ట్రైలర్

మ్యూజిక్ ఆఫ్ మ్యూజికల్ జర్నీగా ఫన్ డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే చిత్రంగా మ్యూజిక్ స్కూల్ రూపొందుతోంది. ముంబైలో విజయ్ దేవరకొండ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియాశరణ్, శర్మన్ జోషి, గ్రేసీ స్వేమి, ఓజు బారువా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇళయరాజా సంగీతం అందించారు.. ఆసక్తికలిగించేడ్రామా, నవ్వించే సన్నివేశాలు,, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో శ్రియాశరణ్,శర్మోన్ జోషి,



సంగీత, నృత్య టీచర్లుగా నటించారు.. గ్రేసీ గోస్వామి ఓజు బారువాతో పాటు మరికొంతమందికి ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్ పూరుతో ఓ మ్యూజికల్ ప్లేని ఏర్పాటు చేస్తారు. సమాజం, టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలపై పెంచుతున్న ఒత్తిడి నుంచి కాస్త రిలీఫ్ ఇవ్వటం కోసం మ్యూజిక్, డాన్స్ టీచర్లు చేసిన ప్రయత్నం మెప్పిస్తోంది.. శ్రియాశరణ్, ప్రకాష్‌రాజ్ కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని యామిని ఫిల్మ్స్ నిర్మిస్తోంది.. హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు.. మే12న పివిఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. తెలుగులో దిల్‌రాజుఈచిత్రాన్ని విడుదలచేస్తున్నారు.

# ఏజెంట్ లార్జ్ యాక్షన్ మూవీ

**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి కాంబినేషన్‌లో రాబోతున్నయాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సురేందర్2 సినిమా పతాకాలపై సుంకర రామబ్రహ్మం నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన బాలీవుడ్ స్టార్ డినో మోరియా మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

ఇందులోనే నేను రా ఏజెంట్ పాత్ర పోషించాను.. అయితే వ్యవస్థలోతనకు జరిగిన ద్రోహం కారణంగా వ్యవస్థకు ఎదురుతిరిగి, వ్యవస్థపై పగ తీర్చుకునే పాత్ర ఇది.. తను ప్రత్యేక శిక్షణ తీసుకున్న పవర్ ఫుల్ ఏజెంట్.. కానీ తనకు జరిగిన ద్రోహం కారణగా ఈవిల్‌గా మారిపోతాడు.. తనలో చాలా మా డ్‌నెస్ ఉంటుంది.. సురేందర్‌రెడ్డి గారు ఈ పాత్రను చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. నా పాత్రలో చాలా ఎమోషన్ డ్రామా ఉంటుంది. ఈ కథ విన్నపుడే చాలా బాగా నచ్చింది.. తెలుగులోకి ఇదేబెస్ట్ స్క్రిప్టు అని నిర్ణయించుకున్నాను. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.ఇది ముగ్గురు ఏజెంట్స్ కథ. ఇందులో నేను విలన్‌గా మారటానికి కూడ ఒక కారణం ఉంది.. కథలో చాలా ప్రాధాన్యత ఉన్న పాత్ర.. మమ్ముట్టి గారితోపని చేయటం చాలా గొప్పగా అన్పించింది.. ఆయన్ని సెట్స్‌లో అలా చూస్తూ ఉంటాను. ఇందులో ఆయనకు ఎదురుతిరిగే పాత్ర చేశాను.. అది పెద్ద సవాల్‌గా అన్పించింది.. నా బెస్ట్ ఇవ్వటానికి



ప్రయత్నిం చాను..ఆయన అప్పటికీ ఇప్పటికీ ఏం మారలేదు.. ఆయన్ని మొదటి సారి బండాఫెస్ట్‌లో కలిసినపుడు దుల్కర్ కంటే యంగ్‌గా కన్పించారు.. ఇదే విషయం ఆయనకు చెబితే నవ్వేశారు. నా వరకూ ఆయన నా టీజర్ నేను.. ఆయన స్టూడెంట్‌ని. ఈచిత్రంలోగాడ్ పాత్ర కోసం కొన్ని మ్యాడ్ క్యారెక్టర్స్‌ను చూశాను.. హాలీవుడ్ సినిమాలు చూశాను.. అలాగే విక్రమ్ లో రోలెక్స్ పాత్రను పరిశీలించాను..నా పాత్రలో కూడ మ్యాడ్‌నెస్ ఉంటుంది. నేను ఎంత హోమ్‌వర్క్‌చేసినా సురేందర్‌రెడ్డిగారు ఇంకాఎక్కువ కావాలి అని అడిగేవారు.. ఇందులో ప్రతిదీ లౌడ్ లార్జ్ ఎక్స యిటింగ్‌గా ఉంటుంది..అఖిల్ గురించి చెప్పాలంటే రామ్‌చరణ్ నా ఫ్రెండ్... ఆయన ద్వారా అఖిల్‌ను ఒకసారికలిశాను.. ఇప్పటికీ ఆయన చాలా లిటిల్ బాయ్‌గా కన్పించారు. కానీ ఏజెంట్ సెట్‌లోఅఖిల్‌ని చూసి ఆశ్చర్యపోయా... చాలా అద్భుతంగా కన్పించాడు..చాలా హార్డ్‌వర్క్‌చేశాడు.. తనలుక్ మొత్తం మార్చేశాడు. తన డిడికేషన్‌కి హ్యాటా ్ఫ్. కాగా ఈచిత్రం షూటింగ్‌లో ఉన్నపుడే నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్ మమ్ముట్టి గారి నుంచి వచ్చింది. డైరెక్టర్ కట్ చెప్పిన తర్వాత మమ్ముట్టి గారు నన్నుచూసి ఫెంటాస్టిక్ చాలా అదు ్భతంగా చేశావు. అన్నారు.. ఆ మాటలను ఎవరైనా రికార్డుచేసిఉంటే బావుండేదనిపించింది.. ఇదిలైఫ్‌టైమ్ మెమరీ.




# అందరినీ అలరించే 'రామబాణం'

**మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ భారీస్థాయిలోనిర్మిస్తునానరు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్ననేపథ్యంలోహీరోయిన్ డింపుల్ హయతితో ఇంటర్వ్యూ విశేషాలు.**



**రామబాణం.. ప్రాజెక్టులోకిఎలా వచ్చారు?**

కిలాడీ సినిమాచేస్తున్నపుడే ఈచిత్రానికి సైన్ చేశాను.. కిలాడీలోచాలా గ్లామరస్‌గా కన్పించాను. ఈసినిమా చూసిన తర్వాత దర్శకుడు శ్రీవాస్‌గారు ఎందుకో భైరవిలా అన్పించటం లేదనే సంకోచం వ్యక్తం చేశారు.. రెండుసార్లు స్క్రీన్ టెస్టు చేసినతర్వాత ఇందులో భైరవి పాత్రకు సరిపోతాననే నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు.

**మీ నిజ జీవితానికి, ఈ పాత్రకు డిఫరెన్స్ ఏంటి?**

ఇందులో అర్బన్ అమ్మాయిగా కన్పిస్తా.. నా పాత్ర పేరు భైరవి.. తను వ్లాగర్. నిజజీవితంలో అయితే నేను సోషల్‌మీడియాకి దూరంగా ఉంటాను.. కాబట్టి ఈ పాత్ర నాకు కొత్తగానే అన్పించింది.. రీల్స్, వ్లాగ్స్ చేయటంలో ఫన్ జనరేట్ అయ్యింది. ఇందులో చాలా మంది సీనియర్ ఆరిస్టులు ఉన్నారు. వారందరితో కలిసి వ్లాగ్ చేయాలి.. ఇది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. రామబాణం అందరినీ అలరించే ఎంటర్‌టైనర్.

**గోపీచంద్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచందగారు చాలా తక్కువగా మాట్లాడతారు.. పొద్దున్న హాయ్ అంటే సాయంత్రం బాయ్..దట్సా ల్..నేనుకూడ తక్కువగానేమాట్లాడతాను.. ఆయన చాలా ఫోకస్డ్‌గా ఉంటారు. సీన్ సరిగ్గా రాకపోతే ఆయన కళ్లలోకే అర్థమైపోతుంది.. చాలా కంపోజ్డ్‌గా మాట్లాడతారు.. గోపీచంద్‌గారు జెంటిల్‌మెన్. చాలా సపోర్ట్‌చేశారు..ఆయనతో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

**క్లాసికల్ డాన్స్ నేర్చుకున్నారా?**

ప్రత్యేకంగా అరంగేట్రం అంటూఏమీ చేయలేదు.. ఆడుతూ పాడుతూ నేర్చుకున్నాను.. గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడ ఫ్లోలోనే వచ్చింది. కూచిపూడిలోకొన్ని ప్రోగ్రామ్స్ చేసేవాళ్లం.. ఒకపుడు ప్రతి ఏడాది వేలాది మంది డ్యాన్స రలతో సిలికానాంధ్ర ప్రోగ్రాం నిర్వహించేది.. అందులో నాకు గిన్నిస్ వరల్డ్ రికార్డు వచ్చింది..

**అర్బన్ గర్ల్ పాత్ర చేస్తున్నారు కదా.. ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**


ఒక నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. నటిగా గద్దలకొండ గణేష్ సాంగ్, ఇందులో ఐఫోన్ సాంగ్ ఒకటే.. నటిగా సరిగ్గా చేశానోలేదో చూసుకుంటాను.. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది.

**పరిశ్రమలో తెలుగు అమ్మాయిని ట్రీట్ చేసే విధానం ఎలా ఉంది?**

రెండో సినిమాగా రామబాణం చేస్తున్నాను.. పరిస్థితులు మారాయి.. సినిమా మారింది.. శ్రీలీల తెలుగు అమ్మాయి.. మరోనలుగురు తెలుగమ్మాయిలు హీరోయిన్లుగా వచ్చినపుడు సెలబ్రేట్ చేసుకోవచ్చు.. ఏదేమైనా ఇపుడు పరిస్థితిలో మార్పు వచ్చింది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తెలుగు, తమిళ్‌లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్నాను. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.



# 'మంగళవారం'లో పాయల్ రాజ్‌పుత్

అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న సినిమా మంగళవారం.. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న చిత్రమిది. ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ ఎం., ఎ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తునానరు.. పాయల్ రాజ్‌పుత్ ప్రధానపాత్రలో నటిస్తున్నట్టు మంగళవారం తెలిపారు. ఈ సినిమా లో ఆమెఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఆర్‌ఎక్స్ 100 మూవీతో అజయ్‌భూపతి దర్శకుడిగా పరిచయం అయ్యారు. నాయికగా తెలుగులో పాయల్ రాజ్‌పుత్ తొలి చిత్రమిది.. తెలుగు తెరకు ఆమెను కథానాయికగా పరిచయం చేశారు. ఈసినిమా తర్వాత అజయ్‌భూపతి, పాయల్ కలయికలో వస్తున్న చిత్రమిది.. మంగళవారం సినిమాలో శైలజ పాత్రలో పాయల్ కన్పించనున్నారు. ఈలుక్ చూస్తే పాయల్ కళ్లల్లో కన్నీటి పొర కనబడుతోంది.. ఆమె వేలిపై సీతాకోక చిలుక ఉంది.జడలో మల్లెపూలున్నాయి. అయితే ఒంటి మీద నూలుపోగు కూడ లేదు.. వెనుక నుంచి ఫొటోతీశారు.. ఇదొక ఎమోషనల్ అండ్ బోల్డ్ లుక్ అని చెప్పొచ్చు.. దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో 1990 దశకంలో సాగే కథతో తీస్తున్న చిత్రమన్నారు. మన నేటివిటీకి కూడిన డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది.. థియేటర్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడ ప్రేక్షకులకు గుర్తుఉండేలా పాయల్ క్యారెక్టరైజేషన్ ఉం టుంది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జాన్ సినిమా అన్నారు. సినిమాలో 30 పాత్రలు ఉంటాయని, ప్రతి పాత్రకు కథలో ప్రాముఖ్యంఉంటుందన్నారు.. నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం తదితరులు మాట్లాడారు. వచ్చేనెటలో ఆఖరి షెడ్యూల్ ప్లాన్‌చేస్తున్నామన్నారు.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.

# జిమ్‌లో స్టార్‌కపుల్ స్టెప్పులు



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, ఆయన భార్య బాలీవుడ్ స్టార్ భామ అనుష్క శర్మ వీడియోలు, ఫొటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వటం తెలిసిందే.. తాజాగా ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా క్యాచ్ అందుకుని స్టాండ్స్‌లో ఉన్న భార్య అనుష్కకి ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన సంగతి తెలిసిందే.. కాగా అనుష్క శర్మ మరో వీడియోను షేర్‌చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.. జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న సమయంలో ఒక పంజాబబీ పాటను ఎంపికచేసుకున్న కోహ్లీ, అనుష్క శర్మ స్టెప్పులు వేశారు.. జిమ్‌లో వీరి డాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. అను ష్క ఈ వీడియోను షేర్‌చేసిందో లేదో కొన్ని గంటల్లోనే లక్షల్లో లైక్స్ , షేర్స్ దక్కాయి.. వీరిద్దరూ స్టైలిష్ అండ్ క్రేజీ కపుల్ అన్నట్టుగా కన్పించటంతో పాటు ఆకట్టుకునేలా డ్యాన్స్ చేశారు.

# 'రాణిగారి గదిలో దెయ్యం' ట్రైలర్

రోషన్, సాక్షి, స్రవంతి పూజా దే కీలకపాత్రధారులుగా రూపొందుతున్న రాణిగారి గదిలోదెయ్యం.. అబిద్ దర్శకత్వంలో మౌంట్ ఎవరెస్ట్ పిక్చర్స్ పతాకంపై పివి సత్యనారాయణ నిర్మించారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇటీవల హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ఆర్‌కెగౌడ్



ఈచిత్రం ట్రైలర్ విడుదల చేశారు.. సినిమా విజయవంతం కావాలని అభిలషించారు..ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, హారర్ కంటెంట్ చిత్రాలకు ఎపుడూ ఆదరణ ఉంటుందన్నారు. ఈచిత్రం సక్సెస్ కావాలని అన్నారు. నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవస్తున్న ఐదో సినిమా అన్నారు. హారర్‌కాన్సెప్ట్‌తో వినోదాత్మకంగా సాగే చిత్రమన్నారు. త్వరలో విడుదల చేస్తామన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, నన్ను నమ్మి నిర్మాత అవకాశంఇచ్చారని, హారర్ కథతో చక్కని సినిమా తీశామన్నారు. షేర్ చక్కటి సంగీతం అందించారని అన్నారు.సిరాజ్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీలో దర్శకుడగా, సంగీత దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నానని, నా మొదటిసినిమా నుంచిప్రసన్నకుమార్ సపోర్ట్‌చేస్తున్నారనితెలిపారు.

# చాలా పెద్ద సక్సెస్ వచ్చింది

**సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష...సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటించింది. కార్తీక్ దండు దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణసంస్థ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పైబాపినీడు సమర్పణలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు.. సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు కార్తీక్ దండు మీడియాతో మాట్లాడారు..**



**ఈ సినిమా థాట్ మైండ్‌లోకి ఎలా వచ్చింది?**

సినిమాలో దెయ్యం ఉండదు. అలా ఉన్నట్టు అన్పిస్తుంది.. నేను ఈ జోనర్‌కి చిన్నప్పటి నుంచి పెద్ద ప్యాన్.. ఈ జోనర్‌లోఈ మధ్య కాలంలో హారర్ కామెడీలు వస్తున్నాయే తప్ప, స్ట్రిక్ట్ హారర్ మూవీస్ రావటం లేదని అన్పించింది.. అందుకే తీద్దామనిపించి తీశా... 2016, 17లో ఓ పేపర్‌లో ఆర్టికల్ చదివా.. గుజరాత్‌లో ఓ మహిళ చేతబడి చేస్తుందన్న అనుమానంతో ఓ చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపుతారు.. అపుడు నాకు అన్పించింది.. ఈ కథ రాద్దామని,, నిజంగా ఆమెకు చేతబడి వచ్చి ఉంటే వారందరూ చచ్చిపోయేవారేమో అన్పించింది.

**సుకుమార్ ఈసినిమా చూసి ఏమన్నారు?**

సుకుమార్‌గారు నిన్న నైట్ కాల్ చేశారు.. ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. చాలా ప్రౌడ్‌గా ఉన్నారు.

**సాయిధరమ్‌తేజ్‌ని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లటానికి ముందు చాలా చిన్న స్పాన్‌లో అనుకున్నాను.. కానీ ఆయన కథ విన్న తర్వాత సాయితేజ్, ప్రసాద్‌గారిని ఆయన డిసైడ్ చేశారు. అక్కడి నుంచి అందరం కలెక్టివ్ డిసిషన్ తీసుకున్నాం.. నాడ్రాఫ్ట్ అయ్యాక సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లా, 6,7 వెర్షన్లు స్క్రీన్‌ప్లేకి చేశాం. కథ మారలేదు.. కానీ ట్రీట్‌మెంట్ మారుతూ ఉండేది.. అన్ని వెర్షన్లు రాసి బెస్ట్ చూజ్ కోరుకున్నాం..

**నందిని కేరెక్టర్ సంయుక్తమీననన్ని సెలక్ట్ చేసిందెవరు?**

సంయుక్తని నేనే సెలక్ట్ చేశా.. తెలుగుకి ఒకట్రెండు సినిమాల అనుభవం ఉన్న అమ్మాయి అయితే బావుంటుందని అనుకున్నాం..సంయుక్త ఈ క్యారెక్టర్‌ను బాగా చేస్తారని అనుకున్నాం.. రవిని మా ఏడీ సజెస్ట్ చేశాడు.. ఆడిషన్‌లోరవి చాలా బాగా చేశాడు.. వెంటనే ఓకే చేశాం..

**మీ కథలో సుకుమార్ చేసిన చేంజెస్ ఏంటి?**

క్లైమాక్స్లఓ ఆడియెన్స్ థ్రిల్ అయిన విషయాలు సుకుమార్‌గారుచేసిన మారు ్పలే. హారర్ అంటే దెయ్యాలే కాదు మనకు వెన్నులో చలి పుట్టించేంది హారరే.. ఆడియెన్స్‌కి కొత్తగాచూపించాలనే ఉద్ధేశ్యంతో ఈ సినిమాలో మర్డర్లు కొత్తగా డిజైన్ చేశాం.

**సాయి నుంచి యాక్టింగ్ రాబట్టుకోవటం ఎలా అన్పించింది?**

ముందు మూడు రోజులుషెడ్యూల్ వేసుకున్నాం.. అప్పుడు కాస్త వీక్‌గా ఉన్నారు. చాలా సన్నగా అయ్యారు. 3 రోజులు ఆయన చాలా ఇబ ్బంది పడ్డారు.. రషెస్ చూసుకున్నారు. సెకండ్ షెడ్యూల్‌కి ఇంకా 10 రోజులుంటుంది కదా.. అని స్పీచ్ థెరపీ, డ్యాన్స్ క్లాసులు అన్నీ చేసుకుని వచ్చారు. సెకండ్ షెడ్యూల్‌లోఅంటే. నాలుగోరోజు షూటింగ్‌కు చాలా నార్మల్‌గా వచ్చారు..

**ఇతర భాషల్లో ఏమైనా రిలీజ్ చేస్తున్నారా?**

కాంతార ఫార్మాట్‌ని ఫాలో అవుతాం.. ఇక్కడ మౌత్ టాక్‌స్ప్రెడ్ అయ్యాక,,, మిగిలిన భాషల్లో రిలీజ్ చేస్తాం.. రెండువారాల తర్వాత రిలీజ్ చేస్తే ఇంకా రీచ్ ఎక్కువగా ఉంటుంది.. తెలుగు వెర్షన్ షోస్ బెంగళూరులో ఇంకాపెరుగుతున్నాయి.

**నెక్ట్స్ సినిమా ఏంటి?**

నాకు 2,3 ఐడియాలున్నాయి. ఈ జర్నీలోనే సుకుమార్‌గారూ, నేనూ ఇంకో ఐడియా డిస్కస్ చేశాం.. ఆయనకు కూడ నచ్చింది.. నేను ఏ సినిమా చేసినా, నా స్ట్రెంగ్త్ హారర్, థ్రిల్లర్

**ఏ నిర్మాత అడ్వాన్సు ఇచ్చారు? ఎవరు కాల్ చేశారు?**

ఈసినిమాచూసి ఇండస్ట్రీలో దిల్‌రాజుగారి నుంచి చాలా మంది నిర్మాతలు చేశారు. నేనింకా ఎవరి దగ్గరా అడ్వాన్సులుతీసుకోలేదు.

# మెగా పీపుల్స్ సర్వే 95 శాతం పూర్తి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మెగా పీపుల్స్ సర్వే 95 శాతం పూర్తయ్యిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ చెప్పారు. ఈ నెల 7న రాష్ట్రవ్యాప్తంగా 15వేల సచివాలయాల పరిధిలో 7లక్షల మంది పార్టీ సైనికులతో ప్రారంభించిన కార్యక్రమం నియోజకవర్గంలో 90256 కుటుంబాలను సందర్శించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, పిట్ట విశ్వనాధం, పిట్ట మామయ్య, నీలాపు జగదీష్, నీలాపు సారధి, ఇసురు తులసీరాం, చక్రవర్తి, మోహన్‌దాస్, నర్తు వరప్రసాద్, బొనమాళి, యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న భూహక్కు రీసర్వే శతశాతం పూర్తి చేయాలి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలో జగనన్న భూ హక్కు రీసర్వే శతశాతం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ కోరారు. ఆయన పూర్ణాటకం గ్రామంలో పర్యటించారు. ఇప్పటి వరకు 8 గ్రామాల్లో బొడ్డబడలో 681, బొడ్డఖాళిలో 973, పూర్ణాటకంలో 1309, అరకభద్రలో 190, శాసనాంలో 1252, టి.బరంపురంలో 1173, మునిభద్రలో 1976, కేదారిపురంలో 1563 సర్వేరాళ్లు పాతారని 86శాతం పూర్తయినట్లు తహశీల్దార్ గురుప్రసాద్ చెపా ్పరు. వెంటనే వేగవంతం చేయాలని భూరక్ష రాళ్లను హద్దులను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి తెలుగుదేశం యువత సెల్ఫీ ఛాలెంజ్

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగుదేశం యువత నాయకులు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. గాంధీపార్కు ఆవరణలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ తెరిచిందని, నాణ్యమైన భోజనం 5 రూపాయలకే అందించాలనే ధ్యేయంతో చేపట్టిన అన్నా క్యాంటీన్‌లు మూత పడి నాలుగేళ్లు గడుస్తున్నా ఆకలి తీర్చే ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, ఐటిడిపి అధ్యక్షులు సాలిన జగదీష్ యాదవ్, 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్, ప్రొఫెషనల్‌వింగ్ సభ్యులు పైల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగుపురం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

మందస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలో సింగుపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని, సూచనలను అందించారు. విద్యార్థులతో ముచ్చటించారు. నాడునేడు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పాఠశాలలో 52 మంది విద్యార్థులకు బోధన విధానం బాగుందని మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగులో అవినీతి : మండల సమావేశంలో ధ్వజమెత్తిన సభ్యులు

కంచిలి, ఏప్రిల్25 ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఇందిరాకాంతి పథకంలో అవినీతి జోరుగా సాగుతుందని మెజార్టీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవదాసురెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కంచిలి మండలంలో ఇందిరాకాంతి పథకం (వెలుగు)లో పని చేస్తున్న సిఎఫ్‌లు అవినీతికి పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శించారు. జాడుపూడి పంచాయతీ సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, ఎంపీటీసీ పలికల జయ, బోగాబెణి సర్పంచ్ గనప సింహాచలంలు మండల సమావేశంలో మాట్లాడుతూ జాడుపూడి పంచాయతీలో గల ఇద్దరు సిఎఫ్‌లో ఒకరు డ్వాక్రా మహిళల నుంచి ఏ పథకం వచ్చినా చేయి తడపనిదే పని చేయడం లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బ్యాంకు లింకేజీల ద్వారా డబ్బులు అందిస్తున్నప్పటికి తమ పంచాయతీలో గల సిఎఫ్ ప్రతిదానికి 200, వంద చొప్పున ప్రతి సంఘ సభ్యుల నుంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకానికి డబ్బులు ఇవ్వనిదే పని చేయడం లేదని చివరకు సర్పంచ్ ద్రాక్షాయణి వద్ద కూడా లంచం డిమాండ్ చేసిందని బహిరంగంగా పేర్కొన్నారు. అలాగే కంచిలి మండలంలో చాలా చోట్ల సిఎఫ్‌లు స్త్రీనిధి డబ్బులు వసూలు చేసి బ్యాంకులకు కట్టడం లేదని అన్నారు. తాము వసూలు చేస్తున్న లంచం డబ్బులను బ్యాంక్ అధికారులకు, వెలుగు ఉన్నతాధికారులకు తప్పకుండా ఇవ్వాలని లేకపోతే పనులు జరగవని ఆరోపించారు. దీనిపై ఎంపీపీ పైల దేవదాసు స్పందిస్తూ వెలుగులో జరుగుతున్న అవినీతిపై అనేక ఫిర్యాదులు అందాయని, దీనిమీద సమావేశం ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. శ్రీరాంపురం ఎంపీటీసీ మాదిన విమల మాట్లాడుతూ కంచిలి మండలంలో ఎన్‌టిఆర్ సుజల పథకం పని చేయడం లేదని వెంటనే మరమ్మతులు చేయించి మంచినీటి కొరత తీర్చాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ సుజల పథకం పని చేయడం లేదని జిల్లా పరిషత్ సమావేశంలో కొంత మంది పేర్కొన్నారని, కొన్ని సాంకేతిక సమస్యల వల్ల సుజల స్రవంతి పథకాలు పని చేయని విషయాన్ని తెలిసిందని సుజల స్రవంతి పథకాలకు ట్యాంకర్ల ద్వారా నీరు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే ఎంఎస్‌పల్లి, కంచిలి పిహెచ్‌సిలో నాడునేడు పనుల్లో భాగంగా చేపట్టిన పనులకు చైర్మన్‌గా తాను ఉన్నప్పటికి తనకు కనీసం తెలియకుండా పనులు ఎలా చేశారని కంచిలి, ఎంఎస్‌పల్లి వైద్యులను ప్రశ్నించారు. ఎంత నిధులు వచ్చాయో, ఏఏ పనులు చేసారో తమకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తూడిలో జరుగుతున్న జాతీయ కుటుంబ సర్వే

వీరఘట్టం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలంలోని తూడి గ్రామంలో కుటుంబ ఆరోగ్య సర్వే 6వ రౌండ్ గత నెల రోజుల నుంచి కుటుంబ ఆరోగ్య సర్వే జరుగుతుంది. ఇందులో భాగంగానే మంగళవారం నుంచి వీరఘట్టం మరియు తూడి గ్రామాల్లో జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే డాక్టర్ జి.ప్రదీప్‌కుమార్, డాక్టర్ కుమారి, పి.ఉమామహేశ్వరి పాల్గొన్నారు.ఈ సర్వేలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్, భాస్కరరావు, శామ్యూల్ టీం పాల్గొని సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో హెచ్‌ఎం శాంతికుమారి, ఎంఎల్‌హెచ్‌పి జి.కావ్య, భాగ్యరాధ, అనూష, ఎఎన్‌ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ఒకపక్క మండుటెండ ఇంతలోనే భారీవర్షం... ఆగని గడపగడపకు మన ప్రభుత్వం

మందస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మందస మండలం సాబకోట పంచాయతీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. మండుటెండలో సాయంత్రం నాలుగు గంటల వరకు సాగిన కార్యక్రమం ఒకేసారి వాతావరణంలో అనూహ్యమైన మార్పులు కారణంగా భారీ వర్షంలో తడుస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రతి గడపను తాకిన మంత్రి డాక్టర్ సీదిరి. సాబకోట పంచాయతీలో బావనుపురం, బుడంబో, చినరంగుమటియా, బుడంబోకాలనీ, బలియాసాయి, సాబకోట, నువాగం గ్రామాల్లో ప్రతి గడపగడపకు వెళ్లి వారి కష్ట సుఖాలు తెలుసుకున్న మంత్రి డాక్టర్ సీదిరి. ఈ పంచాయతీలో గడపగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా అందరికీ మంచి చేయాలనే తలంపుతో అందించే సంక్షేమ పథకాలు ఇస్తున్నారో వాటిని పరిశీలించాలని ఈ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మీ దగ్గరికి రావడం జరిగిందని, ఎవరైనా అర్హత ఉండి సంక్షేమపథకాలు రాకపోతే వారికి ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ బాలకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రసాద్, సర్పంచ్ సంధ్యారాము సవర, ఉపసర్పంచ్ గౌరి ధర్మారావు, ఎంపీటీసీ కాంచన సవర, పంచాయతీ అధ్యక్షులు మద్దిల రామారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బృందావన్, డొంబురు, సచివాలయం సిబ్బంది, ఎపిఎం, ఎమ్మార్వో, శక్తి కన్వీనర్లు, యూత్ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగంలోకి వచ్చేదెప్పుడో?

గార, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నూతనంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభించి సుమారు ఆరు నెలలు కావస్తున్నా అది వినియోగంలోకి ఇప్పటికీ రాలేదు. ప్రస్తుత తహశీల్దార్ కార్యాలయం ఇరుకుగా ఉన్నా అందులోనే విధులు నిర్వహిస్తున్నారు. దీనిలో ప్రతిరోజు వచ్చే అర్జీదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా దీనిని వినియోగంలోకి తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# 27 నుంచి కూర్మనాధుని కళ్యాణ మహోత్సవాలు

గార, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకూర్మంలోని కూర్మనాధుని కళ్యాణం ఈ నెల 27 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు జరుగునని ఆలయ ఈఓ జి.గురునాధరావు తెలిపారు. మే 1వ తేదీన స్వామి వారి కళ్యాణం జరుగునని తెలిపారు. ఈ ఉత్స వాలకు సంబంధించిన ఏర్పాట్లును పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో ఏకాదశ వార్షికోత్సవం

టెక్కలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కె.కొత్తూరు శ్రీషిర్డీ సాయిబాబా మందిరం ఏకాదశ వార్షికోత్స వ వేడుకలలో బాబా దర్శనం చేసుకుని పాలాభిషేకం నిర్వహించిన కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు. ఈ కార్యక్రమంలో గుప్తా, రమేష్, ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మురికినీరు అడ్డుకట్ట తొలగింపు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో మురికి కాలువకు అడ్డంగా వేసిన అడ్డుకట్టను పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి చొరవతో ఎట్టకేలకు తొలగించారు. స్థానికంగా ఇటుక బట్టీ నిర్వాహకులు ఇటుకలు తయారీకి మట్టిని సేకరించేందుకు మురికి కాలువకు అడ్డుగా గట్టు వేసిన విషయం తెల్సిందే. ఈ విషయాన్ని సోమవారం 'రోడ్డుపైకి మురికినీరు, చోద్యం చూస్తున్న పంచాయతీ సిబ్బంది' అనే శీర్షికతో వార్త దినపత్రికలో వెలువడిన కథనంపై సర్పంచ్ స్పందించారు. ఇటుకబట్టీ నిర్వాహకులను పిలిపించి తక్షణమే తొలగించాలన్నారు. వెంటనే ఇటుక బట్టీ నిర్వాహకులు జెసీబీ సహాయంతో మురికి కాలువలో అడ్డంగా వేసిన మట్టిని తొలగించి మురికి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చేశారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

ఆమదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆమదాలవలస పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కళాశాలలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో సిబ్బందితో కలిసి విద్యార్థులకు మెటీరియల్స్ ఉచితంగా అందజేశారు. దర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్య అనేది ప్రగతికి మెట్లు అన్నారు. బోధనలో అర్థం చేసుకుని జరగబోవు ఎంట్రన్స్ పరీక్ష బాగా రాసి ఉత్తమ ఫలితాలు పొందాలన్నారు. నేడు సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యం ఉందని విద్యార్థుల ఆ దిశగా ప్రయాణించడం అభినందనీయమన్నారు. తమ కళాశాలలో మంచి బోధనా సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఎంట్రన్స పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించిన వారు తమకు నచ్చిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం హెడ్ అన్నెపు గోపి, ఇతర విభాగాల అధిపతులు ఉన్నారు.

# విజయవంతమైన బీపీ, షుగర్ అవగాహన సదస్సు


మందస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రం మందసలో బీపీ మరియు షుగర్ ఉచిత పరీక్షలు మరియు అవగాహన సదస్సు విజయవంతంగా జరిగిందని మందస సబ్ రిజిస్ట్రార్ ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం తన తండ్రి మణిభూషణం 30వ వర్ధంతి సందర్భంగా శ్రీసాయి లైబ్రరీ ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్‌బాబు సలహాలు సూచనలు మేరకు సుమారు వంద మంది రోగులకు ఉచిత బీపీ మరియు షుగర్‌పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మోహన్‌బాబు మాట్లాడుతూ బీపీ మరియు షుగర్ రోగులు తీసుకోవల్సి న జాగ్రత్తలను సూచించారు. సబ్ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు ఈ కార్యక్రమం తన తండ్రి వర్ధంతి సందర్భంగా చేయడం మందస వాసులు అభినందనలు తెలిపారు. అవగాహన సదస్సుకు వచ్చే రోగులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మందస మండల కేంద్ర ప్రజలతో పాటు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అప్‌షోర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తాం

పలాస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలోని రేగుల పాడు అప్‌షోర్ రిజర్వా యర్ నిర్వాసితుల సమ స్యలను పరిష్కరిస్తామని రాహుల్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం పలాస మండలం రేగులపాడు, మెళియాపుట్టి మండలం చీపురుపల్లి ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ నెల 23వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో నిర్వాసితులు అప్‌షోర్ పనులను అడ్డుకున్న విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగానే రాహుల్‌రెడ్డి చీపురుపల్లి గ్రామంలో సమావేశం నిర్వహిస్తామని రెవెన్యూ అధికారులు దండోరా వేయించారు. కానీ సబ్ కలెక్టర్ గ్రామ చివర వరకువచ్చి కొంత మంది రైతులతో మాట్లాడి అప్‌షోర్ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి వారం రోజుల్లో కలెక్టర్లతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సబ్ కలెక్టర్ వచ్చిన విషయాన్ని తెలుసుకుని సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతూ రైతుల సమస్యలను ఇలా కాలయాపన చేయడం తగదని రైతులు డిమాండ్లను పరిష్కారం చేసిన తర్వాతనే పూర్తిస్థాయిలో పనులు జరుపుకోవడానికి అవకాశం ఇస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పలాస, మెళియాపుట్టి తహశీల్దార్లు మధుసూదనరావు, టి.సరోజిని, సర్పంచ్ వై.ఈశ్వరరావు, రైతులు, నాయకులు చాపర సోమేశ్వరరావు, అంజలి లక్ష్మణరావు, జి.బుజ్జి, జోగారావు, బెనర్జీ, జి.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ అమ్మవారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పాతపట్నంలో రెల్లివీధి (గాంధీనగర్)లో జరుగుతున్న అమ్మవారు ఉత్స వాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ప్రజల ఆహ్వానం మేరకు ఆమె విచ్చేసి ఉత్స వాల్లో పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాలనీవాసుల కమ్యూనిటీ హాలు పాడుబడిపోయిన సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీటీసీ సవిరిగాన ప్రదీప్ నిధులతో భవన మరమ్మతులు జరిపించారు. ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన భవనాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసిచైర్మన్ కొండాల అర్జునరావు, ఎజిపి గేదెల సూర్యం, వైసీపీ నాయకులు ఏనుగుతల సూర్యం, గోకవలస రాము, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, టి.సుధాకర్, మజ్జి వరదరాజు, గాంధీనగర్ యువకులు రవి, మోహనరావు, సింహబలుడుతో పాటు యువకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి : స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం కొరపాం పంచాయతీ పరిధిలోని సీతన్నపేట, బుడితిపేట, సురపునాయుడుపేట, కొరపాం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ప్రతి గడపకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన చైతన్యం కల్పించే విధంగా చివరి లబ్ధిదారుడికి కూడా పథకం అందుతుందా లేదా తెలుసుకుని అందని వారిని గుర్తించి పథకం అందే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఇది ప్రజల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని పార్టీలకతీతంగా పథకాలు అందించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాధం, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ మరియు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పాతపట్నం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రపంచం మలేరియా కార్యక్రమంలో బైదలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్స వ కార్యక్రమం సందర్భంగా పిహెచ్‌సి వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు. అనంతరం పిహెచ్‌సి ఉద్యోగులతో అవగాహన సదస్సు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నుంచి రక్షించుకునేందుకు దోమతెరలు ఉపయోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేడే గోడపత్రిక ఆవిష్కరణ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో మంగళవారం టిఎన్‌టియుసి సభ్యులతో కలిసి మేడే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుంటముక్కల రఘురాంకృష్ణంరాజు, ఉపాధ్యక్షులు బండారు అప్పారావు, శివాజీ, జనరల్ సెక్రటరీ జోన్1 ఇన్‌చార్జ్ గొంగంటి లెనిన్‌బాబు, ఆదిబాబు, ట్రెజరర్ ఆకుల సూర్యప్రకాష్, విశాఖపార్లమెంట్ అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సి ంగరావు, రాజాపు ధర్మారావు తదితరులు ఉన్నారు.

# అమ్మవార్లను దర్శించుకున్న బాబాయ్, అబ్బాయ్

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

తన స్వగ్రామం నిమ్మడలో వారాలు సందర్భంగా పాతపట్నం అమ్మవారిని అసిరితల్లి అమ్మవారిని, నీలమ్మతల్లి అమ్మవార్లను బాబాయ్ టెక్కలి శాసనసభ్యుడు అచ్చెన్నాయుడు, అబ్బాయి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# గ్రామదేవత ఆలయానికి రహదారి సౌకర్యం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలంలోని చినసాన గ్రామంలో వేంచేసియున్న చింతపోలమ్మ గ్రామదేవత ఆలయానికి ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య ఆధ్వర్యంలో రహదారి నిర్మాణం జరుగుతుంది. సుమారు 400 మీటర్లు పొడవున్న ఈ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పంచాయతీని ఎంతో మంది సర్పంచ్‌లు బాధ్యతలు వహించినప్పటికి ఇంత వరకు ఎవరూ ఆలయానికి రహదారి నిర్మాణం చేపట్టలేదు. ఎల్లయ్య హయాంలో నిర్మాణం జరగడం వల్ల ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మండల సర్పంచ్, ఎంపీటీసీల ఆత్మీయ కలయికలో ఎమ్మెల్యే రెడ్డిశాంతి

కొత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

కొత్తూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలతోకలిసి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మంగళవారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలువురు గ్రామ సర్పంచ్‌లు,ఎంపీటీసీల పనితీరును అభినందిస్తూ వారందరినీ దుశ్శాలువతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం సర్పంచ్ ఎంపీటీసీ వైఎస్సార్ నేతలతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితో సహా మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులుచింతాడ సూర్యనారాయణ, మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావులతో సహా పారాపురం ఎంపీటీసీలతో సహా ఎంపిడిఓ ఎం.పావని తహశీల్దార్ పి.బాల, ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, సూపరింటెండెంట్ బి.చిన్నమ్ముడు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా!

## -వాల్టా చట్టం ఉల్లంఘన -అధికార పార్టీ నాయకుల అరాచకం

ఆమదాలవలస, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

రోజురోజుకి మాఫియా ఆగడాలు విపరీతంగా మారాయి. వీరి ఆగడాలకు అధికారులు సైతం విస్తుపోతున్నారు. మట్టి మాఫియా ఆగడాలకు అవధులు లేవు. వీరి చర్యలకు గ్రామాల్లో వివక్ష సంతరించుకుంటున్నాయి. ఆమదాలవలసలో సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. అధికార పార్టీ అండదండలు ఉండటంతో అధికారులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నారు. మట్టిని అమ్ముకోవడం, దాన్ని సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. ఇదేమని ప్రశ్నించిన వారిపై దుర్భాషలాడుతూ కించపరుస్తున్నారు. అధికారులు కూడా వీరి దురుసుతనానికి బెదిరి తమకేమీ పట్టదు తప్పించుకునే మార్గాలు వెతుకుతున్నారు. ఆమదాలవలస పరిధిలోని చెరువు గర్భాలను పూర్తిగా తవ్వేస్తూ నూతులను తలపిస్తున్నాయి. లక్ష్మిడిపేట సచివాలయ పరిధిలోని ఎర్రయ్య చెరువులో జెసిబితో తవ్వకాలను చేపట్టి మట్టి, కంకరను విక్రయిస్తున్నారు. చర్యలు చేపట్టాల్సి న అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికే ఆ చెరువులో గతంలో ఆ గోతిలో పడి మూగజీవాలు మరణించిన సంగతి విధితమే. ఆ నీటిని స్థానికులు వినియోగించుకునేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటువంటి చెరువులో మళ్లీ తవ్వకాలు చేయడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చట్ట ఉల్లంఘనతో పరిస్థితులు విషతుల్యమవుతాయని స్థానికులు వాపోతున్నారు. నూతులను తలపించే విధంగా తవ్వకాలు చేస్తుండడంతో పర్యావరణం పాడవుతుందని పర్యావరణ సంరక్షకులు అంటున్నారు. చెరువులను, ఆక్రమణలు తవ్వకూడదన్న ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్క చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై సచివాలయ సిబ్బందితో పాటు టిపిఎస్, రెవెన్యూ అధికారులు వాహనాల నెంబర్లను రాసుకుని ఎవరికి వారుగా వెళ్లిపోయినట్లు తెలిసింది. ఇంతటి దారుణ స్థితి జరుగుతున్నప్పటికీ అధికారులలో స్పందన లేకపోవడంపై స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. కాసుల కక్కుర్తిలోపడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. సహజ వనరులను సంరక్షించాల్సి న వారే వాటిని భక్షించే విధంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి సహజ సంపదను సంరక్షించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ సాధుబాబుకు సత్కారం

కొత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సుపరిపాలన కలిగిన గ్రామ పంచాయతీ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్పంచ్‌లు, ఎంపీటీసీల వైఎస్సార్ నేతల ఆత్మీయ కలయికలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబుకు అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సర్పంచ్ పెదకోట సాధుబాబును ప్రత్యేకంగా ఆమె అభినందిస్తూ దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు మండలస్థాయి అధికారులు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్సవం

సారవకోట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

సారవకోట మండలం కురిడింగి గ్రామంలో కొలువైన శ్రీనీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్స వం మంగళవారం నుంచి ప్రారంభమైంది. కోమల రామారావు దంపతులు మరియు దాలినాయుడు దంపతులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో వార్షికోత్స వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముందురోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలను నిర్వహించారు. అలాగే మూడవ రోజు సాయంత్రం ముర్రాటలు పోసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# శ్రీలంకకు చుక్కలు చూపించిన ఐర్లాండ్





**కొలంబో:** శ్రీలంక క్రికెట్ టీమ్‌కు సొంతగడ్డపైనే పసికూన ఐర్లాండ్ చుక్కలుచూపించింది. గాలే వేదికగా సోమవారం ప్రారంభం అయిన రెండో టెస్టులో టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ టీమ్ ఆటముగిసేసమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 319 పరుగులతో నిలిచింది. ప్రస్తుతంక్రీజులో లోర్కన్ టక్కర్ 78 పరుగులుచేసి బ్యాటింగ్‌చేస్తున్నాడు. 102 బంతుల్లో పదిఫోర్లుకూడా సాధించాడు. కర్టిస్ క్యాంపర్ 64 బంతుల్లో 27 పరుగులుచేసాడు. ముగిసిన తొలిటెస్టులో మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 591 పరుగులుచేయగా ఐర్లాండ్ టీమ్ రెండు ఇన్నింగ్స్‌లో 143,తోపాటు 168 పరుగులేచేసింది. వాస్తవానికి ఐర్లాండ్ ఓపెనర్లు జేమ్స్ మెక్‌కలమ్ పది, పీటర్‌మూర్ ఐదు పరుగులతో నిలిచారు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. హారీ టెక్టార్ 18 కూడా నిరాశపరిచాడు. నెంబర్‌త్రీలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ ఆండ్రూ బాల్‌బిరైన్ 163 బంతుల్లో 95 పరుగులుచేసి 14 ఫోర్లుకూడా బాదాడు. ఆతనికి పాల్ స్టిఇర్లింగ్ 74 పరుగులుచేసాడు. 133 బంతుల్లో ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌లతో సపోర్టు అందించాడు. దాంతో ఈ జోడి నాలుగో వికెట్‌కి 143 పరుగుల భాగస్వామ్యం తెచ్చింది. కానీ టీమ్‌స్కోరు 232 వద్ద కెప్టెన్‌ఆండ్రూ ఔట్ అయిపోగా గాయం కారణంగా పాల్ స్టిర్లింగ్ రిటైర్డ్ హార్ట్‌గా మైదానం వీడాడు. క్రీజులో సెటిల్ అయిన బ్యాటర్లు మైదానం వీడినా శ్రీలంక బౌలర్లు పుంజుకోలేదు. టక్కర్, క్యాంపర్‌ని మాత్రం ఇబ్బందిపెట్టలేకపోయారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కి అజేయంగా 136 బంతుల్లో 87 పరుగులు రాబట్టారు. లాస్ట్ సెషన్ చివరి 60 బంతుల్లో ఈ జంట 55 పరుగులు రాబట్టింది. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య రెండు,రమేష్ మెండిస్, అసిత ఫెర్నాండో చెరోవికెట్ తీసారు.



# ధోనీ మద్దతుతోనే చెలరేగిన రహానె

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అజింక్యరహానె మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఆడుతున్న అజింక్యరహానె కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై కేవలం 29 బంతుల్లోనే ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌ల సాయంతో అజేయంగా 71 పరుగులుచేసాడు. దాంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సిఎస్కే నాలుగు వికెట్ల నష్టానికి 235 పరుగులుచేసింది. ఛేదనలో కోల్‌కత్తా ఎనిమిది వికెట్ల నష్టానికి 186 పరుగులేచేసింది. రహానెకి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే ఐదు మ్యాచ్‌లు ఆడిన రహానె 199.04 స్ట్రైక్‌రేట్‌తో 209 పరుగులుచేసాడు. తాజా సీజన్‌లో ఆతని సగటు 52.25కాగా రెండు అర్ధసెంచరీలుకూడా నమోదుచేసాడు. వాస్తవానికి అజింక్య రహానెని కొన్నేళ్లుగా టెస్టుప్లేయర్‌గానే చూస్తున్నారు. ఆతనికి వన్డే టి20ల్లో కూడా ఛాన్స్ ఇవ్వడంలేదు. టెస్టుల్లోకూడా గత ఏడాది ఆతడిని దూరంపెట్టారు. కానీ ఐపిఎల్ 2023సీజన్‌లో తనలోని హిట్టర్‌ను రహానె రుజువుచేసాడు. ధోనీ ఇచ్చిన స్వేచ్ఛ, సపోర్టుతోనే రహానె రెచ్చిపోయాడని ఫ్యాన్స్ చెపుతున్నాడు. ఇష్టమైన పొజిషన్‌లో బ్యాటింగ్‌కి పంపిస్తున్నాడు. వాస్తవానికి శివమ్‌దూబె నెంబర్‌త్రీలో బ్యాటింగ్ చేస్తాడు. కానీ రహానెకోసం ఆతడు తన స్థానం త్యాగంచేసాడు. ఇదే అంశం మ్యాచ్ తర్వాత ధోనీకూడా చెప్పాడు. రహానె సౌకర్యంగా ఆడే పొజిషన్‌లో బ్యాటింగ్‌కి పంపించడమే కాదు పూర్తి స్వేచ్ఛనిచ్చునట్లు తెలిపాడు. ఈ ఏడాది ఐపిఎల్ సీజన్‌లో ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దాంతో పాయింట్ల పట్టికలోనూ ఆ జట్టు పది పాయింట్లతోటాప్‌లో కొనసాగుతోంది.

# వరల్డ్ టెస్ట్ కోసం ఐపిఎల్ వీడనున్న ఆసీస్ క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు క్రికెట్ ఆస్ట్రేలియ మాస్టర్ ప్లాన్ అమలుచేస్తోంది. ఐసిసి టైటిల్ గెలవడమే లక్ష్యంగా ఉన్న ఆసీస్ బోర్డు తమ ఆటగాళ్లనుముందుగానే ఇంగ్లండ్ పంపించే ఏర్పాట్లుచేస్తోంది. లండన్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి పదకొండు తేదీలమధ్య జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ ఆసీస్‌జట్లు తలపడుతున్నాయి. ఇంగ్లండ్ పరిస్థితులు అలవాటయ్యేందుకు రెండువారాల ముందే ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించాలని ఆసీస్‌బోర్డు నిర్ణయించింది. ఫైనల్‌జట్టుకు ఎంపికైన ఆటగాళ్లందరూ మే 20 తర్వాత ఇంగ్లండ్ చేరుకోవాలని ఆదేశించింది. ఐపిఎల్ 2023 సీజన్ కాంట్రాక్టులున్నా వదిలేసి రావాలని స్పష్టంచేసింది. ఇప్పటికే మార్నస్ లబుషేన్‌తోపాటు మరికొందరు ఆసీస్‌ప్లేయర్లు ఇంగ్లండ్‌చేరుకుని కౌంటీక్రికెట్ ఆడుతున్నారు. తద్వారా అక్కడిపరిస్థితులను అలవాటుచేసుకునే ప్రయత్నంచేస్తున్నారు. ఆసీస్ క్రికెటర్లలో ఐపిఎల్‌లో ఉన్న డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ జోష్ హేజిల్‌వుడ్, కామెరూన ్గ్రీన్, టిమ్‌డేవిడ్‌లు ఉన్నారు. వీరిలో డబ్ల్యుటిసి ఫైనల్స్ టీమ్‌లో చోటు దక్కించుకున్న ఆటగాళ్లు కామెరూన ్గ్రీన్, జోష్ హ్యాజిల్‌వుడ్, డేవిడ్ వార్నర్, మిచెల్‌మార్ష్‌లు మాత్రమే. ఐపిఎల్ 2023 సీజన్ ఫస్టాఫ్ ముగిసినా ప్లే ఆఫ్స్‌చేరే జట్లపై క్లారిటీలేదు. ప్రస్తుతానికి టాప్ ఫోర్‌లో సిఎస్కే, రాజస్థాన్ రాయల్స్, లక్నోసూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్‌లున్నాయి. ఈ నాలుగు జట్లలో ఆస్ట్రేలియా ఆటగాళ్లులేరు. ఒకవేళ ముంబయి, ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌చేరితే ఆజట్టు కీలక ఆటగాళ్ల సేవలు కోల్పోవడం ఖాయం.

# అక్షర్‌కు షేన్ వాట్సన్ జేజేలు!



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ ఆల్‌రౌండర్ అక్సర్‌పటేల్‌పై ఆ జట్టు అసిస్టెంట్ కోచ్ షేన్‌వాట్సన్ ప్రశంసలు కురిపించాడు. కొన్నాళ్లపాటు మనం అక్షర్‌ను మంచిబౌలర్‌గా మాత్రమే చూసామని, తర్వాత ఆతడు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ మ్యాచ్ విన్నర్‌గా మారాడన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో ఓటమి పాలైనప్పటికీ అక్షర్‌పటేల్ 16, 36, 2, 54, 21, 19 స్కోర్లతో తన క్లాస్ ఆటను చూపించాడని వాట్సన్ వివరించాడు. అక్షర్‌పటేల్‌ను మనం కొన్ని సంవత్సరాలుమంచి నైపుణ్యం కలిగిన బౌలర్‌గాచూసామని, దాంతో ఆతడికి ఎక్కువ అవకాశాలివ్వలేదన్నాడు. కానీ ఇపుడు పటేల్ వరల్డ్‌క్లాస్ పవర్ హిట్టర్. ఇటీవల ఆసీస్‌పై గెస్టుసిరీస్‌లో చెలరేగాడని, ఇపుడు ఐపిఎల్‌లోకూడా రాణిస్తున్నట్లు తెలిపారు. ఆతడి నైపుణ్యానికి అంకితభావానికి నిదర్శనమని అక్షర్‌పటేల్ పార్ట్‌టైమ్ బౌలర్లను కాకుండా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లను ఛేజ్‌చేస్తున్నట్లు చెప్పాడు. ఇక ఇషాంత్‌శర్మపైమాట్లాడుతూ ఆటగాడిగా ప్రత్యర్థిజట్టులోఉండి ఇషాంత్‌శర్మ బౌలింగ్ ఆస్వాదించానన్నాడు. ఆతనితో కోచింగ్‌స్టాఫ్‌గా పనిచేయడం నమ్మశక్యంగా లేదని ఆతడు కచ్చితంగా మాజట్టులో కీలకపాత్రపోషిస్తాడని, ఇషాంత్‌శర్మలో ఇంకా చాలా టి20 క్రికెట్ మిగిలే ఉందని షేన్ పేర్కొన్నాడు.

# టోర్నీ విజేత ఎవరో తేల్చేసిన మైఖేల్‌వాన్

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే లీగ్‌దశ మ్యాచ్‌లు సగం పూర్తయ్యాయి. టోర్నీలో నిలకడగా రాణిస్తున్న జట్టు ఒక్కటీ లేదు. ప్రతి టీమ్ కనీసం ఆరేడు మ్యాచ్‌లు ఆడేయగా అన్ని జట్లు కనీసం రెండు మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దాంతో ఇపుడు ప్లే ఆఫ్స్‌కి వెళ్లే నాలుగు జట్లపైనా క్లారిటీ రావడంలేదు. అయితే వచ్చే 28న ఫైనల్‌మ్యాచ్ జరుగుతుండగా అప్పుడే టోర్నీ విజేతపై అంచనాలు పెరిగాయి. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్‌మైకేల్ వాన్ ఈ ఏడాది సిఎస్కే టోర్నీ విజేతగా నిలుస్తుందని చెప్పేసాడు. ఐపిఎల్ 2020లో కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేకపోయిన చెన్నై సూపర్‌కింగ్స్‌టీమ్ ఆ తర్వాత అంటే ఐపిఎల్ 2021లో విజేతగా నిలిచింది. కానీ మళ్లీ ఐపిఎల్ 2022లో తడబడి లీగ్‌దశలోనే ఇంటిబాటపట్టింది. అయితే ఐపిఎల్ 2023సీజన్‌లోమాత్రం ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ఆడిన చెన్నై ఐదింట్లో గెలుపొంది పాయింట్ల పట్టికలో నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టు చివరిగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ వరుసగా ఆర్సీబీ సన్‌రైజర్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్లను ఓడించింది. కెప్టెన్‌గా సిఎస్కేని ఇప్పటికే నాలుగుసార్లు విజేతగా నిలిపిన ధోనీ ఈ ఏడాది ఐపిఎల్‌కి కూడా గుడ్‌బై చెపుతాడన్న సంకేతాలిచ్చాడు. సుదీర్ఘ కెరీర్‌ని విజేత ట్రోఫీతో ముగించాలనిచూస్తున్నాడు. టీమ్‌కూడా అదేస్థాయిలో శ్రమిస్తోంది. ధోనీ తర్వాత బెన్‌స్టోక్స్ కెప్టెన్ అవుతాడని మైకేల్ వాన్ చెప్పాడు. ఆతని తర్వాత రేసులో రుతురాజ్‌గైక్వాడ్ ఉన్నాడని తెలిపాడు. ఈనెల 27న రాజస్థాన్ రాయల్స్‌తో తదుపరి మ్యాచ్ ఆడుతుంది. 17న రాజస్థాన్‌తోతలపడిన మ్యాచ్‌లో చెన్నై టీమ్ మూడుపరుగులు తేడాతో ఓడింది. దాంతో ప్రతీకారం తీర్చుకోవాలని చెన్నై పట్టుదలతో ఉంది.

# కోహ్లీ, అనుష్క జిమ్ డ్యాన్స్..



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఐపిఎల్ 2023లో బిజీగా గడుపుతున్నాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఆర్సీబీ స్టాండింగ్‌కెప్టెన్‌గా విరాట్ కొనసాగుతున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ డుప్లెసిస్ గాయంతో బాధపడుతుండటంతో మరికొన్ని మ్యాచ్‌లకు కోహ్లీయే నాయకత్వం వహించే అవకాశం ఉంది. ఈసీజన్‌లో పంజాబ్, రాజస్థాన్‌తో మ్యాచ్‌ల్లో ఆర్సీబీ సారథిగా వ్యవహరించిన విరాట్ ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ తమ జట్టుకు విజయాలను అందించాడు. వ్యక్తిగతప్రదర్శనలో కూడా విరాట్ దుమ్మురేపుతున్నాడు.కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కెకెఆర్‌తో ఆర్సీబీ తలపడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కు ముందు జిమ్‌లో విరాట్ తన సతీమణి అనుష్కశర్మతోకలిసి డ్యాన్స్‌చేసాడు. ఓ పంజాబీ పాటకు వీరిద్దరూ స్టెప్పులు వేసారు. అయితే కొన్ని సెకన్లకే కాలుపట్టేయడంతో కోహ్లీపక్కకుపోయాడు. దీనితో అనుష్క ఒక్కసారిగా గట్టిగా నవ్వింది. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# ఎయిర్‌పోర్ట్స్‌లో అదానీకి నో జిఎస్‌టి!



**ముంబై, ఏప్రిల్ 24:** అదానీ టైం చాలా బాగున్నట్లుంది. ఇటీవల అన్ని ఆఫర్లు ఆయననే వరిస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్స్ వ్యాపారంలో ఆయన చాలా పెద్ద భాగాన్ని కలిగి ఉన్న సంగతి విదితమే. ఈ క్రమంలో అదానీ సంస్థ జైపూర్ విమానాశ్రయాలన్ని ఆపరేట్ చేసే రైట్స్ పొందింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కార్యకలాపాల నిర్వహణ అదానీకి బదలీ చేయడం వల్ల వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) నుంచి మినహాయింపు ఉందని అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ తెలిపింది. అదానీ జైపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌కు వ్యాపార బదలీని సరఫరా 'గోయింగ్ కన్సర్న్'గా పరిగణిస్తున్నారా, ఆస్తుల బదలీపై జిఎస్‌టి విధించబడుతుందా లేదా అనే విషయంపై క్లారిటీ పొందటానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎఎఆర్ రాజస్థాన్ బెంచ్‌ను ఆశ్రయించింది. చట్టప్రకారం వ్యాపారాన్ని మొత్తంగా లేదా దాని స్వతంత్ర భాగంగా బదలీ చేయడం జిఎస్టీ చట్టం కింద ఒక సేవగా పరిగణించబడుతుంది. ఇలాంటి సరఫరాలకు వస్తువులు, సేవల పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి అక్టోబరు 2021లో అదానీ గ్రూప్ జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ కార్యకలాపాలు, నిర్వహణ, అభివృద్ధిని చేపట్టింది. ఈ విమానాశ్రయాన్ని ప్రస్తుతం 50యేళ్ల పాటు లీజుకు ఇచ్చింది. అయితే ఈ వివాదంపై 2021లో గుజరాత్ బెంచ్, ఉత్తరప్రదేశ్ బెంచ్ 2022లో ఇచ్చిన తీర్పులను రాజస్థాన్ బెంచ్ ఉటంకించింది.

# రతన్ టాటాకు ఆస్ట్రేలియా అత్యున్నత పురస్కారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వారిలో రతన్ టాటా కూడా ఒకరని మనందరికీ తెలుసు. వ్యాపార సామ్రాజ్యంలో ఎంతపోటీ ఉన్నప్పటికీ శత్రువులు లేని ఏకైక నాయకుడు సర్ రతన్ టాటా. దేశాభివృద్ధి పరమావదిగా వ్యాపారా లను నిర్వహిస్తున్న సంస్థ టాటా గ్రూప్. ప్రఖ్యాతపారిశ్రామికవేత్త, టాటాసన్స్ చైర్మన్ ఎమెరిటస్ రతన్‌టాటాకు ఆస్ట్రేలియా అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా లభించింది. భారత్‌లోని ఆస్ట్రేలియన్ రాయబారి బారీ ఓ ఫారెల్ దీనికి సంబంధించిన వివరాలను ట్వీట్ ద్వారా వెల్లడించారు. వ్యాపార దిగ్గజం, దాతృత్వం ఉన్న నాయకుడని ప్రశంసించారు. టాటా సహకారం ఆస్ట్రేలియాలో గణనీయమైన ప్రభావాన్ని చూపిందని ఆయన తెలిపారు. ఆస్ట్రేలియా-భారత్ బంధంలో రతన్ టాటా సుదీర్ఘకాలంగా చూపుతున్ననిబద్ధతకు గుర్తింపుగా ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా ప్రదానం చేయడం ఆనందంగాఉందని బారీ ఓ 'ఫారెల్ ట్వీట్టర్‌లో వెల్లడించారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు, దాతృత్వానికి అందించిన సేవలకు ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా జనరల్ విభాగంలో గౌరవ అధికారిగా రతన్‌టాటా నియమితులయ్యారు. రతన్‌టాటాకు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగాగొప్ప గుర్తింపు దక్కడంపై టాటా పవర్ సదరన్ ఒడిషా డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్‌ఎగ్జిక్యూటివ్ రాహుల్‌రంజన్ అభిప్రాయపడ్డారు. అనేక విజయవంతమైన వెంచర్ల వెనుక రతన్ టాటా చోదకశక్తిగా నిలిచారని పేర్కొన్నారు. భారత్ టైకూన్ రతన్ టాటా ఇలాంటి అరుదైన గౌరవాన్ని పొందడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు పలు సంస్థలు గత వారాంతంలో ప్రకటించిన త్రైమాసిక ఫలితాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. చివరికి సెన్సెక్స్ 401.04 పాయింట్లు పెరిగి 60,056.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 119.35 పాయింట్లు పెరిగి 17,743.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి రూ.81.91 వద్ద నిలిచింది. రంగాలవారీగా ఐటి, ఆర్థిక రంగ సూచీలు రాణించగా, ఫార్మా షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఎన్ఎస్ఇలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, విప్రో, టైటాన్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. సిప్లా, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, దివిస్ ల్యాబ్స్, మారుతి సుజుకీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# గూగుల్‌ని దాటేస్తున్న ఫోన్‌పే!

**ముంబై, ఏప్రిల్ 24:** డిజిటల్ పేమెంట్స్ వ్యాపారంలో దిగ్గజ సంస్థగా దేశంలో ఫోన్ పే ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది. అయితే త్వరగా లాభదాయకమైన కంపెనీగా మారేందుకు ప్రయత్నిస్తున్న కంపెనీ వేగంగా ఇతర వ్యాపార ఆలోచనలను రంగంలోకి దింపుతోంది. ఈ క్రమంలో ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్ పే దేశంలోని ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం ప్రత్యేక అప్లికేషన్ స్టోర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉంది. ఆసియాలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారతదేశంలో మొబైల్ చెల్లింపుల పరిశ్రమను శాసిస్తున్న వాల్‌మార్ట్ మద్దతు గత సంస్థ ఫోన్‌పే నుంచి వస్తున్న కొత్త ఉత్పత్తి ఇది కావడం విశేషం. ప్రస్తుతం యాప్ స్టోర్ వ్యాపారంలో గూగుల్ కింగ్‌గా కొనసాగుతోంది. అయితే స్థానిక డెవలపర్లకు సహాయం చేస్తూ వినియోగదారులు మెచ్చే అధిక నాణ్యమైన సేవలను అందించడం లక్ష్యంగా అనేక భాషల్లో పరిష్కారాలు అందించే విధంగా దీనిని తీసుకొస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై కంపెనీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే ఇటీవల కంపెనీ బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ ఇండస్‌ఓఎస్‌ను కొనుగోలు చేసిన తర్వాత యాప్ స్టోర్‌ల మార్కెట్లోకి ఫోన్ పే ప్రవేశించాలని చూస్తున్నట్లు కూడా తెలిసింది. స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలతో భాగస్వామ్యాలను సృష్టించుకుని కస్టమర్లకు చేరువకావాలని చూస్తోంది. ఫోన్ పే కూడా భారతదేశంలో యాప్ స్టోర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉన్నట్లు ధృవీకరించింది. ప్రస్తుతం యాప్ స్టోర్ మార్కెట్‌లో 97శాతం భారతీయ వినియోగదారులను గూగుల్ ఆదేశిస్తున్నట్లు ఫోన్ పే అధికారిక ప్రతినిధి టెక్ క్రంచ్‌కి తెలిపారు. ప్రస్తుతం తమకు 450 మిలియన్ల యూజర్లు ఉన్నారని తెలిపారు.




# 78% తగ్గిన కొత్త నియామకాలు..

**ముంబై,ఏప్రిల్ 24:** ఒక పక్క అమెరికాలోని టెక్ కంపెనీలు క్రమంగా ఉద్యోగుల కోతలను ప్రకటిస్తుంటే, భారతీయ ఐటికంపెనీల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఉంది. కొత్తగా ఉద్యోగాలకోసం ప్రయత్నాలు చేస్తున్న యువతకు ఇది చాలా పెద్ద సమస్యగా మారుతోంది. వాస్తవ పరిస్థితులను గమనిస్తే, అంతర్జాతీయ ఆర్థిక మందగమనంతో దేశంలోని ఐటి సేవల కంపెనీలకు ఆర్డర్లు గతంలో కంటే తగ్గుతున్నాయి. ఈ ప్రభావం మార్జిన్లపైన, లాభదాయకతపై కూడా పడుతోంది. దీంతో కంపెనీలు తాత్కాలికంగా కొత్త నియామకాలను నిలిపివేయగా, వేల సంఖ్యలో ఉద్యోగులు బెంచ్‌పై కొనసాగుతున్నారు. టిసిఎస్,ఇన్ఫోసిస్,హెచ్‌సిఎల్ వంటి కంపెనీల ఫలితాలు ఇటీవల మారుతున్న పరిణామాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇన్వెస్టర్లు, మార్కెట్లు వీటితో అస్సలు సంతృప్తిగా లేరు. నియామకాలను పరిశీలిస్తే, గత యేడాది టిసిఎస్ కేవలం 22,600 మందిని మాత్రమే కొత్తగా నియమించుకుంది. అయితే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది 1,03,000గా ఉన్నాయి. అంటే ఏకంగా 78శాతం నియమాకాలను ఐటి దిగ్గజం తగ్గించింది. ఇలాంటి పరిస్థితులే మనకు ఇన్ఫోసిస్ విషయంలోనూ కనిపిస్తున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కేవలం 29,219 మందిని రిక్రూట్ చేసుకోగా, అంతకు ముందు యేడాది ఈ సంఖ్య 54,396గా ఉంది. అంటే నియామకాలు 46శాతం తగ్గాయి. ఇక హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ కూడా నియామకాల్లో 57శాతం క్షీణతను నమోదుచేసింది. ఐటి రంగంలోని అంతర్గత వ్యక్తులు చెబుతున్నదాని ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం కూడా నియామకాలు స్తబ్ధుగానే కొనసాగనున్నట్లు తెలుస్తోంది.




# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఏప్రిల్ 24:** దేశంలో అక్షయ తృతీయ తర్వాత బంగారం ధరలతో వెండి పోటీకి సిద్ధమైంది. ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియాలో వెండిని చేర్చుకుంటే మంచి లాభాలను గడించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్షయ తృతీయ తర్వాత బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఆదివారంతో పోలిస్తే సోమవారం రూ.70 తగ్గింది. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80 మేర తగ్గింది. ఈ క్రమంలో వెండి ధర కిలోకు రూ.500 మేర తగ్గి కిలో వెండి ధర రూ.76,400లుగా మార్కెట్లో విక్రయించబడుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,150గా ఉండగా, 24 క్యారెట్లు



రూ.61,250గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు రూ.55,650లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. కేరళలో 22 క్యారెట్లు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,760గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్లు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. ఒక పక్క బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. దీనిని ఆసరాగా తీసుకుని స్మగ్లర్లు కూడా చెలరేగిపోతున్నారు. ఈ క్రమంలో 2022-23 మొదటి 11 నెలల్లో దాదాపు 4వేల కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. ఇది నాలుగేళ్లలో అత్యధికం. స్మగ్లర్లకు సహకరిస్తున్నందున చెన్నై విమానాశ్రయంలో సిబ్బందిపై భారీగా కేసులు నమోదయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.